ఆరోగ్యకరమైన రుచికరమైన
మీనా మారీ బిస్కట్లు
శ్రీ మీనా బిస్కట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
భీమవరం-534201

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
ఉదయం

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ ఆదివారం 16-4-89 సంపుటం:76 సంచిక:15 పుటలు:8+ అనుబంధం 24పేజీలు వెల: రు.1.25పైసలు

కోట్లాది ప్రజలు కోరుకునే త్రివేణి మిగంధ పళ్ళబొడి
TRIVENI
50 శైసల ఎయిర్‌టైట్ ప్యాక్ లో

322066

విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వమే కారణం

(కె.ఎన్. ప్రకాశరావు)

హైదరాబాద్, ఏప్రిల్ 15: రోజు రోజుకు తీవ్రతరమవుతున్న విద్యుత్ సంక్షోభం నుంచి రాష్ట్రం ఇప్పట్లో బయటపడే అవకాశాలు ఏ మాత్రం కనిపించడం లేదు. విద్యుత్‌శక్తి సంక్షోభాన్ని తట్టుకోవడానికి కోతను మరింత అధికం చేయడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం లేదు.

రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పాదనకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో తగినంత ప్రాధాన్యత ఇవ్వక పోవడం, భవిష్యత్ అవసరాలకు సరిపోయే విద్యుత్ ఉత్పత్తికి తగినన్ని నిధులను ఖర్చు చేయకపోవడం, వ్యవసాయ అవసరాలకు రిజర్వాయర్ల నుంచి నీరును విడుదల చేయడం ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ సంక్షోభానికి కారణం. కాగా లక్షలాది వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంవల్ల గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్‌కోత మరింత అధికమయింది.

విద్యుత్ రంగంలో రాష్ట్ర పరిస్థితి ఎంతమాత్రం సంతృప్తికరంగా లేదు. గత నాలుగేళ్ళ నుంచి రాష్ట్రం విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటూనే ఉంది. ఈ సంక్షోభాన్ని నివారించడానికి పైపెన్షన్ వినియోగదారులతో సహా, గృహోపయోగ విద్యుత్ వినియోగంపై కోత విధించడం తప్ప ఉత్పాదక శక్తిని గణనీయంగా పెంచడానికి, పటిష్టమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం లేదు.

రాష్ట్రంలో గల థర్మల్, జలవిద్యుత్ ప్రాజెక్టులలో 4050 మెగావాట్ల స్థాయిలో ఉన్న ఉత్పాదక శక్తిని స్వల్పంగా పెంచినప్పటికీ విద్యుత్ కొరత నుండి రాష్ట్రం బయట పడలేదు. రాష్ట్రంలోని వినియోగ దారులకు రోజువారీ అవసరాలకు సగటున దాదాపు అయిదుకోట్ల యూనిట్ల అవసరం కాగా, 1990 నాటికి ఈ అవసరం ఆరుకోట్ల యూనిట్లకు పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం రాష్ట్ర విద్యుత్ మండలి అయిదుకోట్ల పదిలక్షల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసే సామర్థ్యం కలిగి ఉంది. కొంచెం అటూ ఇటూగా ఈ మేరకు విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నది.

గత సంవత్సరం ఒక లక్షకుపైగా వ్యవసాయ పంపుసెట్లకు, మూడు లక్షలకుపైగా గృహాలకు దాదాపు 15 నుండి 20 వేల పరిశ్రమలకు విద్యుత్ కనెక్షన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడంతో ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న విద్యుత్ అవసరాలకు సరిపోవడం లేదు. గత నాలుగేళ్ళలో థర్మల్ విద్యుత్ ఉత్పాదన విమాత్రం పెరగలేదు. కాగా విద్యుచ్ఛక్తి డిమాండ్‌లో కనిపిస్తున్న 12 శాతం అర్థిక పెరుగుదలను తట్టుకోవాలంటే 400 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి అవసరం అవుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలలో 1978-83లో 3037 శాతం నిధులు విద్యుత్‌కు కేటాయింపులు చేయగా, ఇది 1983-88లో 17 శాతానికి తగ్గిపోవడం కూడా విద్యుత్ సంక్షోభానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. గత అయిదేళ్ళుగా విద్యుత్‌రంగానికి ప్రాధాన్యతను తగ్గించడం వల్లే రాష్ట్రంలో ఈ సంక్షోభం ఏర్పడిందని రాష్ట్ర విద్యుత్ మండలి చెపుతూనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నిధులను సకాలంలో సక్రమంగా విడుదల చేసి విజయవాడ థర్మల్ కేంద్రం రెండవదశను పూర్తి చేసినట్లయితే, రాష్ట్రంలో ఇంత తీవ్రంగా విద్యుత్‌కోత ఉండేదికాదు. 1982 నుండి నిధుల విడుదలలో జాప్యం చేయడం, తగినన్ని నిధులు ఇవ్వక పోవడంతో ప్రాజెక్టు రెండవదశ నిర్మాణ వ్యయం 260 నుండి 500 కోట్ల రూపాయలకు పెరిగిపోయింది. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినన్ని నిధులను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చేయడం, జలవిద్యుత్ కేంద్రాలపై ఆధారపడటం వల్ల వర్షాలు సక్రమంగా పడక జల, థర్మల్ విద్యుత్‌లలో తేడా వచ్చింది.

విద్యుత్ ఉత్పాదనలో థర్మల్ విద్యుత్ 55 శాతంకాగా, ఇప్పుడు ఇది 33 శాతానికి తగ్గిపోయింది. జల విద్యుత్ ఉత్పత్తి 45 నుండి 65 శాతానికి పెరిగింది. కాగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో దాదాపు 20 శాతం సరఫరా, పంపిణీలు సక్రమంగా లేకపోవడం వల్ల, లైన్లు పాడవడం వల్ల రాష్ట్ర విద్యుత్ మండలి నష్టపోతున్నది. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో గల విద్యుత్ ప్రాజెక్టులకు రాష్ట్ర వాటాను పెంచడం థర్మల్, సహజవాయువుల పథకాలను అమలు చేయడం ద్వారా కొంతమేరకు విద్యుత్ కొరత తీర్చడానికి అవకాశం కనిపిస్తున్నది. తమిళనాడులోని కల్పకం, నైవేలి విద్యుత్ కేంద్రాల నుంచి మనరాష్ట్రానికి తగిన వాటా రావడంలేదు. కల్పకం ప్రాజెక్టు రెండవ దశ నుండి మాత్రం 40 మెగావాట్ల వాటా మాత్రమే మనరాష్ట్రానికి వస్తున్నది. నైవేలి రెండవ దశ ప్రాజెక్టు-ఉత్పత్తి చేస్తున్న 630 మెగావాట్ల నుండి మనరాష్ట్రానికి కేవలం 97 మెగావాట్ల విద్యుత్ మాత్రమే లభిస్తున్నది. కాగా రామగుండం నుండి 162 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి తన వాటా కింద లభిస్తున్నది, ఇతర రాష్ట్రాల నుండి దాదాపు 18 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి తన వాటా విద్యుత్ సరఫరా అవుతున్నది.

ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో 503 కోట్ల రూపాయల వ్యయం కాగల 300 మెగావాట్ల ముద్దనూరు థర్మల్ కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి కూడా లభించింది. ఇకపోతే రాష్ట్ర ప్రభుత్వం సహజవాయువుతో 99 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి తీవ్రంగా ఆలోచిస్తున్నది. దీనికి దాదాపు 100 కోట్ల రూపాయల వ్యయం కాగాలదని అంచనా విజయవాడ థర్మల్ కేంద్రంలో 210 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 450 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం పవర్ కార్పొరేషన్‌ని కోరింది. శ్రీశైలం ఎడమ కాల్వ విద్యుత్ కేంద్రం నిర్మాణాన్ని అంతర్జాతీయ సంస్థల సహాయంతో చేపట్టాలని ఆలోచిస్తున్నది.

నేపాల్, భారత్‌లకు అమెరికా విజ్ఞప్తి

వాషింగ్టన్, ఏప్రిల్ 15 : భారత్, నేపాల్ దేశాలు చర్చల ద్వారా తమ మధ్య విభేదాలనుపరిష్కరించుకోవాలని అమెరికా కోరింది. హిమాలయ ప్రాంతంలో సుస్థిరతకు భంగం వాటిల్లకుండా చూసుకోవలసిన బాధ్యత రెండు దేశాలమీద వుందని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొన్నది.

ఆర్థవంతమైన చర్చలు ప్రారంభించడం ఉభయ దేశాల ప్రయోజనాలకు, ఆ ప్రాంతం సుస్థిరతకు అవసరమని అమెరికా పేర్కొన్నది.

ఉభయ దేశాల మధ్య తలయెత్తిన వివాదం మంచి చెడుల బోలికి అమెరికా వెళ్లదలంచలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి మార్గరెట్ టుట్వీలర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉభయ దేశాల ప్రయోజనాలకు భంగకరం లేకుండా ఏ రకమైన సంబంధాలను అభివృద్ధి చేసుకోదలచారన్నది ఇందులో ముఖ్యమైన విషయమని ఆయన అన్నారు.

లంకలో బాంబుప్రేలుడు 12మంది దుర్మరణం

కొలంబో, ఏప్రిల్ 15 : ఉత్తర శ్రీలంకకు చెందిన జాఫ్నాలోనిఒక విశ్వవిద్యాలయం ఆవరణ సమీపాన శుక్రవారం సాయంత్రం జరిగిన ఒక శక్తివంతమైన బాంబు ప్రేలుడు సంఘటనలో కనీసం 12 మంది మరణించారనీ, 20 మంది గాయపడ్డారనీ భద్రతాదళ వర్గాలు తెలిపాయి.

ఎల్. టి. టి ఐ. తీవ్రవాదులుగా అనుమానింపబడుతున్న కొందరు తాము అపహరించిన ఒక వాహనంలో బాంబులను చేరవేస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తోంది. ఈ సంఘటనలో కొందరు పాదచారులు, సమీప భవనాలలో నివశిస్తున్న కొందరు మరణించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జాఫ్నా ఆసుపత్రికి తరలించారు.

ఇదిలావుండగా పరిస్థితి మెరుగైన కారణంగా ట్రింకోమలీ పట్టణంలో శనివారం ఉదయం నాలుగు గంటలపాటు కర్ఫ్యూ సడలించారు. గురువారం ఉదయం జరిగిన కారుబాంబు ప్రేలుడు సంఘటనకు ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదులే బాధ్యులై వుండవచ్చునని భావిస్తున్నారు.

విమానాశ్రయాలఅభివృద్ధికి ఉచితంగాభూమి:ఎన్టీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 15 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతిలో 75 ఎకరాలు, విజయవాడలో 60 ఎకరాల భూమిని విమానాశ్రయాల అభివృద్ధికి ఉచితంగా ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నదని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు, నేషనల్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ ఎయిర్ మార్షల్ పి.కె. ఎస్. రాజేకి తెలియజేశారు.

దీనివల్ల పెద్ద విమానాలైన బోయింగ్ 737 ఎయిర్ బస్ 320 లాంటివి తిరుపతిలో దిగుటకు వీలువడుతుందని, పుణ్యక్షేత్రమైన తిరుపతికి దేశం నలుమూలల నుంచి పెద్దద సంఖ్యలో యాత్రికులు వచ్చుటకు అవకాశమేర్పడుతుందని ముఖ్యమంత్రి కార్యాలయంనుంచి విడుదలైన ప్రకటనలో పేర్కొన్నారు.

ఎయిర్ మార్షల్ రాజే ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో నేడు కలుసుకున్నారు.

హైదరాబాద్, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల అభివృద్ధి విషయంలో కొన్ని ప్రతిపాదనలను శ్రీ రాజే ముఖ్యమంత్రితో చర్చించారు.

విమానాశ్రయాల అభివృద్ధికి అయే ఖర్చును, నేషనల్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ భరిస్తుందని ఆ ప్రకటనలో వివరించారు.



రైతుల సమస్యపై రాష్ట్రవ్యాప్త ఆందోళన

ఏలూరు, ఏప్రిల్ 15 : రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఎదుర్కొంటున్న రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో చేపట్టనున్న ఆందోళన సందర్భంగా అతి త్వరలోనే రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, పీ.సీ.సీ. అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, శనివారం సాయంత్రం ఇక్కడకు సమీపంలోని కొవ్వలి గ్రామంలో, జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ వడ్లపట్ల మురళీకృష్ణ గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ సందర్భంగా శ్రీ రెడ్డి మాట్లాడుతూ తాచింతవరకు 12 జిల్లాల్లో పర్యటించామని ఆ జిల్లాల్లో తీవ్రంగా ఉన్న విద్యుత్ కోత కారణంగా మోటర్లు తిరగక, నీరు సరఫరా లేక రైతులు వేసిన పైర్లు కొన్ని చోటల పూర్తిగా ఎండిపో గా, మరి కొన్ని చోట్ల వేయటం జరగలేదని, అందువల్ల వారు తీవ్ర నష్టానికి గురైనారని అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న కొన్ని స్టీలు మిల్లుల వారు అనధికారికంగా వందల మెగావాట్ల విద్యుత్ వాడుకుంటూ ఆ సొమ్మును గండిపేట కాంటాలో కడుతున్నారని, ఈ కారణంగానే విద్యుత్‌కు కృత్రిమ కొరత ఏర్పడిందన్నారు. అంతకు ముందు శ్రీ రెడ్డి వంగాయగూడెం సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, సమాజానికో చెందిన వ్యక్తి కాదని, ఆయన కార్మిక శ్రేయస్సుకోసం, సెలవుల్లో జీతాలివ్వాలని, బోనస్ చేతనాన్ని కూడా ఆయనే ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇందుకూరి రామకృష్ణరాజు, కార్యదర్శి శ్రీ రాఘవయ్యచౌదరి ఏలూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పుప్పాల సూర్యనారాయణ ఇంకా అనేక మంది కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీ రెడ్డికి స్వాగతం పలికారు. (వి)

గుండెపోటుతో భక్తుని మృతి

తిరుమల, ఏప్రిల్ 15 (నవవార్త) : సిద్ధిపేటకు చెందిన శ్రీ బి. వెంకట మల్లయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనార్థం యిక్కడకు వచ్చారు. అయితే గురువారం అర్థరాత్రి ఆయనకు గుండెపోటు రావటంతో స్థానిక అశ్విని ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలో చేర్చిన అనంతరం ఆయన మరణించడంతో ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామానికి తరలించేందుకు దేవస్థానం అధికారులు అంబులెన్స్ సౌకర్యం కలించారు.

ముందుచూపు లేనందువల్లే...

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15 : రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు కొరవడటంవల్లనే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నెలకొని ఉన్నదని, గత ఆరు సంవత్సరాలనుంచి ఒక మెగావాట్ థర్మల్ విద్యుత్ ఉత్పాదన జరగకపోవడమే నేటి విద్యుత్ కొరత ఏర్పడిందని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ యం. బాగారెడ్డి విమర్శించారు.

శనివారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుంచి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలవల్ల, ప్రణాళికలవల్ల విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పరిస్థితి మరింత అధ్వానంగా తయారయిందని అన్నారు.

రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరతవల్ల వ్యవసాయం, పరిశ్రమలు నష్టపోతున్నాయని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి విఘాతం కలుగుతున్నదని ఆయన అన్నారు.

హైపెన్షన్ విద్యుత్ సరఫరాలో 60 శాతం కోత విధించడంవల్ల పారిశ్రామిక వేత్తలు, వ్యవసాయదారులు ఆందోళన చెందుతున్నారని ఈ విధానం ఉత్పత్తిని దెబ్బతీయడమేకాకనిరుద్యోగ సమస్యకూడా తీవ్రమైందని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్‌లో 220 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పాదన పెరిగింది తప్ప థర్మల్ విద్యుత్ ఉత్పత్తి పెరగలేదని ఆయన అన్నారు.

విద్యుత్ ఉత్పత్తికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా నాలుగేళ్లక్రితం అప్పటి విద్యుత్ మండలి అధ్యక్షుడు శ్రీ యన్. తాతారావు పలుసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారని, అయినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు.

'అందరికీ ఒకే సివిల్ కోడ్ అవసరం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 15 : ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన ఒక సభలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి ప్రసంగిస్తూ భారతదేశంలో అన్ని మతాలకు చెందిన స్త్రీల హక్కులను నిర్దేశించే ఒకే రకమైన సివిల్ కోడ్ అమలులోకి రావాలని సూచించారు.

స్త్రీల హక్కులకు సంబంధించి వివిధ రాష్ట్రాలలో, వివిధ మతాలలో విభిన్న రీతుల్లో చట్టాలు వున్నాయని, వీటివల్ల స్త్రీల హక్కులకు నిర్దిష్ట స్వరూపం లేకుండా పోయిందని ఆమె అన్నారు. కనుక అన్ని మతాలకు, అన్ని రాష్ట్రాలకి స్త్రీల హక్కులను నిర్దేశిస్తూ ఒకే రకమైన సివిల్ కోడ్ అమలులోకి వచ్చేందుకు స్త్రీలు ఉద్యమాలను సాగించాలని జస్టిస్ అమరేశ్వరి సూచించారు.

జనాభాలో 50 శాతం స్త్రీలు ఉన్నారని, రాజ్యాంగంలోని స్త్రీలకు కూడా ప్రాథమిక హక్కులు ప్రసాదించారని, ఈ చెట్టాలు, నిబంధనలు వున్నకాలకే పరిమితమైపోయాయని ఆమె విమర్శించారు. ఏ రంగంలోను స్త్రీలకు సరైన ప్రాతినిధ్యంలేదని, పురుషుల ప్రేరణ వల్ల అస్తులలో ఒక శాతం కూడా స్త్రీల పేరున లేదని ఆమె అన్నారు. స్త్రీలంతా తమ హక్కులకోసం ఉద్యమిస్తేకాని దేశంలో స్త్రీల స్థితిగతులు మెరుగుపడవని జస్టిస్ అమరేశ్వరి ఉద్ఘాటించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'లా' కాలేజీకి ఆమె ప్రారంభోత్సవం చేశారు.

భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న జాతీయ నాయకులలో చాలా మంది న్యాయవాదులేనని, అయితే స్వాతంత్ర్యం వచ్చాక న్యాయవాదులు దేశ సేవ విడిచి ధనార్జన మోజులో పడ్డారని ఆమె అన్నారు. నేటి విద్యార్థులు కూడా సైన్స్, కామర్స్, మెడిసిన్ విద్యలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎక్కడా సీట్లు దొరకకపోతే న్యాయశాస్త్రం చదువుతున్నారని ఆమె పేర్కొన్నారు.

న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకున్నాక కూడా ఎక్కువ మంది న్యాయవ్యాప వృత్తిని స్వీకరించకుండా ఉద్యోగాల కోసం తాపత్రయపడుతున్నారని ఆమె తెలిపారు. ఈ విధంగా న్యాయవాద వృత్తి ప్రాధాన్యత తగ్గుతోందని జస్టిస్ అమరేశ్వరి అన్నారు.

న్యాయశాస్త్ర పాఠ్యాంశాలలో న్యాయశాస్త్ర చరిత్ర అనే పాఠ్యాంశాన్ని చేర్చాలని ఆమె సూచించారు. ప్రాచీన కాలం నుంచి నేటి వరకు న్యాయశాస్త్ర విషయాలలో ఎటువంటి ఆలోచనలు, మార్పులు వచ్చాయో విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని జస్టిస్ అమరేశ్వరి అన్నారు.

బొమ్మయ్ మంత్రివర్గ విస్తరణ

బెంగుళూరు, ఏప్రిల్ 15 : కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. బొమ్మయ్ నేడు తన మంత్రవర్గాన్ని విస్తరించారు. 13 మంది కొత్త మంత్రులను వేసుకొన్నారు. వారిలో 4గురు క్యాబినెట్ మంత్రులు, 9 మంది సహాయ మంత్రులు. వీరితో మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34కి పెరిగింది.

అక్కా - చెల్లెళ్ల ఆత్మహత్య

మడికెర, ఏప్రిల్ 15 : ఒకరికి తెలియకుండా ఒకరు ఒకే వ్యక్తిని ప్రేమించారు. ప్రేమించిన యువతులు స్వంత అక్కా చెల్లెళ్లు. ఈ నిజం తెలిసిన వెంటనే 20 సంవత్సరాల వనజాక్షి తను లేకపోతేతన సోదరి లలిత ప్రేమికునితో జీవితాన్ని పంచుకుంటుందని ఆత్మహత్య చేసుకుంది.

ఈ విధంగానే లలిత కూడా విషం తీసుకుని ఆత్మహత్య చేసుకొంది. వీరిద్దరూ ఒక రిటైర్డు పోస్ట్-మాస్టర్ పుత్రికారత్నాలు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టివీ సీరియల్ మహాభారత్ 3వ పేజీలో

అష్టపది

మానవతా హృదయ వీణ
నుతి మెత్తగ మీటి,
మరపురాని రాగాలను
పలికించిన మేటి!

జీవన తొలి సంజలలో
అనుభవాల విషాదం!
గరళకంఠుడై జగతికి
పంచినాడు వినోదం!!

- మధుర

రు.1328కోట్ల వాణిజ్యపన్నుల వసూళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: 1989-90 సంవత్సరంలో వాణిజ్యపన్నుల ద్వారా 1328.89 కోట్లు వసూలు చేయనున్నట్లు రాష్ట్ర న్యాయ, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీ సి. ఆనందరావు చెప్పారు. శనివారం ఆయన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

గత ఆరు సంవత్సరాల్లో వాణిజ్య పన్నుల వసూళ్ళు రెట్టింపు అయినట్లు మంత్రి తెలిపారు. 1983-84లో వాణిజ్య పన్నుల ద్వారా ఆదాయం 506కోట్లు మాత్రమే ఉండేదని, అది 1988-89లో 1109 కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ఇండిపెండెంట్ శాసన సభ్యుడు శ్రీ సి. రామచంద్రారెడ్డి కాంగ్రెస్‌లో చేరిన దృష్ట్యా, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనను స్పీకర్ అనర్హునిగా ప్రకటించారని, ఈ విషయం త్వరలో హైకోర్టులో తేలుతుందని మంత్రి ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

న్యాయ సంబంధమైన సలహాలు సరిగా ఇవ్వకపోడం వల్లే ప్రభుత్వం 230 కోట్లు విద్యుత్ లోర్డుకు బకాయి పడిందని, కనుక ఇక నుండి అన్ని ప్రభుత్వరంగ సంస్థలకు ప్రభుత్వమే న్యాయ సలహాలు ఏర్పాటు చేస్తుందని శ్రీ ఆనందరావు తెలిపారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ, లోకాయుక్త ఫైలు గవర్నర్ దగ్గరే ఉందని ఆయన చెప్పారు. న్యాయ సలహాదారునిగా శ్రీ పి. ఎ. చౌదరిని ప్రభుత్వం ఎందుకు నియమించింది?

ఆ వెంటనే ఎందుకు తొలగించింది? అని ప్రశ్నించగా, ముఖ్యమంత్రినే అడగండి అని మంత్రి జవాబిచ్చారు. శ్రీ మోహనరంగారావు హత్య తర్వాత జరిగిన అల్లర్లలో నష్టపోయిన వారికి న్యాయం చేకూర్చడానికి నాలుగు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

బీదవారికి న్యాయ సహాయానికిగాను 12 ఇక్కలు కేటాయించామని అయితే, ఆ డబ్బును వినియోగించుకోవడంలేదని మంత్రి చెప్పారు. చిన్న వ్యాపారస్తులను బెదిరించి, వాణిజ్య పన్నులశాఖ వారు అక్రమంగా డబ్బులు వసూలు చేయకుండా నిరోధించడానికి, ఇక నుండి సి.టి.ఓ.లకు మాత్రమే అధికారం ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

చలనచిత్రపరిశ్రమ ప్లాటినంజూబ్లీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారతీయ చలనచిత్ర పరిశ్రమ, ప్లాటినం జూబ్లీ చేసుకుందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకుంది. రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్, మద్రాసులో జరిగే ఈ ఉత్సవానికి రేపు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సందర్భంగా జరిగే సభకు కేంద్ర సమాచార, ప్రసార శాఖా మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ అధ్యక్షత వహిస్తారు. తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

ఈ సందర్భంగా చెప్పుకోదగిన అంశం, ప్రముఖ ఫిలిం జర్నలిస్టు బి. కె. కరంజియా వ్రాసిన 'జెన్ రెస్ ఆఫ్ ఇండియన్ సినిమా' పుస్తక ఆవిష్కరణ. భారత దేశంలోని, విదేశాల్లోని సినిమా పరిశ్రమకు సేవలందించిన 75 మంది ప్రముఖులను ఈ వేదికపై సన్మానిస్తారు.

1913లో మొదటి చలన చిత్రాన్ని దాదాసాహెబ్ ఫాల్కే 'రాజా హరిశ్చంద్ర' పేరుతో నిర్మించారు. 75 ఏళ్ళ భారతీయ చలనచిత్ర పరిశ్రమలో భారతీయ జీవనం, విలువల గూర్చిన అన్ని విషయాలు ప్రతిబింబించాయి. దేశంలోని ఏసీ పరిశ్రమ, దేశ పారిశ్రామిక జీవనంలో సదవ స్థానాన్ని పొందింది. గత రెండు దశాబ్దాలుగా ప్రపంచం మొత్తం మీద్దనే ఎక్కువ చిత్రాలను నిర్మించిన మనత భారత దేశానికి దక్కింది.

1986లో 900 చలన చిత్రాలు నిర్మించగా భారత దేశంలోనే 1988-లో 773 చలన చిత్రాలు నిర్మించారు.

భారత దేశంలో నిర్మించిన తొలి చిత్రం 'రాజా హరిశ్చంద్ర'ను విదేశాల్లో మొదటగా చూపించారు. లండన్‌లో ఈ చిత్రాన్ని 1914లో ప్రదర్శించారు. మొదటి చిత్రంలో చెప్పుకోదగిన అంశాలు అనేకం ఉన్నాయి. నలుంకె అను చిన్న బాలుడు ఈ చిత్రంలో రాజే తరమతిగా నటించాడు. విదేశాల్లో సాంకేతిక నిపుణుడుగా శిక్షణ పొందిన మొదటి భారతీయుడు దాదాసాహెబ్ ఫాల్కే, ఈయనే ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు, సంపిలీదారుడు.

1917లో 'లంకాదహన్' చలన చిత్రంలో 'సలుంకే', రాముడు, సీతగా కూడా నటించాడు. ఇందులో ఈ బాలుడు హీరో, హీరోయిన్‌గా కూడా నటించాడు.

చలన చిత్రాల్లో మొదట నటించిన తారకమల. ఈమె ఫాల్కే, "మోహినీ భస్మాసుర, రాజా హరిశ్చంద్ర" చిత్రాలలో నటించారు.

మొదటి హీరోగా దత్తాత్రేయ దామోదర్ దబ్‌కేను 1919లో 'కాళీయ మర్దన్' చిత్రంలో ప్రవేశపెట్టారు. ఇందులో ఫాల్కే కుమార్తె మందాకిని చిన్ని కృష్ణుడుగా నటించారు.

మొదటి సినిమా హాల్ కలకత్తాలో 1907లో నిర్మించారు. 1917-లో జె.ఫ. మదన్ 'దళ్ దమయంతి' బెంగాలీ చిత్రాన్ని నిర్మించారు. దక్షిణాదిన మద్రాసులో శాస్త్ర ఫిలిం కంపెనీ 1921లో 'భీష్మ ప్రతిజ్ఞ' చిత్రాన్ని మొదటగా నిర్మించారు. అదే సమయంలో ఉత్తర ప్రాంతంలో 'ది లైట్ ఆఫ్ ఆసియా' నిర్మించారు. ఈ చిత్రాలన్ని విదేశీయుల కలయికతో నిర్మించారు.

భారతీయ చలన చిత్ర పరిశ్రమ చెప్పుకోదగినంతగా అభివృద్ధి చెందింది. 30వ ఏటనే ఒక మహిళ భారత దేశపు మొదటి దర్శకురాలుగా ప్రపంచం మొత్తం మీదనే పేరు తెచ్చుకున్నారు. ఆమెదారాణి తల్లి అయిన బేగమ్ ఫాతిమా సుల్తానాయే మొదటి దర్శకురాలు. మొదటిసారిగా ద్విపాత్రాభినయాన్ని 1927లో 'ప్లెజర్ ఆఫ్ లవ్' చిత్రంలో మాస్టర్ విఠల్ ప్రదర్శించారు.

మొదటి టాకీ సినిమా 1931, మార్చి 14న అర్దెషిర్ ఇరానీ 'ఆలమ్ ఆరా' ప్రదర్శించారు.

ఈ చిత్రం ప్రదర్శించిన రెండు సంవత్సరాలకు ముందే మొదటి విదేశీ టాకీ చిత్రం 'మెలోడి ఆఫ్ లవ్' చిత్రాన్ని భారత దేశంలో 1929లో ప్రదర్శించారు.

విదేశీ ఉగ్రవాదుల నీడ

వాషింగ్టన్, ఏప్రిల్ 15 : 1988 సంవత్సరంలో భారతదేశం లో ఉగ్రవాద చర్యలకు పాల్పడిన సంస్థలలో 'అబు నిడాల్ సంస్థ', 'జపనీస్ రెడ్‌ఆర్మీ' వున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ నివేదిక ప్రకటించింది.

'1988లో ప్రపంచంలో ఉగ్రవాద దాడులు' శీర్షికతో విదేశాంగ శాఖ ఒక నివేదిక తయారు చేసింది.

1988లో భారతదేశంలో నాలుగు అంతర్జాతీయ ఉగ్రవాద సంఘటనలు జరిగాయి. 87లో రెండు సంఘటనలు మాత్రమే జరిగాయి.

1988 మార్చిలో బొంబాయి

బాలి
అన్నిరకాల లాటరీపత్రాలు పోస్టులద్వారా పంపబడును. అవసరమైనవారు రిజిస్టర్డ్ పోస్టులద్వారా M.O.పంపగలరు, శ్రీ బాలి. లాటరీపత్రాల సామ్రాజ్యం, బెంగుళూరు 79

వైద్యం

దాంపత్యశక్తి హీనత, ఇన్పోటెన్సియా, దగ్గు, ఆయాసం, దమ్ము, చెవుడు, మూత్ర చర్మవ్యాధుల వివరాలుతెల్పండి. డా.దేవన, 2-1-91, రత్నాపేటువద్ద, తెనాలి.

హాస్పిటల్‌కు అద్దెకు ఇవ్వబడును

తెనాలిలో అన్ని వసతులు కలిగిన మంచి సెంటరులో 20 రూములుగా మూడు అంతస్థుల భవనము హాస్పిటల్‌కు అద్దెకివ్వబడును. మరియు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో షెడ్లు అద్దెకి, పెద్ద లెండింగ్ మిషన్ అమ్మకమునకు కలదు. వివరములకు: 3275, 4384 (Phones)

నేషనల్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీ

సివిల్ ఏరోడ్రోమ్, హైదరాబాద్ వద్ద కార్ పార్కింగ్‌ను స్వాధీనం చేసిన తేదీనుండి 3సం.ల కాలం పాటు నిర్వహించుటకు సైకెన్స్ ఆధ్వర్యంగాను సీలుచేసిన పెండర్లు కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్/సివిల్ ఏరోడ్రోమ్ హైదరాబాద్ వారి చే 10-5-89 నాడు మ. 12 గంటల వరకు అందుకోంది అదేరోజు మ. 3 గంటలకు హాజరైన పెండరు దాన్ల సమక్షంలో తెరవబడును. ఏ క్షీణ పెండరు పారం మరియు ఇతర పెండరు డాక్యుమెంట్లను ఒక్కొక్కదానికి రు. 50/-(తిరిగి ఇవ్వబడదు) లు చెల్లించి కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్/సివిల్ ఏరోడ్రోమ్ హైదరాబాద్ నుండి ఏ పనిరోజునైనా ఉ. 10గంటల నుండి 3గంటల లోపుగా పొందవచ్చును. ఇతర వివరములు/పెండరవలను కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్/సివిల్ ఏరోడ్రోమ్ హైదరాబాద్ నుండి తెలుసుకొనవచ్చును.

రేట్లు $1000 (95) 88

శ్రీరాముని కళ్యాణం వద్ద కలహం: 16 మందికి గాయాలు

కంచికచర్ల, ఏప్రిల్ 15 (నవవార్త) : శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం జరపాలని పోటీపడిన బావా, బావమరుదులు, వియ్యంకులు, సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు అయిన రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగి 16 మంది గాయపడిన సంఘటన తెలిసింది.

కంచికచర్లకు సమీపంలోని మోగులూరు గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఒకే దేవాలయంలో శ్రీరాముని పెళ్లి ఒకేసారి జరపాలని బావా, బావమరుదులు, వియ్యంకులు, మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ వర్గాల మధ్య ఏర్పడిన పట్టుదల చిలికి చిలికి గాలివానగా మారి, గతరాత్రి 2 గంటల సమయంలో కొట్లాట జరిగింది. 16 మంది గాయపడగా, అందులో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇరువర్గాలు గత రాత్రి పెద్దయెత్తున రాళ్లు, బొగ్గు గడ్డలు, మారణాయుధాలు ఉపయోగించినట్లు తెలిసింది. గాయపడిన 16 మందిలో ప్రస్తుత సర్పంచ్ శ్రీ బండి పున్నయ్య తీవ్రంగా గాయపడ్డారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిసింది. తీవ్రంగా గాయపడిన బండి వెంకటేశ్వర్లు, బండి వెంకట్రావు, బండి అప్పారావులు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

రాత్రివేళ ఇరువర్గాలు రాళ్లు, బొగ్గు గడ్డలు విసురుకోవడంతో రోడ్లపై పెద్దయెత్తున అవి పడివున్నాయి. వీధిలైట్లు కొన్నిచోట్ల పగులకొట్టారు. ఫోన్ తీగలు కత్తిరించారు. ఈ విషయమై నందిగామ సి. ఐ. శ్రీ ఎ. ఎస్. ఎన్. రెడ్డిని ప్రశ్నించగా, బండి పున్నయ్య వర్గంలో 8 మంది గాయపడ్డారని చెప్పారు. వారిలో శ్రీ పున్నయ్య, శ్రీమతి బండి మహాలక్ష్మమ్మ, బండి మోహన్‌రావు, బండి వెంకట్రావు, బండి వెంకటేశ్వర్లు, బండి అప్పారావు, బండి చంద్రరావు, ఆవుల శివ వున్నారు. మాజీ సర్పంచ్ శ్రీ గద్దె వెంకట కృష్ణయ్య వర్గానికి చెందిన వారిలో శ్రీ కృష్ణయ్య, శ్రీ వెలగా సాంబశివరావు, శ్రీ వెలగా రాంబాబు, శ్రీ వెలగా తిరుపతిరావు, శ్రీ వెలగా కృష్ణ, శ్రీ వెలగా శేషయ్య, శ్రీ కూసు నాగేశ్వరరావు, శ్రీ చెరుకూరి చంద్రరావులకు స్వల్ప గాయాలయ్యాయని సి. ఐ. చెప్పారు. సి. ఐ. శ్రీ రెడ్డి మోతుబూరు గ్రామం వెళ్లి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కంచికచర్ల ఎస్. ఐ. శ్రీ ఐ. హనుమంతరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా వుంది.

వైద్య శాస్త్రంలో పి.జి. కోర్సులకు 1776మంది ఎంపిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : ఆల్ ఇండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు నిర్వహించిన వివిధ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు 1,776 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఆ మేరకు నేడు ఫలితాలు వెలువడ్డాయి.

వీరిలో దంతవైద్య విభాగంలో మాస్టర్ డిగ్రీకి 12 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. మొత్తం 15 వేల 295 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

Educational

డాక్టరు, ఆర్.ఎం.పి./ఫార్మాసిస్ట్‌కండి.వివిధ మెడికల్ కోర్సులుకరస్పిన్సాల్‌ను సంప్రదించండి. B.E.H. Research Institute, Chandmari Road, Patna-800020 (Bihar).

ఏజెంట్లు కావలెను

1990క్యాలెండర్లకుఆర్డర్లుస్వీకరించు ఏజెంట్లుకావలెను. 500 కొత్త డిజైనులు.హెచ్చుకమీషన్,ఆకర్షణీయమైన బోనస్,వివరములు ఉచితం:Sri Archana offset printers, Post Box No.361, Sivakasi-626123.

షిప్‌యార్డు సమస్యల పరిశీలన

విశాఖపట్నం, ఏప్రిల్ 15 : దేశంలోని నౌకా నిర్మాణ పరిశ్రమ, ప్రభుత్వ రంగ హిందుస్థాన్ షిప్ యార్డ్‌ల సమస్యలను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు అత్యున్నత స్థాయి సంఘాలను నియమించినట్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖామంత్రి శ్రీ రాజేష్ పైలట్ తెలిపారు. బాంబేపోర్టు జాకెట్‌ను పంపే కార్యక్రమం సందర్భంగా ఏర్పాటైన ఉత్సవానికి ఆయన తమ సందేశాన్ని పంపారు. నిజానికి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి ఉండగా అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయారు. శ్రీ పైలట్ సందేశాన్ని విశాఖపట్నం రేవు చైర్మన్ శ్రీ పి.వి. ఆర్.కె.ప్రసాద్ చదివారు.

ప్రభుత్వం నౌకా నిర్మాణ పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలను గమనించిందని శ్రీ పైలట్ పేర్కొన్నారు. ధరల విధానం వల్లే సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆయన తమ సందేశంలో తెలిపారు. ఈ పరిశ్రమకు చెందిన వివిధ అంశాలకు సంబంధించి ప్రభుత్వం ముందు కొన్ని సూచనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ధరల విధానంలో మార్పులు, ఎక్సయిజ్ డ్యూటీనుండి మినహాయింపు, తదితర విషయాలపై వచ్చిన ప్రతిపాదనలను సత్వరమే పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

జాకెట్‌కు వైస్ అడ్మిరల్ శ్రీ ఎల్.రామదాస్ జెండా చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చాలా ఏళ్ళక్రితం సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యత లేక మనదేశం ఇబ్బందిపడిందని, ప్రస్తుతం ఆధునిక సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యం మనకు ఉందని చెప్పారు. జాకెట్ నిర్మాణాన్ని 117 రోజుల్లో పూర్తిచేసికొత్త రికార్డు సృష్టించినందుకు షిప్‌యార్డ్ యాజమాన్యాన్ని, కార్మికులను ఆయన అభినందించారు. హిందూస్థాన్ షిప్‌యార్డ్ చైర్మన్, రియర్-అడ్మిరల్ శ్రీ ఎస్.సి.బింద్రా మాట్లాడుతూ, ఉత్తమ విలువగల వాణిజ్య నౌకల నిర్మాణాన్ని చేపట్టాలని షిప్‌యార్డ్ నిర్ణయించినట్లు తెలిపారు.

విశాఖపట్నం, ఏప్రిల్ 15 కళింగపట్నం తీర ప్రాంతంలో రోజులుగా సముద్రంలో కొట్టుకుపోతున్న నలుగురు చెన్నైవారిని ఇటీవల తీరంలో క్రొత్తగా ప్రవేశపెట్టిన కోస్ట్ గార్డ్ నౌక 'లక్ష్మీబాయి' రక్షించింది. వారిని నేడు విశాఖపట్నం తీసుకువచ్చారు.



శ్రీ రామాలయంనుండి కళ్యాణమండపమునకు తీసుకువస్తున్న కళ్యాణ తలంబ్రాలు, ఆ వెనుక శ్రీ సీతారాముల ఉత్సవ మూర్తులు

కంచి పెద్దస్వామితో రాష్ట్రపతి

కంచీపురం, ఏప్రిల్ 15 : రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్, ఆయన సతీమణి శ్రీమతి జానకి, కంచికామకోటి పీఠం సీనియర్ శంకరాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతిని శనివారం ఇక్కడ కలుసుకున్నారు. వారిరువురు శంకరాచార్యతో దాదాపు గంటసేపు గడిపారు. ఆ సమయంలో జూనియర్ ఆచార్యుడు శ్రీ శంకర-విజయేంద్ర సరస్వతి కూడా అక్కడే ఉన్నారు. మఠానికి విచ్చేసిన రాష్ట్రపతికి ప్రసాదంతోపాటు శాలువాను, ఆయన సతీమణికి చీరను బహూకరించి సత్కరించారు.

పారిశ్రామికోత్పత్తులు వృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: 1990వ సంవత్సరంనాటికి భారతదేశంలో పారిశ్రామికోత్పత్తి రెట్టింపు కాగలదని భావిస్తున్నట్లు కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు శనివారంనాడు పేర్కొన్నారు.

ఎనిమిదవ ప్రణాళికలో పరిశ్రమలు ప్రముఖ పాత్ర వహించగలవని, దేశవాళీ ఉత్పత్తులలోను, ఎగుమతులలోను 10 నుండి 12 శాతం పెరుగుదల సంభవించగలదని ఆయన పేర్కొన్నారు.

నెహ్రూ దృష్టిలో 'పారిశ్రామిక ఇండియా' అనే అంశంపై జాతీయ సదస్సుకు ఆయన శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ గత సంవత్సరం మొదట 10 నెలలకాలంలో దేశంలో ఉత్పత్తి 10 శాతంపైగా పెరిగిందని తెలిపారు.

భారతీయ పారిశ్రామిక రంగాన్ని ఆధునీకరించే నిమిత్తం ఇదే విధమైన ప్రగతిని సాధించాలని శ్రీ వెంకటరావు ప్రతినిధులకు తెలిపారు.

పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారతీయ వాణిజ్యమండలి మరియు పరిశ్రమల సమాఖ్య సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఉత్పాదక శక్తిని పెంపొందించటం, అందుబాటులో వున్న వనరులను పూర్తిగా వినియోగించుకోవటం మొదలైనవి ప్రభుత్వ విధానాలని శ్రీ వెంగళరావు తెలిపారు.

పరిశ్రమలకు పెట్టుబడి పెట్టే నిమిత్తం ప్రైవేటు రంగానికి స్వేచ్ఛను ప్రసాదించటం జరిగిందని శ్రీ వెంగళరావు వివరించారు.

బస్సు-సైకిల్ ఢీ; ఒకనికి గాయాలు

విజయవాడ, ఏప్రిల్ 15 (నవవార్త) : మధ్యాహ్నం 3 గంటల సమయంలో రాయనపాడు నుంచి రైల్వే స్టేషన్‌కు వస్తున్న ఎ.ఎ.జెడ్. 6962 నంబరు గల ఆర్టీసీ బస్సు అదే దారిన సైకిల్‌మీద వస్తున్న 50 సం.ల వయస్సు గల వ్యక్తిని ఢీకొనగా అతని తలకూ, కాలికి గాయాలు తగిలాయి.

ఆంధ్రపత్రిక కార్యాలయం ప్రక్కనున్న నారాయణస్వామి హోటల్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్ళే సెంటర్‌లో ఈ ప్రమాదం జరిగింది.

భారత్ పైఖరికి నిరసనగా నేపాల్ బంద్

ఖట్మండు, ఏప్రిల్ 15 : చైనీస్ అనుకూల నేపాల్ రాష్ట్రీయ స్వతంత్ర విద్యార్థి సమ్మేళన్ ఆదివారం నేపాల్ బంద్‌కు పిలిపిచ్చింది.

రాజ్యంలోని వివిధ ప్రాంతాల్లో సంచిన కరపత్రాలలో నేపాలీ విద్యార్థుల లైఫ్‌లీవింగ్స్ మోహన్ విక్రమ్ గ్రూప్ ఈ బంద్ దేశవ్యాప్తంగా భారతదేశం నేపాల్‌తో వాణిజ్యం నిలువుదల పైఖరికి నిరసనగా జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ బంద్ పిలుపుకు నేపాల్ విద్యార్థి సంఘం మద్దతు నీయటంలేదు.

బంద్‌కు పిలుపు నిచ్చిన వారిపై స్థానిక పాలకులు విమర్శలు చేశారు. నేపాల్ బంద్ చట్టవిరుద్ధం, సాంఘిక కార్యకలాపాలకు వ్యతిరేకం అన్నారు.

కరపత్రాలు ప్రచురించిన ముద్రణాలయంపై పాలనాయంత్రాంగం చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని, అధికారులు హెచ్చరించారు.

విద్యార్థులు, వ్యాపారులు, మేధావులు, ప్రజలు అవాంఛనీయ కార్యకలాపాలలో పాల్గొనరని, దేశంలో శాంతి భద్రతల నిర్వహణలో పాలకులతో సహకరిస్తారనే ఆశాభావాన్ని, పాలనా యంత్రాంగం వ్యక్తం చేసింది.

హరిజనులకు ప్రత్యేక యూనివర్శిటీ వుండాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 15 : హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారిపై సమాజంలో రోజు రోజుకి జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, వారికి సమాజ భద్రత కల్పించాలని కోరుతూ అఖిలభారత అనుసూచిత జాతి పరిషత్ శుక్రవారం నాడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కలిసి ఒక వినతిపత్రం అందజేసింది.

వినతిపత్రంలో వారు హరిజనులకోసం ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

అదే విధంగా హరిజన విద్యార్థులకు ఒక ప్రయివేట్ మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలను స్థాపించాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్ పరిపాలనలో దళితుల జీవితాలకు ఎంతో మేలు కలిగిచేందుకు అవకాశం కనిపిస్తోందని వారు తమ సంతృప్తిని తెలిపారు.

శ్రీ సి. మల్లేశ్వరరావు, శ్రీ రామదాస్, శ్రీ ఎ. కృష్ణయ్య, శ్రీమతి ఇక్ష్మీబాయి, శ్రీ వెంకటస్వామి, శ్రీ బి. కృష్ణ, శ్రీ నాగేశ్వరరావులు ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చిన వారిలో వున్నారు.

ఎయిడ్స్ కేంద్ర ఏర్పాటుకై తమిళనాడు విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 15 భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి రాష్ట్రంలో ఉన్న దృష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా ఒక జాతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తమిళనాడు ప్రభుత్వం కోరింది.

ఈ కేంద్రాన్ని మద్రాస్ లేక మధురైలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగానూ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి.

ఎయిడ్స్ వ్యాధిపై 45 వేల మందికి రాష్ట్రంలో ఇప్పటివరకు పరీక్షలు చేయగా 500 మందికి వ్యాధి ఉన్న సూచనలు కానవచ్చాయని, వ్యాధి ఉన్న విదేశీ విద్యార్థి ఒకరిని అతని దేశానికి పంపించివేయడం జరిగిందని అన్నారు.

పరీక్షించిన కేంద్రాల నుంచి వచ్చిన నివేదికల ప్రకారంవ్యభిచారిణులలో ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధి లక్షణాలుగల రోగులున్నట్లు 1985 మేలో బయటకు వచ్చింది. అప్పట్లో 9 మంది యులందర్ పేటకు చెందిన మహిళలకు జరిగిన ప్రాథమిక పరీక్షలో 'ఎలిసా'లో ఎయిడ్స్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో ఇది వెల్లడయింది.

వెల్లూర్‌లో 1988 మేనెలలో ఒక ఉపాధ్యాయుడు రక్తం మార్పిడి చేయించుకున్న తర్వాత 'ఎయిడ్స్' వ్యాధితో మరణించాడు. అతనికి ఎక్కించిన రక్తంలో 'ఎలిసా' ఉన్నట్లు ఆ తరువాత నిర్ధారించారు.

దీనితో రాష్ట్రంలోని అన్ని బ్లడ్ బ్యాంకుల్లోను రక్తాన్ని పరీక్షించటం మొదలు పెట్టారు.

ఇక్కడగల ప్రభుత్వ ఆసుపత్రిలో 'ఎయిడ్స్' యూనిట్ ప్రారంభించుటకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షలను మంజూరు చేసింది.

ప్రతిష్టాత్మకానిదే పెచేయి

సూరత్, ఏప్రిల్ 15: రామన్న సాధారణ ఎన్నికల్లో ప్రతిష్టాత్మకానికి మంచి అవకాశాలున్నాయని, రాజీవ్ గాంధి ప్రభుత్వం చేసిన అనేక అవకతవకల వల్లనే దానంతట అది పడిపోతుందని జనతాదళ్ నాయకుడు శ్రీ మధు దండావతే నేడిక్కడ చెప్పారు.

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో 'ప్రతిష్టాత్మ' విజయానికి సీట్ల సర్దుబాటు విషయంలో ప్రతిష్టకు పోకుండా పార్టీలు మనసు విప్పి మాట్లాడుకోవాలన్నారు. థక్కర్ కమిషన్ నివేదిక గూర్చి దళ్ నాయకుడు మాట్లాడుతూ హత్య కేసులో ప్రధాన కుట్రదారునికి ప్రత్యేక దర్యాప్తుబృందం నీతివంతుడని కితాబు ఇచ్చిందని ఆరోపించారు.

స్వర్గీయ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 90వ జన్మదిన సందర్భంగా దళిత ర్యాలీలో పాల్గొనేందుకు శ్రీ దండావతే ఒక రోజు పర్యటన నిమిత్తం నగరానికి వచ్చారు. సూరత్ మున్సిపల్ ఉద్యోగుల యూనియన్ స్వర్ణోత్సవాలకు కూడ ఆయన అధ్యక్షత వహించారు.

దేశ వ్యాప్తంగా నవమి ఉత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి ఉత్సవాన్ని సాంప్రదాయ పద్ధతిలో భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు.

మాజీనక్సలైటు లొంగుబాటు

వరంగల్, ఏప్రిల్ 15 : కొండవల్లి సీతారామయ్య వర్గానికి చెందిన మాజీ అజ్ఞాత నక్సలైట్ దేవబత్తుల మురళీధరరావు (మురళి) నేడు ఇక్కడ పోలీసులకు లొంగిపోయాడు.

నక్సలైట్లు లొంగిపోవడం ఈ వారంలో ఇది రెండవ సంఘటన. దీనికి ముందు ఆ పార్టీకి చెందిన ప్రముఖ సభ్యుడు ముక్కు సుబ్బారెడ్డి ఆదివారంనాడు పోలీసులకు లొంగిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆయన ప్రస్తుతం రిమాండ్‌లో ఇన్నాడు.

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జె.వి. రాముడు సమక్షంలో మురళి విలేకరులతో మాట్లాడుతూ రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్.ఎస్.యు.) లో చేరిన క్రమాన్ని వివరించాడు. తాను 1981 లో ఇక్కడ రీజనల్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతుండగా ఆర్.ఎస్.యు. రాజకీయాలవైపు ఆకర్షితుడయినట్లు మురళి తెలిపాడు. ఆ పార్టీ నిర్వహించిన రాజకీయ తరగతులకు తాను హాజరైనట్లు ఆయన చెప్పాడు.

ఈ భూస్వామ్య సమాజంలో నిత్యం పేదవానకు గురౌతున్న పేద ప్రజలకు సేవ చేయ గలనన్న విశ్వాసంతో ఆ పార్టీకి సన్నిహితమయ్యానేతప్ప ఆ పార్టీ ఆశయాల మూలలకు వెళ్లలేదని అతను తెలిపాడు.

ఇక్కడ హన్మకొండ చౌరస్తాలో జరిగిన ఇద్దరి హత్యతో, 1983 లో నర్సంపేటలో కాంగ్రెస్ నాయకుడ్ని చంపిన సంఘటనతో తనకు సంబంధం ఉన్నదని ఆయన అంగీకరించాడు. ఆ ప్రాంత నాయకుల ప్రేరణతో తాను అజ్ఞాతానికి వెళ్లానని ఆయన చెప్పాడు.

నక్సలైట్ల కార్యకలాపాలలో ప్రజలు పాల్గొనడంగాని ఆ పార్టీకి మద్దతుగాని లభించడం లేదని ఆయన భావించాడు. దాంతో ప్రభుత్వ ఆస్తులపై ప్రభుత్వ ఉద్యోగులపై ఆ పార్టీ దాడులు జరుపుతోందని ఆయన అన్నారు. ఈ పద్ధతి తనకు నచ్చక నక్సలిజాన్ని వదిలేసి ప్రజా జీవన స్రవంతిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వివరించాడు.

1983 చివరనుండి తానే స్వయంగా నక్సలిజానికి దూరంగా ఉంటూ వచ్చానని, తన కుటుంబాన్ని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జీవనం కోసం వెతుకులాడుతున్నానని మురళి తెలిపాడు. అదృష్టవశాత్తు 1986 ఆగస్టు చివరలో శ్రీకాకుళం జిల్లాలోని వర్సన్నపేటలో ఆంధ్రా బ్యాంకులో తనకు ఒక ఉద్యోగం దొరికిందని ఆయన చెప్పాడు. అప్పటి నుండి ప్రశాంతంగా జీవితాన్ని గడుపుతున్నానని మురళి అన్నాడు.

లొంగిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న హామీలను, తద్వారా ముక్కు సుబ్బారెడ్డితో సహా పలువురు నక్సలైట్లు పోలీసులకు లొంగిపోవడం తాను ఈ నిర్ణయం గైకొనడాని ప్రేరేపించాయని ఆయన చెప్పాడు.

తాను చేసిన తప్పుల పట్ల మానవతా దృష్టితో సానుభూతితో వ్యవహరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాడు. ఉద్యోగమే తనకు జీవన భృతిని కల్పిస్తోందని, అందువల్ల తాను మళ్ళీ ఉద్యోగం చేసుకొనేందుకు అవకాశం కల్పించాలని కూడా ఆయన కోరాడు.

ఇది ఇలా ఉండగా 1984 నుండి మురళిపై ఎటువంటి కేసులు నమోదు కాలేదని డి.ఎస్.పి. శ్రీ రాముడు తెలిపారు.

దళితులకు చేయాల్సిందిఎంతో ఉంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 15 : రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయడానికి వివిధ సంక్షేమ కార్యక్రమాల మధ్య సమన్వయం ఏర్పాటు చేయడానికి సింగిల్ విండో విధానం ద్వారా ఈ పథకాలను అమలు చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తెలిపారు.

శుక్రవారం సాయంత్రం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ 98వ జయంతి ఉత్సవాలకు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై పై విధంగా తెలిపారు.

వివిధ ప్రభుత్వ శాఖలు అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలలో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాలను నిర్ణయించి అన్ని కార్యక్రమాలు ఒకేచోటకు తీసుకురావాలనేది ప్రభుత్వ విధానమని ఆయన తెలిపారు. వర్ణాంతర వివాహాలు చేసుకున్న ఎస్.సి., ఎస్. టి., బి. సి. లకు ఇస్తున్న ప్రోత్సాహానికి వేయి రూపాయల నుంచి 3 వేల రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు.

షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల వారు కులాంతర వివాహాలు చేసుకుంటే దంపతులలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు.

సాహిత్య అకాడెమీ అనువదిస్తున్న తెలుగు గ్రంథాలలో షెడ్యూల్డు కులాల, తెగల రచయితలు వ్రాసిన గ్రంథాలను పునర్ముద్రించటానికి 10 శాతం గ్రాంటులను సమకూరుస్తామని ఆయన తెలిపారు.

ఆది ఆంధ్రుల కుల ధృవీకరణ సర్టిఫికెట్‌లను ఇప్పటి వరకు రెవెన్యూ డివిజనల్ అధికారి జారీ చేస్తున్నారని, దానిని ఉపసంహరించి మండల రెవెన్యూ అధికారులు ఇవ్వడానికి ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు.

నగరంలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణం ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తామని, అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతి నాడు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంట్‌లో తెలుగుదేశం భాగస్వామి కావడం పదవి కోసం కాదని, ఆదర్శం కోసం కుల, మత, ఆర్థిక వ్యత్యాసాలను తొలగించటం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికేనని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు పునరుద్ఘాటించారు.

దళితుల కోసం చేసింది తక్కువే, చేయవలసింది ఎంతో వుందని, కష్టపడుతున్న బడుగు వర్గాల వారికి, అంధకారంలో అలమటిస్తున్న కష్టజీవులకు చేయూత నివ్వాలనేది ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ డబ్బును, అధికారాన్ని, పదవిని త్యాగం చేసి దళితుల అభ్యున్నతికి పోరాటం జరిపారని, ఆయన విధానాలకు, స్ఫూర్తికి అంకితం కావాలని ఆయన అన్నారు.

ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ ఎం. రాజయ్య మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ వల్ల పైకి వచ్చినవారు దళితుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

డాక్టర్ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు. దురాచారాలనునిర్మూలించటానికి ఉద్భవించిన మహాశక్తి అని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ స్వామివారికి ముత్యాల తలంబ్రాలను తీసుకొని వస్తున్న దేవాదాయశాఖ మంత్రి శ్రీ కె. అప్పలనాయుడు

గ్రామపంచాయతీ కార్యాలయము, గిద్దలూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 24/89, తేది 13-4-89

ప్రకాశం జిల్లా, గిద్దలూరు గ్రామ పంచాయతికి ఈ దిగువ చూపబడిన వస్తువులు సప్లై చేయుటకు సీల్డు టెండర్లు ఈ పంచాయతీ కార్యనిర్వహణాధికారి గారితో గాని లేక వారి అనుమతి పొందిన వారితోగాని తేది. 26-4-89 సాయంత్రము 3 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సా. 3.30ని.లకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరులో పాలుగొనదలచినవారు డిపాజిట్టు చెల్లించి టెండరులో పాలుగొనవలెను. డిపాజిట్టు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు కార్యాలయపు పని వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరములు	డిపాజిట్టు రు.పై.
1.	1989-90 సం.నకు పంచాయతీకి కావలసిన స్టేషనరీ సామానులు సప్లై చేయుట.	500.00
2.	1989-90 సం.నకు పంచాయతీకి కావలసిన ప్రజారోగ్య సామానులు సప్లై చేయుట.	1000.00
3.	1989-90 సం.నకు పంచాయతీ ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, చెప్పులు సప్లై చేయుట.	500.00
4.	1989-90 సం.నకు పంచాయితీ ప్రజారోగ్య సిబ్బందికి కొబ్బరిమానె, సబ్బులు సప్లై చేయుట.	500.00
5.	1989-90 సం.నకు నీటి సరఫరా సామానులు సరఫరాకు.	1000.00

షరా: 1. స్టేషనరీ సామానులు, ప్రజారోగ్య సామానులు మరియు నీటి సరఫరా సామానులకు కమర్షియల్ టాక్సీవారి RCనెంబరు కలవారైయుండవలెను.
2. టెండరు అంగీకరించుటకు లేక నిరాకరించుటకు, వాయిదా వేయుటకు కార్యనిర్వహణాధికారిగారికి అధికారముగలదు.

(సం.) ఎ. నరసింహారావు
కార్యనిర్వహణాధికారి

గ్రామపంచాయతీ కార్యాలయము, గన్నవరం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. /89, తేది. 11.4.89

కృష్ణాజిల్లా, మండవల్లి మండలం, గన్నవరం గ్రామ పంచాయతీలోని ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు తేది. 24-4-89 మధ్యాహ్నం 3గంటల వరకు ఈ క్రింది సంతకము చేసిన వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వచ్చిన టెండర్లు అదే రోజు సాయంత్రము 3.30లకు హాజరుగా వున్న టెండరుదారుల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆ

వార్ణావతానికి యుధిష్ఠిరుడి ప్రయాణం! శకుని, దుర్యోధనులు పన్నిరి మారణవ్యూహం!!

పాండవుల మీద ధృతరాష్ట్రుడికి ప్రేమ వుంటే ఉండొచ్చు గాక, కానీ అతడి అసలు ప్రేమ మొత్తం సదా తన జ్యేష్ఠపుత్రుడు దుర్యోధనుడి మీదే వుంటుందనేది పరమ వాస్తవం. అన్నీ తెలిసీ కూడా ధృతరాష్ట్రుడు ఈ బలహీనత నుంచి బయటకు రాలేక పోతున్నాడు. ఈ విషయం స్పష్టంగా తెలిసిన దుర్యోధనుడు తండ్రి బలహీనతను తనకు అనుగుణంగా మార్చుకుని తన స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించు కుంటున్నాడు. ధృతరాష్ట్రుడు ఎప్పుడు తన మాట కాదన్నా వెంటనే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి తన పబ్బం గడుపుకుంటున్నాడు.

ధృతరాష్ట్రుడు నాడు యుధిష్ఠిరుణ్ణి యువరాజుగా ప్రకటించిన తరువాత ధనాగారాన్ని దుర్యోధనుడికి అప్పగించారు. ధనాగారం తన చేతికి వచ్చిన మరు క్షణం శకుని చేతిలో పూర్తిగా కీలు బొమ్మగా మారి ధనాగారంలోని ధనం మొత్తం ఖర్చు జేయసాగాడు దుర్యోధనుడు. రాజ్యంలో ప్రజలను బలవంతంగానూ, ధనం చూపి మభ్యపెట్టి తన వైపు తిప్పుకోవటానికి ధనాన్ని నీళ్ళ ప్రాయంగా ప్రవహింపచేయసాగాడు. ఆ రకంగా యుధిష్ఠిరుణ్ణి హస్తినకు రాజు కాకుండా చేయాలని శకుని దుర్యోధనుల ఎత్తుగడ.

అందులో ఒక భాగంగానే వార్ణావతంలో పురోచనుడనే వృద్ధ శిల్పి ద్వారా లక్క ఇంటిని నిర్మింపచేశాడు దుర్యోధనుడు. ధృతరాష్ట్రుడు కూడా యుధిష్ఠిరుణ్ణి వార్ణావతంలో జరుగునున్న ఉత్సవాలకు హస్తినకు ప్రతినిధిగా పంపటానికి అంగీకరించాడు.

అయితే ఈ రకమైన మాయోపాయంతో పాండవులను మట్టుపెట్టాలనుకోవటం కర్ణుడికి ఏ మాత్రం నచ్చలేదు. వీరుడైన వాడు యుద్ధ క్షేత్రంలో శత్రువును ఓడించి విజయాన్ని చేజిక్కించుకోవాలని కర్ణుడి అభిప్రాయం.

మహావీరుడైన దుర్యోధనుడికి లక్క యిల్లు వంటి చెన్నుపోటు విద్యలు, చాటు, మాటు మారణ వ్యూహాలు శోభనివ్వవని అంటాడు కర్ణుడు. యుద్ధం అంటూ జరిగితే మహా వీరులైన శిశుపాలుడు, రుక్మి ఇద్దరూ తమ వైపే వుంటారని ఆ మేరకు వాళ్ళతో ఒక అభిప్రాయం కుదిరిందని కర్ణుడు చెబుతాడు.

యుద్ధం అంటూ జరిగితే శిశుపాలుడు, రుక్మి ఎలాగూ వుంటారు. వారితో అశ్వత్థామ తమ పక్షాన వున్నాడు గనుక కొడుకు మీద మమకారంతో ద్రోణుడు ఇటే వుంటాడు. మేనల్లుడి మీద ప్రేమతో కృపాచార్యులూ ఇటే

మహాభారత్

వుంటాడు. హస్తిన రాజ సింహాసనం మీద ఎవరుంటే వారి వైపే వుంటానని ప్రతిజ్ఞ చేశాడు గనుక భీష్మ పితామహుడుకూడా కౌరవ పక్షాన్నే వుంటాడని అంటాడు శకుని. ఇదంతా లాగానే వుంటుంది. కానీ లక్క యింటి వ్యవహారం మాత్రం తప్పదంటాడు. కర్ణుడు ఎంత చెప్పినా దుర్యోధనుడు, శకుని అతడి మాటలు చెవిన పెట్టరు.

నిండు రంగ భూమి తన అభిమానాన్ని కాపాడినందుకు సర్వదా దుర్యోధనుడి పక్షాన్నే వుంటానని ప్రతిజ్ఞ చేసిన కారణంగా కర్ణుడు నిస్సహాయుడై పోయి, దుర్యోధనుడు పెడ మార్గాన నడుస్తున్నాడని తెలిసీ కూడా మౌనంగా వుండిపోతాడు.

ఈ కుట్రలూ, కుహనాలతో ఏ మాత్రం సంబంధం లేని పాండవులు జైత్రయాత్రకు వెళ్ళి ఎన్నెన్నో విజయాలు పొందిస్తుంటారు. అపారమైన ధన, కనక రాసులను కూడా స్వంతం చేసుకుంటూ వుంటారు. అదే సమయంలో భీముడు ద్వారకకు వెళ్ళి బలరాముడి దగ్గర గదా యుద్ధాన్ని కూడా నేర్చుకుంటాడు. జైత్ర యాత్ర ముగించుకుని పాండవులు హస్తినాపురానికి తిరిగి వస్తున్నారని వార్త అందుతుంది.

యుధిష్ఠిరుడు వార్ణావతానికి పంపే వ్యవహారంలో ఈలోగా పెద్దలందరినీ సముఖులను చేసుకోవాలనుకుంటాడు ధృతరాష్ట్రుడు.

ముందుగా ధృతరాష్ట్రుడు ఈ విషయాన్ని గురించి విదురుడితో చర్చిస్తాడు. యుధిష్ఠిరుణ్ణి కాదని దుర్యోధనుణ్ణి హస్తినకు రాజును చేయాలని ధృతరాష్ట్రుడు భావిస్తున్నాడని ప్రజలు చాలా కాలంగా అనుకుంటున్నారు. కనుక వార్ణావతానికి యుధిష్ఠిరుడితోపాటు, దుర్యోధనుణ్ణి కూడా పంపితే ఇద్దరు రాజ కుమారులు కలసిమెలసి వున్నారని రాజ భవనంలో అధికారంకోసం ఏ విధమైన ఘర్షణ జరగటం లేదని ప్రజలు సంతృప్తి చెందుతారని సలహా ఇస్తాడు విదురుడు. ఆ సలహా ధృతరాష్ట్రుడికి అంతగా రుచించదు.

అతడు వెంటనే భీష్ముడి దగ్గరకు వెళ్లాడు. ఈ విషయంలో తను భీష్ముణ్ణి ఒప్పించగలిగితే ఎందరు అడ్డు చెప్పినా ఏమీ కాదు. అందరికీ భీష్ముడి మాట మీద గౌరవం అలాంటిది.

ప్రతి సంవత్సరం వార్ణావతంలో జరిగే ఉత్సవాలకు సాధారణంగా హస్తినాపురం రాజుగా ధృతరాష్ట్రుడు పాల్గొంటున్నాడు. ఇక కాబోయే రాజు యుధిష్ఠిరుడు గనుక అతడు ఉత్సవాలకు వెళ్ళి రకరకాల జాతుల, వర్గాల ప్రజలందరిని నేరుగా కలుసుకుని స్నేహ సంబంధాలు ఏర్పరుచుకునే అవకాశం వుంటుంది. రాజనీతి దృష్ట్యా కాబోయేరాజుకుఇది చాలా అవసరం. అలాగే ప్రజలుకూడా తమ రాజును నేరుగా కలుసుకోవటం ద్వారా, అతణ్ణి చూడటంద్వారా ఆనందిస్తారు. కనుక యుధిష్ఠిరుడు ఒక్కడే వార్ణావతానికి వెళ్తే బావుంటుంది. అతడివెంట దుర్యోధనుడు కూడా వెళ్ళటం వల్ల ఏవిధమైన ప్రయోజనం ఉండదు.

ధృతరాష్ట్రుడు అసలు మనోభావాలను ఏమాత్రం బహిర్గతం కానివ్వకుండా జాగ్రత్తగా ఆ విధంగా భీష్ముడికి వివరిస్తాడు.

యుధిష్ఠిరుడిని రాజుగా ప్రకటించడంలో ధృతరాష్ట్రుడు జాప్యం చేస్తున్నాడని అప్పటికే బాధపడుతున్న భీష్ముడికి ధృతరాష్ట్రుని మాటలు ఎంతో నచ్చుతాయి. అతడు వెంటనే దుర్యోధనుడితో ఏవిధమైన సంబంధం లేకుండాయుధిష్ఠిరుణ్ణి మాత్రమే వార్ణావతానికి పంపించటానికి అంగీకరిస్తాడు. తన ఎత్తుగడ అతి సునాయాసంగా ఫలించినందుకు సంతోషిస్తాడు ధృతరాష్ట్రుడు.

అంతే కాక అప్పటికే హస్తిన కోశాగారం మొత్తం ఖాళీగా వుంది గనుక కోశాగారాధికారి అయిన దుర్యోధనుడు రాజ్యంలో లేకపోవటం కూడా సముచితంగా వుండదని మరో మాట కూడా వినురుతాడు ధృతరాష్ట్రుడు. దాంతో ఏ విధమైన సందేహాలకు తావు లేకుండా యుధిష్ఠిరుడి వార్ణావత యాత్ర నిశ్చయింపబడుతుంది.

సరిగ్గా అదే రోజు ఎన్నెన్నో విజయాలతో అంతు లేని ధన సంపదతో తిరిగి వస్తారు పాండవులు. వాళ్ళుతెచ్చిన సంపద చూసి దుర్యోధనుడి

కళ్ళు చెదిరిపోతాయి. అంతకు ముందు పాండవుల దగ్గర బొత్తిగా ధనం లేదని దుర్యోధనుడు విర్ర వీగాడు. కానీ ఇప్పుడు పాండవులే తనకంటే ధనవంతులని మహా బాధపడిపోతాడు దుర్యోధనుడు.

అయితే పాండవులు మంచితనం అనే బలహీనత వున్న వాళ్ళు గనుక ఆ ధనాన్ని మొత్తం హస్తినాపురం కోశాగారానికే ఇచ్చేస్తారని చెబుతాడు శకుని. దుర్యోధనుడు అతడి మాటలు విశ్వసించడు.

కానీ చివరకు శకుని ఊహే నిజం అవుతుంది. పాండవులు సభా భవనంలోకి ప్రవేశించి తాము తెచ్చిన ధనాన్నంతటినీ ధృతరాష్ట్రుడికి సమర్పిస్తారు. ధృతరాష్ట్రుడు ఆ ధనాన్ని వాళ్ళ దగ్గరే వుంచుకోమని చెబుతాడు. కానీ యుధిష్ఠిరుడు అందుకు అంగీకరించడు. తాము హస్తినకు చెందిన వాళ్ళయి వుండగా ప్రత్యేకంగా ధనాన్ని దాచుకోవటం సబబు కాదని అంటాడు యుధిష్ఠిరుడు. తమ సంపద, తమ శక్తులు, తమ జీవన ప్రాణాలు అన్నీ హస్తినకే చెందుతాయని చెబుతాడు యుధిష్ఠిరుడు. సభాభవనం హర్షధ్వానాలతో మిన్ను ముడుతుంది.

సరిగ్గా అదే సమయంలో యుధిష్ఠిరుడు ధృతరాష్ట్రుడి ఆజ్ఞ మేరకు వార్ణావతానికి వెళ్తానని తనతోపాటు పాండవులందరూ వస్తారని చెబుతాడు. ఇటు అపారమైన ధనం లభించింది, అటు లక్క యింట్లో పాండవులందరూ ఒకేసారి భస్మీపటలం కాబోతున్నారని దుర్యోధనుడు సంబరపడిపోతాడు. పాండవులు వార్ణావతానికి బయలుదేరుతారు.

చిత్ర సమీక్ష

బాలయ్య 'అఖండ విజయం' ముద్దుల మావయ్య!!

ప్రతిష్టాత్మక చిత్రాలు నిర్మించడంలోనూ, పండిత-పామర జనాకర్షణ అంశాలు తన 'చిత్రమాల'లో జొప్పించడంలోనూ - 'భార్గవ ఆర్ట్ సంస్థ'లోని సంస్థ అధినేత శ్రీ యస్.గోపాలరెడ్డికి విశిష్టమైన పేరుంది!

గతంలో-

'మన్నెంలో మొనగాడు'-'ముద్దుల కృష్ణయ్య'-'మా పల్లెలో గోపాలుడు'-'మంగమ్మగారి మనవడు'-'అపరాధి'-'ముక్కుపుడక'-'మనిషికో చరిత్ర'-'మువ్వగోపాలుడు' చిత్రాలు ఆంధ్ర దేశంలో అఖండ విజయాలు సాధిస్తే ఆ విజయాలను మించిన మన,ధన విజయాలతో, పేరు-ప్రతిష్టలను మరింత పదింతలు పెంచే ముచ్చటైన 'ముద్దుల'చిత్రంగా 'ముద్దులమామయ్య' 'సినిమా స్కోప్'లో విడుదలైంది!

'ముద్దుల మామయ్య'గా - యువ రత్న బాలకృష్ణ-తన విశ్వరూపాన్ని ప్రదర్శించిన మురిపాల చిత్రం-'ముద్దుల మామయ్య'.

కొత్తరకం 'బ్రేక్ డ్యాన్సుల్లో' - అతనో ముగ్ధమోహన రూపుడై-కన్పించాడు. గుర్రాలు కట్టించు 'పైట్సు'లో-తనకు తానే సాటనిపించుకున్నాడు. నవరసాలొలికించే 'నటన'లో-'తండ్రి'ని తలపించేశాడు సహజ సుందరరూపుడైన హీరో బాలకృష్ణ అందరం - యీ చిత్రంలో' వెన్నెల్ని కురిపించింది. హీరో యిన్‌తో - శృంగార సన్నివేశాల్లో 'శృంగార సుందరు'డిగా వెలిగిపోయాడు విజయశాంతిలోని కొత్త అందాలు గులాబీల్లా వెల్లివిరిశాయ్!

ఇక చిత్ర 'కథ' విషయానికొస్తే-

బడుగువర్గాన్ని బానిసల్ని చేయడం-న్యాయం అడిగితే హింసించడం-ఎదిరిస్తే వధించడం-ఆ ఊరి ధన-బల-గర్వాందుడు రంగారావుకి అలవాటు!

పేదలూ-స్కూలు మాష్టారు - అందరూ బాధితులే! వంచితులే!!హీరో బాలకృష్ణ ఓ జేబుదొంగ.

జైలుకి వెళ్లి-రావడం-అతని వృత్తి!

అతనిప్రాణం-అతని చెల్లెలు-ఆమె-పట్నంలో చదువుతున్న అమ్మాయి.

ఓరోజు-

పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటించి నిలదీస్తుంది-హీరోయిన్ రంగారావునిని! అతని కొడుకు ఓ గోముఖ వ్యాఘ్రం. నమ్మకంగా ఆమెని పెళ్లి చేసుకొని-వంచిస్తాడురంగారావుకొడుకు!

ఆమెకోసంఓ రోజు- ఆ తండ్రి కొడుకుల'వంచన'గ్రహిస్తుంది-చెల్లెలు. పూర్ణగర్భవతిగా-పరుగెత్తుతున్న ఆమెను - నడిరోడ్డుమీద - దారుణాతి దారుణంగా కత్తితో పొడిచేస్తాడు - రంగారావు. కొనవూపిరితో వున్న భార్యను భర్తకూడా బతకనివ్వడు. వాళ్ల దానవత్వానికి, క్రూరత్వానికి బలైపోతుంది- అదగూపడ్డ చెల్లలు!

ఆ తండ్రీ-కొడుకులను హీరో ఎలా వధించాడు? ఆ ఊరిని - ఆ రాక్షస గణాల పీడనుండి ఎలా విముక్తిచేశాడు - అనేది వేరొక సన్నివేశం! సెంటిమెంటుతో కూడుకున్న 'కొత్తతరమా' ముగింపు -ఈ చిత్రానికి ఆయువుపట్టు!

సూపర్‌హిట్ చిత్రాల దర్శకునిగా మహోన్నత స్థానానికి ఎదిగిన - 'దర్శక సవ్యసాచి' కోడి రామకృష్ణ-ప్రేమూ-ప్రేమునూ పండించటంలో - తనకు తానే సాటని-మరోసారి ఋజువుచేసుకున్నాడు.

హీరో బాలకృష్ణచాలా - పైట్స్ సన్నివేశాల్లోనూ - బ్రేక్ డాన్సుల్లోనూ-సీమంతం పాటప్పుడు-రొమాంటిక్ దృశ్యాల్లోనూ-ఓ ప్రత్యేకతను సృష్టించి-'దర్శక శ్రేష్టుని'గా-మరోమెట్టు పైకి ఎక్కడం - విశేషం! ముఖ్యంగా చెల్లెల్ని కారుమీద అత్తారింటికి పంపినప్పుడు ఒంటరిగా వర్షంలో నిలబడిపోవడం-తెలెల్ని విలన్ దారుణంగా కత్తితో పొడిచి చంపినప్పుడు గుండెలవిసేలా విలపించడం-ఆమెను శ్మశాన వాటికకి సాగనంపేటప్పుడు పసిపిల్లవానిలా రోదించడం-ప్రేక్షకుల గుండెల్ని, ద్రవింపజేసే సన్నివేశాలు! సూపర్స్ నటన - సూపర్బ్ డైరెక్షన్!

ఆలాగే-

ఓ సన్నివేశంలో హీరో - హీరోయిన్‌ని 'విడవకుండా'ముద్దుల వర్షం కురిపించడం. మరో సన్నివేశంలో 'ముద్దుల దొంగ'ను హీరోయిన్ డైరెక్ట్‌గా ముద్దు పెట్టుకొని మురిపించడం - చాలా అందంగా - అహ్లాదకరంగా తెరపై మలిచిన విధానం - యువతకో పసందైన విందు!

'పాటలు'పరవశింప జేస్తాయ్! మాటలుమనస్సులో'కూ'యనిపిస్తాయ్!

రికార్డింగ్-ఒళ్లుఝల్లుమనిపిస్తుంది! 'కెమేరా' స్వప్నలోకాల్లో విహరింపజేస్తుంది!

"మావయ్యా అన్న పిలుపు - మా యింటి ముద్దులకు పొద్దుపొడుపు"పాట -ఆట-ఓమరుపురాని మధురానుభూతి!

ఈ చిత్రాన్ని యీనెల 13న విజయవాడ 'యువరాజ్' థియేటర్‌లో శ్రీ లక్ష్మీ పిక్చర్సువారు - పత్రికలకు ప్రదర్శించారు.

కలెక్షన్స్‌లో 'రికార్డు'సృష్టించు "భార్గవ ఆర్ట్ ప్రొడక్షన్స్"కి యీ మధుర-మంజుల-మనోహర 'ముద్దుల మావయ్య'చిత్రం-మరో 'రికార్డు కలెక్షన్' చిత్రం కాగలదని-ఆశించవచ్చు!

-బీశెట్టి

ఆకాశవాణి 16-4-89

ఆదివారం

ఉదయం

6-10 దీక్షిత్‌దాస్ కీర్తనలు
7-00 సూక్తిసుధ
7-30 అనురవాణి
7-50 క్రీడారంగం
8-30 శ్రీ షేక్ జాన్ సాహెబ్ బృందం : నాదస్వరం
9-15 బొమ్మరిల్లు
10-10 రంగస్థలి

మధ్యాహ్నం

2-10 శ్రీ పాలవర్తి నాగేశ్వరరావు : వయొలిన్
3-00 "మోళి" నాటకం

సాయంత్రం

7-15 పంటపొలాలు
7-45 పురాణ కాలక్షేపం : శ్రీ కె.వై.ఎల్. నరసింహం
8-00 వయోజన విద్య
8-15 లలిత సంగీతం : శ్రీ ఎం. రామకృష్ణశర్మ

ఉత్తమ సేవకు గుంతకల్లు మండలానికి ఐదు షీల్డులు

అనంతపూర్, ఏప్రిల్ 15 (నవవార్త) దక్షిణ మధ్య రైల్వేకి చెందిన గుంతకల్లు మండలం వివిధ విభాగాలలో ఉత్తమ సేవలకుగాను ఐదుషీల్డులను పొందింది. నిర్వహణ, సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్, స్టార్స్, కుటుంబసంక్షేమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఈబహుమతులు వచ్చాయి. నిర్వహణలో అత్యంత ప్రతిష్టాకరమైన షీల్డు గుంతకల్లు మండలానికి రావడం ఇదే మొదటిసారి అని గుంతకల్ డివిజనల్ మేనేజర్ శ్రీ ఎల్.ఎన్.రావు రైల్వే వారోత్సవాల సందర్భంగా జరిగిన సభలో అన్నారు.

కర్నాటకలో దళ్ ఎం.ఎల్.ఎ.రాజీనామా

బెంగుళూరు, ఏప్రిల్ 15: జనతాదళ్‌కు చెందిన శ్రీ ఇ. సంజెగౌడ కర్నాటక శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది.

శ్రీ గౌడ రాజీనామ లేఖ తనకు చేరిందని, అయితే సభ్యుడు ఆఫీసు స్వయంగా కలుసుకోవందున, అది తొందరపాటు నిర్ణయం అయి వుండవచ్చునేమోనని భావించి తాను ఆ రాజీనామా ఆమోదించలేదని సభాపతి శ్రీ బంకర్ పి.టి.ఐ. విలేకరికి చెప్పారు.

రంగస్థల కళాకారుల డైరక్టరీ

బెంగుళూరు, ఏప్రిల్ 15: బెంగుళూరులోని 'మేలుకలయిక ఫౌండేషన్' సంస్థ రంగస్థల కళాకారులు రచయితల వివరాలతో డైరక్టరీ రూపొందిస్తోంది. రంగస్థల కళాకారులు, రచయితలు తమ వివరాలను, ఫొటోలతో జత చేసి శ్రీ డి.ఆర్. శ్రీనివాసమూర్తి,ప్రధాన కార్యదర్శి, మేలుకలయిక ఫౌండేషన్, 18-ఎ క్రాస్, సి.ఎం.సి. హెచ్.రోడ్, లక్ష్మీపురం, అల్సూర్, బెంగుళూరు-8 చిరునామాకు పంపవచ్చు.

ఆదివారం 16-4-89

ఉదయం:

7-00 ఉదయం ప్రసారాలు
8-00 ప్రత్యేక కార్యక్రమం
8-25 జానపద సంగీతం, నృత్యం
8-35 ఆల్ ది వే ఫర్ ఫోర్ : 8వ భాగం
9-00 మిక్కీ అండ్ డోనల్డ్ షో
9-30 మహాభారత్
10-30 హామ్ పంఛీ ఏక్ డాల్ కే : సీరియల్
11-00 మెహఫిల్
11-30 భారత్ ఏక్ ఖోజ్
12-20 కెనిడి : ఆంగ్ల సీరియల్

మధ్యాహ్నం

1-15 చెవిటి వారికి వార్తలు
1-30 దేవకీ నందన్ గోపాల : మరాఠీ చలనచిత్రం
3-45 వరల్డ్ ఆఫ్ స్పోర్ట్స్

సాయంత్రం

5-00 విండ్ ఆఫ్ ది విల్లోస్
5-15 ఆషీష్ : హిందీ సీరియల్
5-45 ఝుంగురూ : హిందీ చలనచిత్రం వహీదా రెహ్మాన్, షషీకపూర్, స్మితా పాటిల్, సురేష్ ఓబరాయ్ నటన
7-30 వార్తలు
7-45 హిందీ చలనచిత్రం తరువాయిభాగం

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 లెహర్ లెహర్ సంగీత్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 ఫోకస్
10-20 జాతీయ నృత్య కార్యక్రమం
10-50 లామాస్ ఆఫ్ లడక్
11-25 వార్తల్లో ముఖ్యాంశాలు

COMBINED DEFENCE SERVICES EXAMINATION, SEPTEMBER 1989

Combined Defence Services Examination, September 1989 will be held by the Union Public Service Commission for admission to the Indian Military Academy, Naval Academy, Air Force Academy and Officers' Training Academy Details of Examination e.g. eligibility conditions, scheme and specimen application form etc. will be published in the Employment News/Rozgar Samachar and other leading daily newspapers on 22nd APRIL 1989.

CANDIDATES PLEASE NOTE : FOR APPLICATION FORMS– WAIT FOR AN ADVERTISEMENT FROM UPSC.

davp 88/891

KHAN SURAKSHA MAHA NIDESHALAYA DIRECTORATE-GENERAL OF MINES SAFETY.

Application form from mines competing for National Safety Award (Mines) 1988.

Form furnishing the particulars, specified below along with Crossed Postal Order(s) at the rate of Rs. 15/- (Rupees fifteen only) for each scheme i.e Rs. 30/- (Rupees thirty only) for two Schemes, Rs 45/- (Rupees forty five only) for three schemes should reach the Director of Mines Safety (HQ) and Secretary, National Safety Awards (Mines) Committee, Directorate-General of Mines Safety, Dhanbad-826001 not later than 30.4.1989. Incomplete applications or applications received after last date may be rejected without specifying any reason.

1.0 GENERAL:

1.1 Name of Mine: Mineral Worked:
1.2 Address of Mine: P.O.
District: Pin Code: State:
1.3 Name and Address of Owner:
1.4 Address to which all correspondence on this subject is to be made:
(In Block Letters)
1. Name:
2. Address:
3. Telegraphic Address:
4. Telegraph Office: Pin Code:
5. Telephone No:
6. Name of Exchange:
7. Telex No.:
8. Recall Code:

2.0 DETAILS OF THE SCHEME AND GENERAL PARTICULARS OF MINE:

(Read instructions attached before filling the form and use code Number as indicated)

2.1 Type of Mine (See instruction B)
2.2 Schemes in which mine is participating
Name of Scheme Whether competing or Not

1. Longest Accident Free Period during 1988. Yes/No.
2. Lowest Injury Frequency Rate during 1986-88 Yes/No.
3. Reduction in Injury Frequency Rate. Yes/No.

2.3 If the mine is primarily belowground mine furnish the following:
a) Depth of present workings in metres
For Coal Mines furnish the following also.
b) Does it have seams belonging to Degree III?
c) Has any longwall face been worked in 1988?
d) Was the mine using LHD/SLD in depillaring/development areas in 1988?

3.0 PARTICULARS OF THE MINE:

3.1 Manshifts worked in 1988 (Break-up month-wise)

JAN.	APRIL	JULY	OCT.
FEB.	MAY	AUG.	NOV.
MARCH	JUNE	SEP.	DEC.

3.2 Manshifts worked during
1987
1986

3.3 Production (in tonnes) and removal of of overburden (in cubic metres) in 1988

Total Production — Overburden removed
From Belowground — From Opencast — From fully mech. faces where HEMM are used or/ deep hole blasting done — From manual faces
From fully mechanised faces where HEMM are used/ or Deep Hole Blasting done — From manual face

4.0 * DETAILS OF ACCIDENTS WHICH OCCURRED DURING 1.1.1986-31.12.88. FURNISH DETAILS ACCIDENT-WISE (ONLY MINING STATISTICAL TO BE GIVEN).

4.1 Fatal Accidents (1.1.1986 to 31.12.1988)

Sl. No.	Date of Accident	No. of persons		REMARKS
		Killed	Seriously Injured	

4.2 Serious Accidents (1.1.1986 to 31.12.1988)

Sl. No.	Date of Accident	Number of persons seriously injured *	Nature of Injury (Fracture, amputation etc.)

5.0 DETAILS OF ENCLOSED CROSSED POSTAL ORDERS:

Postal Orders must be made payable to Asstt. Administrative officer/D.D.O. D.G.M.S. at Dhanbad Post Office.

Number of Postal Order	Value	Date of Issue	Name of Issuing Post Office together with PIN CODE

6.0 Certified that
1) Information furnished above is correct to the best of my knowledge and belief.
2) Details furnished above have been scrutinised and approved by the Pit Safety Committee/Committee assigned for the purpose by the management which has a workmen's representative.
3) Owner, Agent or Manager of the mine has not been convicted for breach of any of the statutory safety provisions in connection with this mine during 1988.

Signature of Workmen's representative who scrutinised ..... Signature of Manager .....
Date ..... Date .....
Name ..... (In block letters) Name ..... (In block letters)
Seal ..... Seal .....

* Definition of serious injury should conform to the definition as per provisions of the Mines Act, 1952 as amended on 31.5.84.

GENERAL INSTRUCTIONS

(A) DEFINITIONS ADOPTED

1. A mine is treated as Primarily belowground, if the output from belowground is 50% or more of the total output in 1988. Otherwise it is primarily opencast.
2. A mine is treated primarily mechanised opencast, if it is primarily opencast AND either output or quantity of overburden removed from the mechanised faces using heavy earth moving machinery/with deep hole blasting is 50% or more of the corresponding total output/removal of overburden from all opencast workings during 1988.
3. Other mines excluding oil mines are treated as manual opencast mines.
4. Coal Mines having working depth of 300 metres or more, or satisfying any two of the following conditions:-
(i) to have at least one longwall face;
(ii) to have mechanised development/depillaring workings;
(iii) working degree III gassy seam, are treated as Belowground Coal Mines with Difficult Mining Conditions.

(B) GROUPING OF MINES AND THEIR CODE NUMBERS:

Type of Mine	Code Number	Type of Mine	Code Number
Coal Mines- belowground with difficult mining conditions	1	Metal Mines-mechanised opencast	4
		Metal Mines-Manual opencast	5
Coal Mines- belowground-others	2	Metal Mines-belowground	6
Coal Mines- Opencast	3	Oil Mines-	7

Mines are suitably further sub-grouped based on the total number of mandays worked in 1988.

(C) DETAILS OF SCHEMES:

Type of Scheme
Longest Accident free period in terms of mandays worked during the period 1988.
Lowest Injury Frequency Rate during the three year period 1986 to 1988.
Largest percentage reduction in Injury Frequency Rate in 1988 over 1986 to 1987.
Mines recording 'nil' fatal accidents AND 'nil' serious accidents during 1.1.1986 to 31.12.1988 are DEBARRED from competing in the scheme 'REDUCTION IN INJURY FREQUENCY RATE'

(D) WORD 'SERIOUS INJURY' IN THE APPLICATION FORM CONFORMS TO THE DEFINITION ADOPTED IN THE MINES ACT,1952 AS AMENDED ON 31.5.1984 WHICH IS GIVEN BELOW:

Any injury which involves or in all probability will involve the permanent loss of any part or section of a body or the use of any part or section of a body, or the permanent loss of or injury to the sight or hearing or any permanent physical in capacity or the fracture of any bone or one or more joints or bones of any phalanges of hand or foot.

(E) METHOD OF COMPILATION OF INJURY FREQUENCY RATE:

If x be the number of persons killed, y the number of persons seriously injured and M the total number of manshifts worked during any particular year, the Injury Frequency Rate is calculated by the formula:-

$$\frac{10x + y}{M} \times 100{,}000$$

davp 88/911

డైలీ సీరియల్ 58

కాలుతున్న పూలతోటి

సాతవాహన

పైసల కోసం పెళ్ళి మీద పెళ్ళి!

బాలానగర్, మే 9

కట్నం కోసం, అత్తా, ఆడబడుచులు, భర్త పెట్టే బాధలు భరించలేక ఓపిక నశించి ఇందరిలా ఆత్మహత్యకు పాల్పడక, మనెం దలో అభాగినుల్లా హత్యకు గురికాక పరిస్థితు లను ధైర్యంగా ఎదిరించి భర్తా, ఆడబడుచుల బండారం పోలీసు స్టేషన్‌లో బట్టబయలు చేసి వారిని కటా కటాలు పాలు చేసిన గృహిణి పుదంతం 'స్పాట్ న్యూస్' దృష్టికి వచ్చింది.

మెదక్ జిల్లా పటన్‌చేరు మండల పరిధిలోని పింగవురం గ్రామానికి చెందిన లక్ష్మికి రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మునిసిపల్ పట్టణంలో నివసించే యు.సంజీవరెడ్డితో 1983 వ సంవత్సరం మే 18 వ పెళ్లయింది. అల్లుడు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్.ఎం.టి.లో పని చేస్తున్నాడు కాబట్టి అందుకు తగ్గట్టుగా కట్న కానుకలు సమర్పించాలనే వుద్దేశంతో 50 వేల రూపాయలు నగదుకట్నం తదితర కానుకలతో ఘనంగా పెళ్లి జరిపించారు. పెళ్లయ్యాక తొలిరాత్రి మూడెళ్లు సుఖంగా సాగిన వారి కాపురంలో ఆ తరువాత మెల్లగా కలతలు మొదలయ్యాయి. తాను తెచ్చిన కట్నం డబ్బు చాలా లేదంటూ మరింత మొత్తం తనకు రమ్మంటూ తన భర్త తనను వేధించడం మొదలుపెట్టాడని, అయితే తన పుట్టింటి ఆర్థిక పరిస్థితి తెలిసిన తాను ఇక నారు ఏమీ చేయలేదని లక్ష్మి వివరించింది. కానీ రామేశ్వరం వెళ్లినా శనేశ్వరం వదల్లేదన్నట్టు పుట్టింటికి వెళ్లినా వదలకుండా తన ఆడబడుచులు అక్కడిక్కడికి వచ్చి తనను, తన తల్లిని కూడా కొట్టి దుర్భాషలాడి వెళ్లారని ఆమె తెలిపింది.

ఇదిలా వుండగా డెబ్బయ్యో పుట్టింటికి వెళ్లిపోవడంతో ఇక అడ్డంకి తొలగిపోయిందని భావించుకున్న ఘనుడు సంజీవరెడ్డి మళ్లీ పెళ్లి ప్రయత్నాలు ప్రారంభించాడు. తనచారి కరుణాకర్ రెడ్డి అనే తన్నుడు పేరుతో తనకు యింతవరకు పెళ్లి కాలేదంటు మెదక్ జిల్లా నాగులపల్లి గ్రామానికి చెందిన నికల్‌రెడ్డి కుమార్తె కవితపై పెళ్లి నం ఏసిరాడు. వారి మాటలు నిజమేనని నమ్మిన నికల్‌రెడ్డి ఏప్రిల్ 22 న తన కుమార్తె పెళ్లికి ముహూర్తం నిర్ణయించడమే గాక కట్నం డబ్బు అడ్వాన్సుగా వెల్లించివట్టు కూడా తెలిసింది. కానీ తాళిలోగా తనకు అల్లుడు కాబోతున్న కరుణాకర్‌రెడ్డి అసలు పేరు యు.సంజీవరెడ్డి అని, ఆతడికి ముందే తమ గ్రామానికి చెందినవాళ్లే వున్న అట్టి అనే అమ్మాయితో వివాహమైందనే విషయం తెలుసుకున్న నికల్‌రెడ్డి వారికి దేహశుద్ధి చేసి అదే ముహూర్తానికి తన కూతురి వివాహం మరో వ్యక్తితో జరిపించివట్టు తెలిసింది.

అయితే దేహశుద్ధి అయినా బుద్ధి శుద్ధి కాని ఈ ఘనుడు మేము మాత్రం తక్కువ తిన్నామా అంటూ అదే ముహూర్తానికి (22.4.88) పటన్‌చేరు మండలంలోని పాల గ్రామానికి చెందిన నీలమ్మ అనే మైనారిటీ తీరని 16 ఏళ్ల అమ్మాయితో సంజీవరెడ్డికి వివాహం జరపడమే గాక 35 వేల రూపాయల కట్నం డిమాండ్ చేసి తమ వరకట్న దాహం తీర్చుకున్నట్టు తెలిసింది. తన అత్త, యిద్దరు ఆడపడుచులు దగ్గరుండి ఈ రెండవ వివాహం జరిపినట్టు లక్ష్మి తన ఫిర్యాదులో పేర్కొంది.

ఆ ఏడాది మేరకు రంగంలోకి దిగిన పోలీసులు మరో లక్షణమైన సంఘటనను వెలికి తీశారు. ప్రస్తుతం రెండు పెళ్లాలే చేసుకున్నాడని భావించుకుంటున్న సంజీవ రెడ్డికి ఈ రెండు పెళ్లిళ్లు కాకముందే దాదాపు ఎనిమిదేళ్ల క్రితం మరో పెళ్లయిందన్న విషయం బైట పడింది. వారు మరికొన్ని డొంక కదిలించేసరికి ఆ పెళ్లి వివరాలు కూడా బైటపడ్డాయి.

ప్రస్తుతం యిద్దరితో మోనగింపు పెళ్లాడాడనుకుంటున్న సంజీవరెడ్డి 1980 ఏప్రిల్ 24 వ మంగళవారం ఏనాడు శ్రీ వెంకటేష్ రెడ్డి కుమార్తె ప్రేమవతి అనే అమ్మాయిని పెళ్లి చేసుకొని ఆమెతో కూడా రెండేళ్లు కలిసి కాపురం చేసి ఆమె కట్నం డబ్బు, నగలు, స్థలం కాస్తా కాజేసి ఆమెను కూడా తన లక్కలు, తల్లితో కలిసి కొట్టి పుట్టింటికి తరిమేసినట్టు తెలిసింది. ప్రేమవతి ఆ తరువాత కోర్టులో భరణం కోరుతూ దావా వేయగా కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆ కేసు కొట్టి వేశారు. ఈ విషయం గురించి మరిన్ని వివరాలు కోసం ప్రేమవతి కలవగా సంజీవరెడ్డితో తనకు ఎనిమిదేళ్ల క్రితం వివాహం అయిన విషయం వాస్తవమేనని, ఆ తరువాత వారి వేధింపులు భరించలేక తాను వచ్చేసినట్టు ఆమె తెలిపింది. అయితే తాను యింతవరకు విడాకులు తీసుకోలేదని ఆమె అంగీకరించింది.

భారత శిక్షాస్మృతి లోని 494 వ సెక్షన్ ప్రకారం ఒక భార్య బ్రతికి వుండగా ఆమెకు విడాకులివ్వకుండా మరో పెళ్లి చేసుకోవడం నేరం. అయితే సంజీవరెడ్డి మాత్రం ఎవరికీ విడాకులివ్వకుండా ఒకరికి తెలియకుండా మరొకరితో మొత్తం మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడు. ఇప్పటికైనా ఈ విషయం బైటపడ కుంటే యింకా ఎన్ని పెళ్లిళ్లు చేసుకునేవాడో నంటూ లక్ష్మితో సహా పలువురు విమర్శిస్తున్నారు.

ఇదిలావుండగా ఈ నిత్య పెళ్లికొడుకు కోసం నాలుగు రోజులుగా పోలీసులు గాలిస్తుండగా పరారీలో వున్నాడని తెలిసింది. అదే నిత్య పెళ్లికొడుక్కు ప్రతి పెళ్లి దగ్గరుండి జరిపించడమే గాక వచ్చిన వాళ్లను వేరించి సంజీ మరో పెళ్లికి హారాం మగడం చేస్తున్న ఆడపడుచులు కమలమ్మ, అనసూయ, వారి తల్లి రాజమ్మలను మాత్రం ప్రస్తుతానికి కోర్టుకు హాజరు పరిచినట్టు పోలీసులు తెలిపారు.

డీసీపీలు ఎస్.బి. శ్రీ మొహియుద్దీన్ ఈ అవక్షికరమైన కేసును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

ఎ. లక్ష్మి

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు — త్రివేణి నట్‌పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మచిలీపట్నం.

ఆశయం

"అయమ్మా!" మరోసారి గర్జించాడా వృద్ధుడు. సుధీష్ణ... సుధీష్ణ నా సుధీష్ణ కళ్ళల్లో వారలోంచి బయటకొచ్చిన కరవాలం లాంటిది. ప్రళయతాండవ వేళ పరమశివుడి నోట్లోంచి ఉద్భవించిన జ్వాల వంటిది. కళ్ళల్లో వారలోంచి బయటకు దూసుకొచ్చిన మహోగ్రం దుష్టసంహారం సాగించకుండా తిరిగి వెళ్లదు. మహాశివుడు నోట్లోంచి ఆవిర్భవించిన జ్వాల పాప దహనం చేయకుండా శాంతించదు. సుధీష్ణ మామూలు స్త్రీకాదు ఆయమ్మా! నా సుధీష్ణ కారణజన్మురాలు. కలియుగ దేవత నా సుధీష్ణ. అందుకే ఆయమ్మా! మరోసారి సుధీష్ణ గురించి అలాంటి మాట అనకు. ఎవరైనా అన్నా వినకు. నా సుధీష్ణ జీవించే వుంది. నా సుధీష్ణ తప్పకుండా వస్తుంది. వచ్చితీరుతుంది. ఇదిగో విను నా హృదయఘోష విను... ఆయమ్మా!"

ఆ వృద్ధుడి కళ్ల ఆశతో, ప్రతీకార జ్వాల నమ్మిళితమైన ఆకాంక్షతో దివ్యంగా మెరుస్తున్నాయి.

-------00-----

ఆ వయసులో ఎంతటి సహనం. ఎంతటి ఆవేశం. ఒకే ఒక ఆశను, ఒకే ఒక ఆశయాన్ని ఆధారం చేసుకుని ఇరవై ఏళ్ళుగా ఒక యోగిలాగా జీవిస్తున్నాడా వృద్ధుడు. నిజానికి అతడి జీవితం ఒక జీవితం కాదు. అదొక ఘోరతపస్సు.

ఆ వృద్ధుడి వైపే చూస్తూ మౌనంగా ఆలోచిస్తున్నాడు శక్తిసామంత్. ఆ వృద్ధుడిని గురించి తలుచుకుంటే అతడి శరీరం జలదరిస్తుంది. అదే ఆ వృద్ధుడి వ్యక్తిత్వంలో వున్న ఔన్నత్యం.

"బాబుగారూ... మీ ఆశ నెరవేరి సుధీష్ణ తిరిగి వచ్చినా ప్రియదర్శిని ఆ రావణాసురుడి మీదకు సంధించవదేమో...?! ఆమె కూడా యశోదలాగే ఆలోచిస్తుందేమో...?!"

"లేదు ఆయమ్మా.. అలా జరగదు. ఆరోజు సుధీష్ణ ఏమందో నాకంటే నీకూ, యశోదకే బాగా తెలుసు. ఆ గజేంద్రభూపతి వంశం మొత్తం సర్వనాశనం అవకుంటే ఈ భూమికి విముక్తి లభించదు. వాడు... వాడు... ఆ కిరాతకుడు... ఆ రక్తపిశాచి... ఆ మహా సైతాన్ ఎంత మందిని సజీవ సమాధి చేశాడో... వాడు... వాడు... ఒరేయ్... గజేంద్రభూపతీ... నువ్వు చంపావు అనుకుని మురిసిపోతున్న పసికందు, నిన్ను సంహరించే ఏకైక మహాశక్తి జీవించే వుందిరా. నీవైపే రాబోతుందిరా... కాచుకోరా... కర్కోటకుడా.... నీతలను వేయి వక్కలు చేసి, నీ శరీరాన్ని శతసహస్ర ఖండాలు తెగనరికి కాకులకు గద్దలకూ వేయటానికి వస్తుందిరా మహాశక్తి... వస్తోంది..."

గజేంద్రభూపతి గుర్తుకురాగానే ఉన్మాదుడులా మారిపోయాడు ఆ వృద్ధుడు. ఆ సమయంలో అతణ్ణి చూస్తే శివతాండవం చేసే శివుడు సైతం భయపడిపోతాడు.

"బాబుగారూ....."

చాలా అదియంగా పిలిచింది ఆయమ్మ.

తరువాత ఏం మాట్లాడాలో ఆమెకు తోచక మౌనంగా వుండిపోయింది.

ఏదో భయానక ఘోష, ఏదో భయంకర పదఘట్టన ఆమెకు వినిపిస్తోంది. భూమి చేగులు లుంగలు చుట్టుకుని రోదిస్తున్న దృశ్యం ఆమెకు కనిపిస్తోంది.

ఒక ప్రళయం రాబోతుందని ఆమెకు తెలుస్తోంది. ఆ ప్రళయం ఏదో ఒకరోజు వస్తుందని కూడా ఆమెకు తెలుసు. దాన్నెవరూ ఆపలేరు అని కూడా ఆమెకు తెలుసు. కానీ ఆ ప్రళయంలో ప్రియదర్శిని లీనమైపోతే.....?!

ఆ ఆలోచన రావటంతోనే మళ్ళీ గజగజలాడిపోసాగింది ఆయమ్మ. ఎందుకంటే గజేంద్రభూపతితోపాటు ప్రియదర్శిని కూడా నాశనమైతే యశోద చేసిన త్యాగానికి ఏ అర్థమూ వుండదు. రానున్న ప్రళయానికి ఏ అర్థమూ మిగలదు.

ధర్మాధర్మాల దహనకాండ తరువాత ఏర్పడే భస్మరాసుల్లోంచి నవయుగ ప్రభాత మణిదీపం బయటపడకుంటే ఆ పోరాట పత్రాలమీద స్మశానం తుడిచేస్తాలు చేస్తుంది.

కానీ... కానీ... అలా జరగకూడదు!

హే! భగవాన్ అలా జరగనివ్వకు!

ప్రియదర్శినిని కలకాలం కాపాడు!!

మనసులోనే మొక్కుతుంది ఆయమ్మ. ఆ వృద్ధుడు మాత్రం ఇంకా అగ్ని సమానంగా దగ్ధమవుతూనే వున్నాడు. అతణ్ణి చూస్తుంటే శక్తిసామంతకు ఎక్కడలేని ఉత్తేజం కలగసాగింది.

"మీ ఆశయం నెరవేరుతుంది బాబా" దృఢస్వరంతో అన్నాడు శక్తిసామంత్.

ఆ వృద్ధుడు ఒక్కసారే శక్తిసామంత్ ముఖంలోకి చూశాడు. అతడి కళ్ళు మళ్ళీ ఆశతో మెరుస్తున్నాయి.

"అవును బాబా... మీ ఆశ, మీ ఆశయం రెండూ నెరవేరతాయి. మీ ఆశయం కోసమే నా జీవితాన్ని నేను అంకితం చేశాను. ఇప్పుడు మరోసారి పునరంకితమవుతున్నాను. ప్రియదర్శిని జ్వాలగా మారటానికి దాదాపు సిద్ధంగా వుంది. ఆఖరి మజిలీకి చేరుకోవటానికి ఇంకా రెండు, మూడు అడుగులు మాత్రమే మిగిలివున్నాయి. అందుకు నావంతు ప్రయత్నం నేను చేశాను. చంద్రకళ కూడా తన తోడ్పాటును అమితంగా అందించింది" శక్తిసామంత్ నెమ్మదిగా చెబుతున్నాడు.

"ఆగు! ఒక్క నిముషం ఆగు!" వృద్ధుడు సామంత్‌ను ఆపుతూ దగ్గరగా వచ్చాడు. ప్రియదర్శిని గురించి నీకు ముందే తెలుసునని నువ్వు ఆమెతో చెప్పలేదు కదా? సామంత్ కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగాడా వృద్ధుడు.

"లేదు... బాబా.. నేను ఆ పని మాత్రం చేయలేదు. నేను కేవలం ఒక అపరిచిత వ్యక్తిలాగే వున్నాను."

"మంచిపని చేశావు."

హఠాత్తుగా వృద్ధుడి ముఖం ప్రసన్నంగా మారిపోయింది."

"సమయం చూసి ప్రియదర్శినికి అంతా నేను వివరిస్తాను. కానీ దానికి ముందు ఒక్కసారి గజేంద్రభూపతితో మాట్లాడాలి."

అతడామాట అనగానే అదిరి పడ్డాడు సామంత్.

"ఏమిటి బాబా మీరంటున్నది? మీరు ఆ గజేంద్రభూపతి ముందుకు వెళ్తారా?"

(ఇంకా వుంది)





త్రివేణి నట్‌పౌడర్‌మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
ఫోర్ట్‌రోడ్, మచిలీపట్నం-521001.
Ph: 3458
P.B.No.59

విశ్వదర్శనం

థెర్మల్ ప్రాసెసింగ్ పద్ధతులపై హాంగ్‌కాంగ్‌లో అధునాతనప్రదర్శన

ప్రవర్ధమాన ఆసియా పసిఫిక్ ప్రాంత దేశాలలో థెర్మల్ ప్రాసెసింగ్ పరిశ్రమల అవసరాల నిమిత్తం 'పర్సేన్ ఆసియా 89' పేర ఓ బార్ ప్రదర్శన ఏర్పాటవుతోంది.

ఈ ఏడాది సెప్టెంబరు 12 నుండి 14 వరకు హాంగ్‌కాంగ్‌లో జరిగే ఈ ప్రదర్శన ఇండస్ట్రియల్ హీట్ టెక్నాలజీకి ప్రాధాన్యతలో ఈ రంగంలో సాధించబడిన ప్రగతిని వెల్లడిస్తుంది. ఫర్నేసులు, బిల్లెట్లు, ఓవెన్‌లు, రిప్రాక్టరీలు, ఇన్సులేషను- ఉష్ణపరికరాలు వంటి వాటితో సహా వివిధ రకాల పరికరాలు యిందులో ప్రదర్శిస్తారు.

ఎక్జిబిషన్‌లో భాగంగా థెర్మల్ ప్రాసెస్ ఎక్విప్‌మెంటు అందుకు సంబంధించిన సాంకేతిక విధానాలతో ఇటీవల కాలంలో వచ్చిన అభివృద్ధి, అనుభవాలపై ఓ సదస్సుకూడా ఏర్పాటవుతున్నది.

రోజుకు మూడు సమావేశాలు చొప్పున మూడురోజులపాటు సమగ్ర కర్మాగారం, టెక్నిక్ నిర్వహణ ముఖ్యగు అంశాలపై చర్చలు జరుగుతాయి.

గర్భస్రావానికి మద్దతు

1973లో అమెరికా సుప్రీంకోర్టు గర్భస్రావాన్ని చట్టబద్ధం చేస్తూ ఇచ్చిన తీర్పునకు మద్దతుగా వాషింగ్టన్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనలో ప్రముఖ హాలీవుడ్ తారలతో సహా మూడులక్షలమంది పాల్గొన్నారు. ఇతర మహిళా కార్యకర్తలవలె నటి జేన్ ఫోండా, మహిళా విమోచనసంస్థ స్థాపకురాలు బెట్టీ ఫ్రిడాన్‌లు తమ కుమార్తెలతో సహా పాల్గొన్నారు. ప్రదర్శనలో వకాశాల విద్యార్థినులు, పౌరహక్కుల ఘంగాల కార్యకర్తలు, వయసుమళ్ళిన మహిళలు చర్చిని రాజ్యాన్ని వేరుచేయండి వంటి నినాదాలు ఉన్న అట్టలు పట్టుకొని నడిచారు.

ప్రదర్శన తిలకించిన పరిశీలకులు గర్భస్రావం విషయమై అమెరికాలో నిర్వహించిన ప్రదర్శనల్లో ఇదే పెద్దదని భావిస్తున్నారు. గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయడాన్ని సవాలుచేస్తూ సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేయడంతో ఈ ప్రదర్శనను నిర్వహించాల్సి వచ్చింది. మూడేళ్ళక్రితం గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయడాన్ని సమర్థిస్తూ, అందుకు మద్దతుగా నిర్వహించిన ప్రదర్శనలో 90,000 మంది పాల్గొన్నారు. కాగా జనవరిలో ఇందుకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో 67,000 మంది పాల్గొన్నారు.

ప్రపంచయుద్ధంనాటిబుల్లెట్లు

బెల్జియం పర్యటనకు వెళ్లిన బ్రిటన్ స్కూలు పిల్లలు మొదటి ప్రపంచయుద్ధానికి చెందిన రెండు తూటాలు, రెండు గ్రెనేడు ముక్కలతో తిరిగి వచ్చారట. వాటిని ఆ పిల్లలు యే ప్రెస్‌లో ఒక మ్యూజియం సమీపంలోని ఒక షాపునుంచి కొన్నారట. ఆ ఆయుధాలు పట్టుకుని 13, 14 వయస్సు గలిగిన ఇద్దరు కుర్రాళ్లు 550 మందితో ఒక ఫెర్రీపై ప్రయాణం చేశారు. ఆ కుర్రాళ్లనుంచి ఉపాధ్యాయుడు వాటిని తీసుకుని అధికారులకు అందజేశారు. తూటాలు ఒక్కొక్కటి 8 కిలోల బరువున్నాయట. తూటాలు ప్రయోగించబడ్డాయి.

తెలుగు వెలుగు వీరేశలింగం

శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ఈ వ్యాసం ప్రచురిస్తున్నాం-సం.

ఆయన యుగపురుషుడు, నవయుగ వైతాళికుడు. మానవత్వం, కరుణ జాలి, సౌభ్రాతృత్వం మూర్తీభవించిన మహోన్నత భావుడు. నవసమాజ నిర్మాణం, సాంఘికాభ్యుదయం, మానవ సేవకు మరో పేరు ఆయన. ఆయనే అమరజీవి కందుకూరి వీరేశలింగం పంతులు.

తిరోగమన పథంలో నడుస్తున్న సంఘాన్ని చూచి ఆయన తీవ్రఆవేదన చెందారు. సంఘం మూఢ నమ్మకాల పిడికిలిలో నలిగిపోతున్నది. అక్రమ, అధర్మ బాల్యవివాహాలు చెచ్చు పెరిగిపోతున్నాయి.అవిద్య, అజ్ఞాన ముసికి కూపంలో స్త్రీ జాతి కుమిలిపోతున్నది. స్త్రీలు రెండవ తరగతి పౌరుల కంటే హీనంగా, దాదాపు బానిసలుగా పరిగణించబడుతున్నారు. మానవులలోని తర, తమభేదాల దారి దోపిడి చర్రాలలో సంఘం చితికిపోతున్నది. ఆచారాలు, సంప్రదాయాల పేరుతో "అన్యాయం, అధర్మం" విలయతాండవం చేస్తున్నాయి. దుర్భర సాంఘిక చిత్రం శ్రీ వీరేశలింగం హృదియంలో విప్లవాగ్ని జ్వాలలను రగుల్కొల్పింది. లోపభూయిష్ట మైన సంఘంపై బహుముఖ పోరాటాన్ని జరుపవలసిన అగత్యాన్ని, ఆవశ్యకతను శ్రీ వీరేశలింగం గుర్తించారు.

బాల్యవివాహాలను ఖండించారాయన. విగ్రహారాధన, దయ్యాలు, భూతాలు, తదితర మూఢనమ్మకాలను దుయ్యబట్టారు. దేవదాసీల నాట్య బృందాల పద్ధతిని విమర్శించారు. అంటరానివారుగా పేర్కొనబడుతున్న వారికి న్యాయం చేకూరాలన్నారు. వైధవ్యం పొందిన స్త్రీలకు పునర్వివాహాలను ప్రోత్సహించారు.

స్త్రీ విద్యావ్యాప్తికి అవిరళకృషి చేసారు. అగ్రకులాధిక్యత పేరుతో సంఘంపై ఆధిపత్యం చలాయిస్తున్న వంచనపరులను రచ్చకీడ్చారు.

ప్రభుత్వంలోని లంచగొండితనాన్ని, సంఘంలో కరుడుగట్టిన అవినీతిని కుండా బ్రద్దలుకొట్టినట్లుగా బహిర్గతం చేశారు.

ఆయన బహుముఖ పోరాటం. ఈ యుద్ధంలో కత్తికంటే పదునైన "కలం"పై ఆధారపడ్డారాయన. మన మతపరమైన సాంఘిక పరిస్థితులను సంస్కరించనిదే, మనం రాజకీయ స్వాతంత్ర్య ఫలితాలను అనుభవించలేమని ఆయన దృఢవిశ్వాసం.

ధవళేశ్వరంలో ఉపాధ్యాయ వృత్తిలో వుండి, ఆర్థిక పరమైన కొరత వెదుర్కొంటున్నప్పటికీ, సాహసించి శ్రీ వీరేశలింగం "వివేకవర్ధని" అనే తెలుగు మాస పత్రికను ప్రారంభించారు. సంఘంలోని పరిస్థితులపై అక్షరాస్త్రాలు సంధించారు. తన నివాస గృహంలోనే "ప్రెస్" ఉండేది. ఆ భవనంలోనే అనాథశరణాలయం వుండేది.

రాజమండ్రి నుండి మద్రాస్ వెళ్లే ముందు తన సొంత డబ్బుతో రాజమండ్రిలో "టౌన్‌హాల్" నిర్మించారు. రాజమండ్రిలో అనాథశరణాలయాన్ని, "రేస్క్యూహోం"ను నిర్మించారు. దైవభక్తి కలిగిన ఆయన బెంగుళూరులో ఒక ప్రార్థనా మందిరాన్ని కట్టించారు.

మద్రాసు నుండి తిరిగి వచ్చిన తరువాత రాజమండ్రిలో ఒక నూతన బాలికా పాఠశాలను నెలకొల్పారు.

తన తదనంతరం ఈ సంఘసేవా కార్యకలాపాలు కొనసాగేందుకునాను, ఆయన 1906 డిసెంబర్ 12వ తేదీన "హితకారిణీ" సమాజాన్ని స్థాపించారు. నేటికీ ఈ సంస్థ రాజమండ్రిలో పనిచేస్తున్నది. తనకుతోడుగా ఆయన తెలుగు పత్రికలు, పుస్తకాలు ప్రచురించడానికి ఒక ముద్రణాలయం ఏర్పాటు చేశారు. తన సొంత ఇంటిని అమ్మి ఆ డబ్బుతో ఆ ముద్రణాలయం ఏర్పాటు చేశారు. ఆ ముద్రణాలయం ఆధారంగా "సత్యసంవర్ధిని" అనే పత్రికను ప్రారంభించారు. ఆ పత్రిక ఆయన మరణానంతరం కూడా కొనసాగింది. ఆ పత్రిక ఆయన ఆశయాలకు అద్దంపట్టేది. ఆ పత్రికలో ఆయన రచించిన నవలలు, నాటకాలు, వ్యాసాలు ప్రచురితమయ్యేవి. ఆ పత్రికలో ఆయన రచించిన నవలలు, నాటకాలు, వ్యాసాలు ప్రచురితమయ్యేవి. ఆ పత్రికలో ఆయన రచించిన నవలలు, నాటకాలు, వ్యాసాలు ప్రచురితమయ్యేవి.

ఆయన తెలుగు నవలకు పితామహుడు. ప్రథమ తెలుగు నాటక రచయిత తెలుగులో వ్యంగ్య రచనలకు ఆదిపురుషుడు.

ఆధునిక తెలుగు పత్రికా రచనకు ఆయన పితామహుడులాంటి వారు. తెలుగు ప్రపంచంలో జీవిత చరిత్రల రచనకు, స్వీయచరిత్ర రచనకు పునాదులు వేశారు. ఏసుక్రీస్తు, విక్టోరియా రాణి మొదలగు జీవిత చరిత్రలు వ్రాశారు. తన స్వీయ చరిత్రను వ్రాశారు.

స్త్రీల, బాలల ప్రపంచానికి ప్రథమ రచయితగా వన్నెకెక్కి, వారిని విజ్ఞాన పథంలో నడిపించా రాయన. స్త్రీల పత్రిక "సతీహితబోధి"ని నడిపారు. ఆధ్యాత్మిక చింతనా పత్రిక అయిన "సత్యసంవర్ధిని"నినడిపారు. న్యాపతి సుబ్బారావుగారితో కలిసి "చింతామణి" పత్రికను, ఆర్. వెంకటశివుడు గారితో కలిసి "తెలుగుజనన" పత్రికను ఎడిట్ చేశారు.

పదునాలుగు ప్రహసనాలు రచించారు. 46 హాస్య పూరిత సంభాషణా రచనలనుతెలుగు వారికి అందజేశారు. తాను నమ్మిన అభ్యుదయ సిద్ధాంతాలలో ఆయనకు అచంచల విశ్వాసం వుండేది. కార్యసాధనకు కావలసిన నిరుపమాన సాహసం ఆయనకు జన్మతఃలభించినట్టిది. ఆయన తలపెట్టిన సాంఘిక, మతపరమైన సంస్కరణలను సనాతన హిందువులు పరిహాసం చేశారు. ఆయనకు తాటాకులు కట్టాలని ప్రయత్నించారు. ఆయనకు తాటాకులు కట్టాలని ప్రయత్నించారు.ఆయనను హైందవ సంఘం నుండి వెలివేశారు. ఆయనను చంపించాలని సనాతనత్వం ప్రయత్నించింది. నిర్భయంగా, చెక్కుచెదరకుండా సుగుణసంపన్నమయిన విప్లవాత్మక పంథాను, అంతిమ శ్వాస వీడేవరకు అనుసరించారు శ్రీ వీరేశలింగం.

అన్నిటికంటే మహోన్నతమైన ఆయనకు-ఆయన అర్ధాంగి. శ్రీమతి రాజ్యలక్ష్మి ఉత్తమ ఇల్లాలు. ఆదర్శగృహిణి. త్యాగమయి. తన భర్త కష్టాలను పంచుకొని, ఆయనకు చేదోడువాదోడుగా, కొండంత అండగా వుండేవారామే.

ఆయన మహామనిషి, ఆదర్శవాది. క్రియాశీలి. త్యాగి. నిస్వార్థ ప్రజాసేవకుడు. సాహసి. దేశభక్తుడు. అచంచల కార్యదీక్షాపరుడు. ఆంధ్ర సహోదరులలో నిత్యం ప్రకాశించే ధ్రువతార.

రాజమండ్రిలో 1848 సంవత్సరం ఏప్రిల్ 16వ తేదీన శ్రీ కందుకూరి వీరేశలింగం జన్మించారు. 1919 సంవత్సరం మే 27-వ తేదీన మద్రాసులో, ఆయన తన స్వీయచరిత్ర వ్రాస్తున్న సమయంలో-1 ఈ సాంఘిక విప్లవ మూర్తి "కలం" ఆకస్మికంగా చేతినుండి జారిపోయింది. ఆయన తుదిశ్వాస విడిచారు. భారత ఆకాశం నుండి ఒక ఉజ్వలతార రాలిపోయింది.

మన్నం బాలకృష్ణరావు

విప్లవ భారతం

మత విద్వేషానికి బల్లెంపోటు

ఎన్నికల ప్రచారంలో ప్రజల మధ్య కుల, మత భావనలను ప్రచారం చేసి ప్రోత్సహించాడన్న కారణంగా ఓ శాసన సభ్యుని ఎన్నికను రద్దుచేసి చరిత్ర సృష్టించిన జస్టిస్ బరూచా నిరాడంబరుడు, నిగర్వి మాత్రమే కాక న్యాయం కోసం 'నిక్కచ్చి'గా నిలిచే మనిషి కూడా.

శివసేన టిక్కట్టు మీద, బాలఠాకర్సీ వంటి గట్టి పిండాన్నే ఎలక్షన్ ఏజంట్‌గా పెట్టుకొని మహారాష్ట్ర శాసనసభకు పోటీచేసి నెగ్గిన డాక్టర్ ప్రభు సభ్యత్వాన్ని ఒక్క కలం పోటుతో రద్దుచేస్తూ చారిత్రాత్మకమయిన తీర్పునిచ్చే సాహసం చేసిన ఈ న్యాయమూర్తి ఎవరూ అన్నది ఎందరెందరికో ఎదురైన ప్రశ్న. కారణం జస్టిస్ ఎస్. పి. బరూచా అంతగా తన మానాన తానుండే వ్యక్తి.

జస్టిస్ బరూచా 1977లో బొంబాయి హైకోర్టులో న్యాయమూర్తిగా నియామకం కావడానికి ముందు ఆ కోర్టులోనే న్యాయవాదిగా వుండేవారు. జడ్జీగా ఆయన బయటి ప్రపంచానికి అంతగా తెలియకపోయినా, ఆయన ఎంతగా ప్రచారానికి ఇష్టపడకపోయినా జస్టిస్ బరూచా ఇచ్చే తీర్పులు ఆయన్ను తరచు పత్రికల పాఠకులకు పరిచయం చేస్తూనే వున్నాయి.

'జస్టిస్ బరూచా ఇంటికెవ్వడూ ఫైల్స్, పిటిషన్లు పట్టించుకెళ్లరు. ఇంటిదగ్గర ఆయన పిటీషన్లు చదవరు. కోర్టులో పిటిషన్ చేతికి తీసుకుని చూసిన మూడే మూడు నిమిషాల్లో ఆయన ఓ అభిప్రాయానికి వచ్చేయగలరు' అని తోటి జడ్జీలు ఆయన గురించి అంటూంటారు. ఆయన మేధా సంపత్తి, వైశిష్ట్యం అంతటిది!

"శ్రీ ధాకరే ఉపన్యాసాలు నేను పదే పదే చదివాను. ఈ ఇద్దరి ప్రసంగాల కేసెట్లు పదేపదే వేసుకు విన్నాను. ఆ ప్రసంగాలను సదుద్దేశంతోను, సాధ్యమైనంత వాస్తవిక దృష్టితోను హేతుబద్ధంగాను చూశాను. ఆ సమయంలో అలముకొని వున్న సామాజిక వాతావరణాన్ని కూడా దృష్టిలో వుంచుకునే చూశాను. అయినా... ఈ ఎన్నికను నేను అనర్హంగా ప్రకటిస్తున్నాను" జస్టిస్ బరూచా 120 పేజీల్లో తేల్చిన సారాంశమిది.

అందుకే ఎంత మెత్తగా మృదుభాషణతో కనిపించినా జస్టిస్ బరూచా వ్యక్తిత్వం, అవగాహన మేరునగధీరం అని చెప్పాలి.

మంచిమాట

* అసాధ్యమనేది మూర్ఖుల నిఘంటువులో మాత్రమే కానవచ్చే పదం.
- నెపోలియన్

ఒరులేయవి యొనరించిన నపరాధ మధ్యయము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

రిజర్వేషన్లే శరణ్యమా?

స్వతంత్ర భారతావని పాలకులు నాలుగున్నర దశాబ్దాలుగా కింది వర్గాల ప్రజల దారిద్ర్యంతో లాభసాటి రాజకీయ వ్యాపారం చేసుకొంటున్నారు. దరిద్రుల వోట్లతో ఢిల్లీ దర్బారులో సీట్లు గెలుచుకొంటున్నారు. అధికార అందలాలు ఎక్కి ఊరేగుతున్నారు. కాని హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల తదితర- శతాబ్దాల తరబడిగా దోపిడీకి, సాంఘిక దురన్యాయానికి గురైన శాపగ్రస్తుల స్థితిగతులలో మాత్రం చెప్పకోదగిన అభివృద్ధి కనుపించడం లేదు.

ఈ వర్గాలకు చెందిన పీడిత, తాడిత జన బాహుళ్యం ఎప్పటి మాదిరిగానే ఆకాశం కప్పు కింద ఆకలి కడుపులతో అల్లల్లాడిపోతున్నారు. వారి దారిద్ర్యం ఏ కొంచెమైనా తరగకపోగా, ఏరోజుకారోజు తన కరాళ దంష్ట్రలను వదునుపెట్టుకొంటూ తీవ్ర రూపం ధరిస్తూ ఉంది. తరచి చూస్తే పాలకులు కోరుకుంటున్నది కూడా ఇదేనేమో అనిపిస్తున్నది. కింది వర్గాల ప్రజల దారిద్ర్యం తమను నిరంతరం రాజకీయ అధికార శిఖరాగ్రం మీద కూచోబెట్టే వరప్రసాదంగా వారు భావిస్తూ ఉండవచ్చు. కింది తరగతుల ప్రజల వెనుకబడినతనం తాము కోరిన కోర్కెలు ప్రసాదించే కామధేనువు వంటిదని వారు పరిగణిస్తూ ఉండవచ్చు. అందుకే దానిని వారు అల్లారుముద్దుగా పెంచి పోషించుకొంటూ వస్తున్నారు. కింది వర్గాల ప్రజల పేదరికాన్ని, వెనుకబడినతనాన్ని కూకటి వ్రేళ్లతో పెకలించివేసే ఆలోచనను దరికి రానీయకుండా చిట్కా చర్యలతో, తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగించే పైపూతల వ్యర్థ చికిత్సలతో కాలం గడిపివేస్తున్నారు. తమ వబ్బాలు గడువుకొంటున్నారు. దారిద్ర్యమూ వెరగాలి. దారిద్ర్య నివారణ కృషి కూడా వద్దిల్లాలి- అప్పుడే తమ ప్రయోజనాలు నెరవేరుతాయి. అధికార పీఠాలు పదిలంగా ఉంటాయి. ఇదే మన పాలకుల వ్యూహమని రూఢి అవుతున్నది.

హరిజన, గిరిజన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్ సౌకర్యాన్ని 1990 తర్వాత కూడా కొనసాగించుతామని ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ శుక్రవారంనాడు లక్నోలో చేసిన ప్రకటన ఆయా వర్గాల ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించి ఉంటుంది.

1990నాటికి దేశ ఆధిపత్యం పీఠం మీద ఏ పార్టీ ఉంటుందో అప్పటికి ఎవరు దేశానికి ఏలికలౌతారో ఇప్పుడే చెప్పజాలము. ఎందుకంటే వచ్చే జనవరిలోగా సార్వత్రిక ఎన్నికలు జరగవలసి ఉంది. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీయే మళ్లీ నెగ్గుతుందో లేదా మరేదైనా రాజకీయ శక్తి అధికారంలోకి వస్తుందో తెలియదు. అనాటి మాట ఇప్పుడే చెప్పడంలోని అంతర్యం ఆయా వర్గాల ప్రజల వోట్లను పదిలపరుచుకోవడం కోసం చేసిన ప్రయత్నమేనని వేరుగా చెప్పనక్కరలేదు. శ్రీ రాజీవ్‌గాంధీ ముందు మాపును ఈ విధంగానే అర్థం చేసుకోవలసి ఉంది.

ఇప్పటికే నాలుగు దశాబ్దాలకు పైగా రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. రిజర్వేషన్లు అమలు అవుతున్న తీరు మీద రిజర్వేషన్ల మౌలిక స్వరూపం మీద భిన్నాభిప్రాయాలున్నాయి. వెక్కు చోట్ల రిజర్వేషన్లు ఆందోళనలకు హేతువులయ్యాయి. అసలు రిజర్వేషన్ల వల్ల నేలబారు, నిరువేద హరిజన గిరిజనులకు కలిగిన మేలు ఏమీ లేదన్నది నున్నట్టం. ఎందుకంటే రిజర్వేషన్ సౌకర్యం పొందాలంటే కనీసం 10వ తరగతి వరకు చదివి పాస్ కావాలి కదా! తల్లి పేగు తెంచుకొని భూమి మీద పడీ పడటంతోనే మూగ జీవాల తోక పట్టుకొని పొలంగట్ల వైపు అడుగులు వేయడం తప్ప గత్యంతరం లేని కటిక దరిద్రులైన హరిజన గిరిజన కుటుంబాలలోని పిల్లలకు ఈ రిజర్వేషనులు ఎంత వరకు ఉపయోగపడుతున్నాయి? రిజర్వేషన్ల సౌకర్యం పొంది ఉన్నతమైన కొలువు సంపాదించుకొన్న వారు సమాజ శ్రేణులలోని పై మెట్టు అందుకొన్న వారూ తాము పుట్టి, పెరిగి వచ్చిన మారుమూల గ్రామాలలోని, సూర్యుడు కూడా చొరని చీకటి గుయ్యారాల వంటి తమ వేటలలోని ఇంకా దారిద్ర్యంలో కూరుకుపోయి ఉన్న తమ సోదరులకు ఏమి చేస్తున్నట్లు? అసలు, సమాజం అట్టడుగు పొరలలోని కూలి నాలి హరిజన, గిరిజనులను కేలందించి పైకి తీసుకురావడానికి ఈ రిజర్వేషన్లు ఎంత మాత్రం ఉపయోగపడేవి కాదనే సంగతి తెలియదా? గ్రామీణ సమాజంలో సంవద పునః పంపిణీ జరగనంత వరకు సిరులు, సౌభాగ్యాలు కొద్ది మంది గుప్పిట్లో కేంద్రీకృతమై ఉన్న పరిస్థితి తొలగనంత వరకు అట్టడుగున ఉన్న హరిజనుడు, గిరిజనుడు బాగుపడే ప్రసక్తే లేదనే సంగతి ఇన్ని దశాబ్దాలుగా ఈ రిజర్వేషన్లు అమలు అవుతున్నప్పటికీ వారి పరిస్థితి మాత్రం మారలేదనే కఠోర వాస్తవం నుంచి స్పష్టపడడం లేదా? గ్రామీణ భారతంలో సంవద పునః పంపిణీకి తొలిమెట్టువంటి భూసంస్కరణలను తుంగలో తొక్కిన ఈ పాలకులే ఆ బడుగు జీవులకు బద్ధ శత్రువులు కాదా? ఇంత సుదీర్ఘ కాలంగా అమలులో ఉన్న రిజర్వేషన్లపై కూలంకష మైన పునఃపరిశీలన జరిపి హరిజనులు, గిరిజనులలోని మెజారిటీ ప్రజానీకం జీవితాలలో వెలుగు రేఖలు ప్రసరించడంలో అవి విఫలమైన కారణాన్ని తెలుసుకొని అధిక సంఖ్యాకులైన హరిజన, గిరిజనులకు మేలు కలిగించే రీతిలో ప్రత్యామ్నాయ పంథాను అన్వేషించడం తక్షణ బాధ్యత కాదా? రిజర్వేషన్ల వల్ల బాగు పడిన హరిజన గిరిజన వర్గాలలోని పై అంతస్థుల్లో ఉన్న కొద్ది మందికి ఈ వాదన రుచించకపోవచ్చు. కాని, రిజర్వేషన్లు హరిజన, గిరిజన ప్రజానీకంలోని బహుళ సంఖ్యాకులకు మేలు చేయకపోగా సమాజంలో వివిధ కులాల ప్రజల మధ్య అవాంఛనీయమైన ద్వేషాన్ని, అసహ్యతను పెంచాయన్నది మాత్రం వాస్తవం. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని రిజర్వేషన్లపై శాస్త్రీయమైన పరిశీలన జరిపి విజ్ఞతాయుతమైన నిర్ణయం తీసుకోవలసి ఉంది. అంతేగాని, ఎన్నికలను, వోట్లను దృష్టిలో ఉంచుకొని ఇటువంటి కీలకమైన జన ప్రాధాన్యమైన సమస్యలపై రాజకీయ లాభాపేక్షతో ప్రకటనలు చేయడం మంచిది కాదు.

ఒక చిరునవ్వు వ్యథ ఒక కన్నీటిబొట్టు కథ

విశ్వానికి దూరంగా ఎక్కడో ఓ ఒంటరి సీటు అంచుపై నువ్వు కూచుని ఉంటావు. నీ ముందు ఒక విచిత్ర మాంత్రికుడు ప్రత్యక్షమవుతాడు. నీ స్వంతం అనుకున్న నీ కన్నీటి సముద్రాలను కెలుకుతాడు. నీవే అనుకున్న నీ ఆనంద శిఖరాలపై అటూ ఇటూ పరిగెత్తుతాడు. నీవి మాత్రమే అనుకున్న ఉద్వేగాలను, ఉద్రేకాలను, ఆవేశానుభూతులను స్పృశిస్తాడు. దృశ్యంతో, భావభాషలతో, ధ్వనితో నీ హృదయాన్ని మీటుతాడు. అంతా రెప్పపాటులో జరిగిపోతుంది. నువ్వోక్షణం ఏడుస్తావు. ఓ క్షణం నవ్వుతావు. లోలోతుల్నించీ కదలిపోతావు. కరిగిపోతావు. కల్మషరహిత హృదయంతో నీ ముఖ కవళికలు వింతరూపం దాలుస్తాయి. ఆ రెప్పపాటు విద్వంసానికి కారణమైన ఆ విచిత్ర మాంత్రికుడు ఏమీ ఎరగనట్లు అమాయకంగా

అదృశ్యమైపోతాడు. ఇక ఆ తర్వాత అతనుండడు, ఉండేది అతని సృష్టే. అటువంటి అద్భుత సృష్టికర్త చార్లీచాప్లిన్. మనముందే రోడ్డుమీద నడుచుకుంటూవెళ్ళే సాదాసీదా మనిషి చాప్లిన్. నీ అడుగులో అడుగు వేస్తూనే, నీ భుజమ్మీద తన ఓదార్పును చాచి, నీ కళ్ళలో జన విషాదాన్ని పలికించి, తన దారమ్మట నిను నడిపించుకుపోయే అవిశ్రాంత బాటసారి చాప్లిన్.

లూజు ప్యాంటు, పెద్ద బూట్లు, డెర్బీటోపీ, చిన్న మీసం, వంకర టింకర నడకతో ముగ్ధుల్నిచేసే మూగనటనతో సెల్యులాయిడ్‌ను జగజ్జేయమానం చేసిన అత్యున్నత కళాకారుడు చాప్లిన్. ఆయన సినీ జీవితమంతా ఒక ప్రయోగమే. కరుణను, హాస్యాన్ని, విషాదాన్ని ఏకకాలంలో మిళితం చేసి, అతి నిశ్శబ్దంగా ప్రేక్షకుల గుండెల్లో ప్రవేశిస్తాడు. జీవితంలో ఎన్నో కష్టాలను, దారిద్ర్యాన్ని ప్రత్యక్షంగా అనుభవించిన చాప్లిన్, జీవితాన్ని నగ్నంగా మనలో ఆవిష్కరిస్తాడు. నిజంగా చాప్లిన్ మరిచిపోలేని కళాకారుడు.

చార్లీ చాప్లిన్ ఇంగ్లండులోని ఈస్ట్‌లేన్, వాల్‌వర్త్‌లో 1889 ఏప్రిల్ 16న జన్మించాడు. ఆయనది కళాకారులకుటుంబమే. తల్లి హాస్యనటి, గాయకురాలు. తండ్రి నటుడు, సంగీత కళాకారుడు. చాప్లిన్ చిన్నతనంలోనే తండ్రి వదిలిపోవడంతో కుటుంబ భారమంతా తల్లి మీద పడింది. ఆమె పాటలుపాడి కుటుంబాన్ని పోషించేది. ఆమె ఒకసారి అనారోగ్యంతో స్టేజిమీద పాడలేకపోతే, అయిదేళ్ళ చాప్లిన్ పాటపాడి, నృత్యం చేస్తూ ప్రేక్షకులను నవ్వించాడు. ఆవిధంగా చాప్లిన్ నటజీవితం అతి పిన్న వయస్సులోనే ప్రారంభమైంది.

'జీవించి, జీవితాన్ని గురించి తెలుసుకోవాలి' అని చాప్లిన్ తల్లి చిన్నతనంలోనే ఆయనకి బోధించింది. సాహిత్యద్వారా, కళలద్వారా ఏమి సాధించవచ్చునో తెలిపింది. కళలద్వారా మానవత్వాన్ని సాధించవచ్చన్న విషయాన్ని తన తల్లి దగ్గరనుంచే నేర్చుకున్నానన్నాడు చాప్లిన్. అతడి కుటుంబం అతి దారిద్ర్యం అనుభవిస్తున్న రోజుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. కసాయి వాడి చేతిలోంచి ఒక గొర్రెపిల్ల తప్పించుకుపోతుంటే, దాన్ని వెంటాడుతున్న దృశ్యాన్ని మొదట ఆనందంగా చూసిన చిన్నారి చాప్లిన్ అది పట్టుపడగానే "దానిని చంపే స్తున్నారు, చంపేస్తున్నారు" అని వాళ్ళమ్మమీదపడి బావురుమని ఏడ్చాడు. ఆ సంఘటనే భవిష్యత్తులో చాప్లిన్ చిత్రాలకు స్ఫూర్తి నిచ్చింది.

అష్టకష్టాలు పడిన చార్లీ చాప్లిన్ 1910లో అమెరికా వెళ్ళి తన సినీ జీవితాన్ని ప్రారంభించాడు. అప్పట్లో నటులంతా ప్రముఖ నటీనటులను అనుకరించడం తప్ప, తమ కంటూ ఒక బాణీని ఏర్పరుచుకునేవారు కారు. అది చాప్లిన్‌కి నచ్చలేదు. మాక్ సెన్నెట్ అనే దర్శకుడు ఒక హాస్య పాత్రను ఇచ్చి, ఇష్టమొచ్చినట్లు మేకప్ చేసుకోమని చాప్లిన్‌కి చెప్పాడు. అపుడే తనదైన విచిత్ర వేషధారణతో 'ట్రాంప్' (దేశ దిమ్మరి) ఉద్భవించాడు. ఈ వేషధారణతోనే దాదాపు వంద చిత్రాల్లో, వివిధ పాత్రలు ధరించాడు చాప్లిన్. అయిదు సినిమాల్లో నటించాక చాప్లిన్‌కు పేరు రావడం మొదలయింది. అమెరికాలో ఆయన ఎందరికో అభిమాన నటుడయ్యాడు. స్వయంగా సినిమాలు నిర్మించడం ప్రారంభించాడు. 1917లో హాలీవుడ్‌లో స్వంత స్టూడియో నిర్మించాడు. 1913 నుండి 1921 వరకు చాప్లిన్ 70 తక్కువ నిడివికల సినిమాలు తీశాడు. తర్వాత 1921 నుండి 1952 వరకు ఏడు పూర్తి నిడివిగల చిత్రాలు నిర్మించాడు.

చార్లీ చాప్లిన్ నిర్మించిన చిత్రాల్లో అద్భుత కళాఖండాలుగా పేర్కొనదగినవాటిల్లో ది కిడ్, గోల్డ్‌రష్, ది సర్కస్, సిటీలైట్స్, మోడరన్ టైమ్స్, ది గ్రేట్ డిక్టేటర్, లైమ్‌లైట్ ఉన్నాయి. వీటిలో 'ది కిడ్' ఆయన మొదటి పూర్తి నిడివి చిత్రం. దీనిలో చాప్లిన్ తన బాల్యాన్ని జాకీ కూగన్ అనే బాలుడి ద్వారా అద్భుతంగా చిత్రీకరించాడు. దారిద్ర్యానికి, నిరుద్యోగానికి, నిరాదరణకు అద్దంపట్టిన ఈ చిత్రం ప్రారంభంలోనే "ఇది ఒక చిరునవ్వుకథ, బహుశా కన్నీటి బొట్టు కథ కూడా" అని ఉంటుంది. 'గోల్డ్ రష్' చిత్రంలో విస్వాసీయ పరిస్థితుల్లో, ప్రకృతి వైపరీత్యాలు ఎదురయినప్పుడు, మానవులు ఎలా ప్రవర్తిస్తారో చూపాడు. 1931లో 'సిటీ లైట్స్' తీసేనాటికి అమెరికా చిత్ర రంగంలో శబ్ద చిత్రాలు ప్రారంభమయ్యాయి. అలాంటి సమయంలో ఈ సినిమాను మూకీ చిత్రంగా అతి సాహసంతో నిర్మించాడు. 'సిటీ లైట్స్' తీసిన అయిదేళ్ళకు 'మోడరన్ టైమ్స్' తీశాడు. దీనిలో పారిశ్రామిక ప్రభావం వల్ల మానవుడు పడే బాధలను, శ్రామికుల జీవితాలను సున్నితంగా, వినోదభరితంగా చిత్రీకరించాడు. చాప్లిన్ మూకీ చిత్రాల్లో ఇది ఆఖరిది.

చార్లీ చాప్లిన్ నిర్మించిన మరో గొప్ప కళాఖండం "ది గ్రేట్ డిక్టేటర్." హిట్లర్ ప్రతిపాదించిన శుద్ధ రక్తజాతి సిద్ధాంతాన్ని, హిట్లర్ ప్రపంచాధిపత్య ఉన్మాదాన్ని అపహాస్యం చేస్తూ, ఈ చిత్రాన్ని నిర్మించాడు. ఈ సినిమాలో చాప్లిన్ రెండు విభిన్న పాత్రల్లో నటించాడు. హిట్లర్‌గాను, యూదు మంగలిగాను ఆయన రెండు పాత్రలను ధరించాడు. ప్రపంచాన్ని జయించాలని కలలు కంటూ హిట్లర్ గ్లోబ్‌తో ఆడుకోవడం, పగటి కలలు పటాపంచలైనట్లు రబ్బర్ గ్లోబ్ పగిలిపోవడం- ద్వారా నియంతల ఓటమి తప్పదని వ్యంగ్య ప్రతీకతో చిత్రీకరించాడు. హిట్లర్, యూదు మంగలి దాదాపు ఒకే రూపంలో ఉంటారు. యూదు మంగలిని, హిట్లర్ అని భ్రమపడి సైనిక కవాతులో ప్రసంగించమని కోరతారు. అపుడు అతడు హిట్లర్ లాగా కాక, ప్రపంచమానవాళికి సందేశాలిస్తూ, సైనికులను తిరగబడమని కోరుతూ, ప్రసంగిస్తాడు. నిజంగా ఇది ఒక గొప్ప కళాఖండంగా, ప్రపంచంలోని నియంతలందరినీ హేళన చేస్తూ, శాంతికి సంకేతంగా నిలిచిపోయింది.

నటుడిగా ప్రజాభిమానం, డబ్బు, గౌరవం సంపాదించిన చాప్లిన్ తనను తాను ఒంటరిగానే భావించుకునేవాడు. ఆయన ఎవరితోనూ ఎక్కువ సన్నిహితంగా ఉండేవాడు కాదు. చాప్లిన్, తన జీవితంలో నాలుగు సార్లు వివాహమాడాడు. మొదటి మూడు వివాహాలు ఘోరంగా విఫలమయ్యాయి. 54 ఏళ్ళ వరకు ఆయనకు వివాహ జీవితంలో శాంతిలేదు. తర్వాత తనకన్నా అతి చిన్నదైన 17 ఏళ్ళ ఊనా ఓనీలిని ఆయన పెళ్ళి చేసుకున్నాడు. ఆమెతో చాప్లిన్ జీవితం హాయిగా గడిచింది. ఏ రాజకీయ పార్టీతోను సంబంధం లేకున్నా, ఆయన మిత్రుల్లో కమ్యూనిస్టులు ఉండడంతో, చాప్లిన్‌ని యూదు, కమ్యూనిస్టు అని బాధలకు, అవమానాలకు గురిచేశారు. కమ్యూనిస్టు కాకపోయినా, వ్యతిరేకి కాకపోవడంతో అమెరికా ప్రభుత్వం చాప్లిన్ మీద రాజకీయ ఆరోపణలు, అవినీతి నిందలు వేసింది. ప్రచ్ఛన్నయుద్ధకాలంలో "అన్ అమెరికన్ ఆక్టివిటీస్" జరిపినవారిపట్ల అమెరికన్ ప్రభుత్వం ప్రదర్శించిన కఠినవైఖరికి చాప్లిన్‌కూడా బలయ్యాడు. చివరకు ఆయనను ఆదేశం నుండి బహిష్కరించారుకూడా. ఇరవై సంవత్సరాల తర్వాత చాప్లిన్ తన స్వదేశమయిన ఇంగ్లండులో కాలుపెట్టాడు.

చార్లీ చాప్లిన్ గొప్ప కళాకారుడేకాక ప్రజా సమస్యలను పట్టించుకున్న మానవతావాది. జీవితంలో విషాదం ఏదో ఒకరోజు ముగిసిపోయి, దారిద్ర్యం, పీడన, క్రూరత్వంలేని సమాజం నెలకొంటుందని కలలు కన్నాడు. తన 88 ఏళ్ళ జీవితంలో నిర్విరామంగా కృషి చేసి ప్రపంచం ఎప్పటికీ మరువలేని సెల్యులాయిడ్ శిల్పాల్ని సృష్టించిన విశిష్ట శిల్పి. అందుకే ఆయన ప్రపంచ కళాకారుడు. ఆ మహామేధావి 1977 డిసెంబరు 25న మరణించాడు. చాప్లిన్‌కు ఈ ఏప్రిల్ 16 నాటికి వంద వేళ్ళు నిండాయి.

చాప్లిన్ ఒక అపూర్వ విశ్వస్వాప్నికుడు. వెండి తెరను వేదికగా చేసుకుని, నటనను ఒక తపస్సుగా స్వీకరించిన విషాద రుషి. ఆయనను చూస్తూ అందరూ కేవలం నవ్వడం, ఏడ్వడం, అందమైన అనుభూతికి లోనవడమేకాకుండా, కనీసం ఆయన ముఖ కవళికను ఒక్క దాన్నైనా స్వచ్ఛంగా అర్థం చేసుకోగలిగితే ఆయన సంఘర్షణను ఒక్క నిమిషంపాటు ఆలోచించగలిగితే ఆయన తపస్సు నెరవేరినట్టే.

'చార్లీ చాప్లిన్ ఇటీవల మా ఇన్‌స్పిరేషన్' అన్నాడు మహాకవి శ్రీశ్రీ నాలుగు దశాబ్దాల క్రితం. ఇవాళ్టికీ చాప్లిన్ ఎందరెందరికో ఇన్‌స్పిరేషన్ ఇస్తూనే ఉన్నాడు. చాప్లిన్‌ను చాలమంది 'పసివాడు'గా అభివర్ణించారు. ఆ నిరంతర ప్రేరణాశక్తికి, ఆ నిరంతర శైశవగీతి ఆలపించే స్వాప్నికుడికి ఇవాళ్టికి నూరేళ్ళు నిండుతున్నాయి. చార్లీ చాప్లిన్ శతజయంతి సందర్భంగా ఆయన కోసం సువర్చల. ఎస్. ప్రత్యేకవ్యాసం

దినఫలం

16-4-1989 ఆదివారం

గంటల పంచాంగం

శ్రీ శుక్లనామ సం. చైత్ర మాసం శు. ఏకాదశి.

1989వ సం. ఏప్రిల్ 16 ఆదివారం ఆది. శు. ఏకాదశి రా. 10-41 మఘ. సా. 7-22, ఉ. వర్జ్యం. 5-56 మొదలు 7-44 వరకు. తె. వర్జ్యం. 4-23 మొదలు.

1989వ సం. ఏప్రిల్ 17 సోమవారం. సోమ. శు. ద్వాదశి రా. 1-15 పూ.ష. రా. 10-25 శే. వర్జ్యం. 6-11 వరకు.

మేషం : ప్రయాణ ప్రసక్తి యున్నది. అధికారుల ఆదరణకై యత్నించాలి. రాజకీయరంగాన ఏదో మార్పు రానున్నది. ప్రకృతం ఆ మార్పు బాధాకరమే.

వృషభం : చుట్టుప్రక్కలవారితో తగాదాలు రావచ్చు. ఆదాయమందు లోపం కనిపించవచ్చు. ముఖశాంతులకు లోపం రావచ్చు, జాగ్రత్త పడండి.

మిధునం : శుభకార్యాలోచనలు ఉన్నాయి. యత్నిస్తే అనుకూలమే. రాజకీయవాదుల పరిచయం ఏర్పడుతుంది. తద్వారా మేలున్నది, వృత్తియందు వికాసవంతం.

కర్కాటకం : సభా మర్యాద యున్నది. రాజకీయరంగాన అనుకూలదాయకం. వృత్తియందు పెంపు చెప్పవచ్చు. ఉద్యోగరీత్యా మేలున్నది. శుభదాయక దినమే.

సింహం : ఆరోగ్య విషయంగా జాగ్రత్త వహించాలి. ఇరుగు పొరుగు వారితో గొడవలు రాకుండా చూచుకోవాలి. విద్యావేత్తల సహాయమున్నది.

కన్య : శుభదాయక దినం. అన్ని రంగాలలో అనుకూలత గలదు, విద్యావేత్తల సహాయమున్నది. అయినవారి సంబంధం నిశ్చయం కానున్నదని గ్రహించాలి.

తుల: రాజకీయరంగాన ప్రసిద్ధియున్నది, సభాగౌరవం, ముఖశాంతులు, స్త్రీమూలకానందం, నూతన వ్యక్తులతో పరిచయం చెప్పనైన దినముఖ్యాంశాలు.

వృశ్చికం: ధనలోపం లేదు, వ్యాపారంసాఫీగా సాగిపోతుంది. ఉద్యోగ వృత్తులందు అనుకూల మార్పులున్నాయి. కొందరకు ప్రమోషన్ రావచ్చు. స్థిరాస్తి వ్యవహారం అనుకూలదాయకం.

ధనుస్సు: ఆదాయానికి లోపంలేదు. ఒకానొక వ్యవహార విషయాన ఏదో యిబ్బంది జరుగనున్నది. ప్రయాణరీత్యా యిబ్బంది రావచ్చు, జాగ్రత్త.

మకరం: ఆరోగ్యభంగానికిదారి తీసే పరిస్థితి. ఎంత జాగరూకత వహిస్తే అంతమంచిది. అయిన వారి సంబంధాన్ని గూర్చి తర్జనభర్జనలుంటాయి.

కుంభం: కృషిలోపం లేకపోతే అన్నివిధాలా మేలే. రాజకీయంగా అనుకూల సమయం. విద్యావేత్తల సహాయసంపత్తులున్నాయి.

మీనం: రాజకీయవాదులకుమేలు. స్థిరాస్తి వ్యవహారాలు మీకు అనుకూలం, 'కోర్టు' వ్యవహారాలు అనుకూలించనున్నాయని ఉదయమే గ్రహించగలరు.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

మనయువన్యాయవాదులకు సామాజిక శిక్షణావకాశాలు

కళాశాలలో ఎంతో ఉత్సాహంతో న్యాయశాస్త్రాన్ని అభ్యసించి వచ్చిన నేటి యువ న్యాయవాదులు తీరా వృత్తిలో ప్రవేశించేటప్పటికి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చదువుకున్న విద్య, విజ్ఞానం పైనందిన జీవితంలో, వృత్తిలో యిమడడానికి ఇబ్బంది కల్గిస్తున్నది.

ముఖ్యంగా పల్లెప్రాంతాలనుండి జిల్లా ముఖ్య కేంద్రాలలో శిక్షణార్థము వచ్చిన న్యాయవాదులకు సరిపడిన మార్గదర్శకం లేకపోవటం, వసతిగృహాలు దొరకకపోవటం, జూనియర్ న్యాయవాదులకు సరిపడిన ప్రోత్సాహం లేకపోవటం, ఆర్థిక పరమైన ఇబ్బందులు ఇలా ఎన్నో యిబ్బందులు ఎదురవుతున్నాయి.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము-వారు న్యాయవాదుల సంక్షేమనిధిని ఏర్పాటు చేసారు. ఈ సంక్షేమనిధి నుంచి డబ్బును ఉపయోగించి ప్రతి జిల్లా ముఖ్యకేంద్రాలలో యువ న్యాయవాదులకు వసతిగృహాలను, అందులో లైబ్రరీని ఏర్పాటుచేసి, సమర్థవంతులైన సీనియర్ న్యాయవాదులచే ప్రతివారం శిక్షణ, వృత్తిపరమైన విషయాలపై సెమినార్‌లను ఏర్పాటు చేస్తే జూనియర్ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. అలాగే ప్రాక్టీసు మొదటి సంవత్సరము న్యాయవాదుల ప్రతి ఒక్కరికి సంక్షేమ నిధినుండి ఆర్థికపరమైన సహాయము అందజేస్తే వృత్తిలో కృషికి ప్రోత్సాహకరంగా వుంటుంది. "లా" కమిషన్, రాష్ట్ర ప్రభుత్వము ఉభయులూ ఈ విషయాన్ని సమాలోచన చేస్తే యువ న్యాయవాదులను సామాజిక బాధ్యతలకు సన్నద్ధంచేసే ఉనులుబాటులు ఎన్నో కల్పించవచ్చు.

-కె.వి. నాగార్జున, అడ్వొకేట్, గుంటూరు.

ఆకస్మిక తనిఖీలు అభిలషనీయం

పౌర సరఫరాల శాఖా మంత్రి శ్రీ జి. నారాయణప్ప ఒంగోలు పట్టణంలోని చౌక డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేయడం హర్షించదగ్గది. సబ్సిడీ బియ్యం, తదితర నిత్యావసర వస్తువులు సక్రమంగా సరఫరా చేయక పోగా, వాటిని బ్లాక్ మార్కెట్టులో అమ్మడం వంటి ఎన్నెన్నో అవకతవకలు జరుగుతున్నాయి కనుక అధికారులు తరచుగా ఈ విధమైన ఆకస్మిక తనిఖీలు చేయడం వల్ల కొంతైనా మార్పు సంభవిస్తుంది.

- చావా భానోదయ్, యర్రగొండపాలెం.

జనఘోష

గవర్నర్ల వ్యవస్థ

ప్రజలు తిరస్కరించి రాజకీయంగా పదవులు అభ్యంకానివారికి నేడు గవర్నర్ల వ్యవస్థ పునరావాస మయ్యింది. కాంగ్రెసేతర రాష్ట్రాలలో రాజ్ భవన్‌లు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారుతున్నాయని కేంద్రానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు.

గవర్నర్ వ్యవస్థ పూర్తిగా మారాలి. రాజకీయాల కతీతంగా గవర్నర్లు వుండాలి. న్యాయ నిపుణులను, మేధావులను, విద్యావేత్తలను గవర్నర్‌లుగా నియమించాలి. ముఖ్య మంత్రులను కూడా సంప్రదించాలి.

-వేదుల జనార్దనరావు, నిడదవోలు(ప.గో.).

పాడికాని పాల ధర

అనంతపురంలో అరలీటరు పాల ప్యాకేట్ రెండు రూపాయలు ఉండేది. ఇపుడు 80 పైసలు అదనంగా పెంచారు. సామాన్యులకు అందుబాటులో 2-25 పైసలకు అమ్మితే బాగుంటుంది.

-పసుపులేటి శ్రీనివాసులు, అనంతపురం.

పెంపకానికి కావాలి

దిక్కులేని 10-15 సం.వయసున్న ఒక బాలుణ్ని చేరతీసి పెంచాలన్న తలంపుతో వున్నాను. అనాథ శరణాలయ నిర్వాహకులు, లేదా ఎవరైనా సహృదయులైన, ఆసక్తిగల పెద్దమనుషుల దృష్టిలో అటువంటి బాలుడు వుంటే, నాకు వెంటనే వివరాలు తెలియచేయ ప్రార్థితులు. శాకాహారి అయి ఆరోగ్యంగల బాలుడు, ఒకవేళ అతని తల్లివున్నా పరిశీలించగలను.

-జి.వి.ఎల్.ఎన్. స్వామి, రిటైర్డు పోస్టుమాస్టరు, ప్రేమనగరం-3, బరంపురం- 760002, (ఒరిస్సా).

అమరగాయకుడు 'రాజా'

నాలుగు దశాబ్దాలపాటు తన మధుర స్వరంతో శ్రోతల్ని రంజింపజేసిన నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు శ్రీ ఎ.ఎం. రాజా మరణం తీరనిలోటు. 'సంసారం' (1951) తమిళ చిత్రం ద్వారా సినీరంగంలో అడుగు పెట్టిన శ్రీ రాజా వెయ్యికిపైగా పాటలు పాడారు. హిందీ, తమిళ, ఒరియా, సింహళ, బెంగాలీ భాషా చిత్రాలు ఆయన స్వరమాధుర్యంతో పునీతమయ్యాయి.

-నలుబర్తి మేరీదార్లెస్, అంగలకుదురు.

'టక్కరి టక్కర్'

గాడిల్లి సభల గాయిగాయి లొల్లిలేపిండ్రు. గీటుక్కరాయినె ఉన్నోడు ఉండక గీ ఇందిరమ్మ కేసుల అమె దగ్గర పనిచేసిన దావనయ్యో, దానవయ్యో, ఏదో అయ్యకు లింకులున్నయని రిపోర్ట్‌ల రాసిండు. ఇన్నొద్దులు రికాంగ తిర్గిన దావనయ్య మొన్ననే మల్ల ఇందిరమ్మ కొడుకు రాజీవగాంది కొలువుల ఎక్కిండు. గీదిని ఎవారం ఏంది? అని ఎతిరేక పార్టోల్లు బల్లలన్నీ దబ్బదబ్బ గుద్ది, తాలంకప్ప ఓటి బిడాయించి పారేసి కాకి కొట్టకుంట, గద్దకొట్టకుంట కాపాడుమన్నడు. సర్కారు గట్లనే సేసింది. నరపురుగుకు నూపెట్టకుంట గారిపోర్ట్ దాసిపెట్టింది. కని ఎలుకపొక్కల ఏలువెట్టి సొట్లుసొధిచ్చే అక్కాబోల్లు ఎట్ల పట్టిండోగని, ముగిల ముగిల మూసిపెట్టిన రిపోర్ట్‌ను నడిబజార్లేసిండ్లు. నందులేని గోడకు పొక్కగొట్టిండ్ర. ఇంగ అట్ల అంటుకున్నది అగ్గి. ఎతిరేక పార్టోల్లు ఊరకుంటారా? ఎప్పుడేది దొరుకుతదని "ఎలుకకోసం పిల్లి నాను పెట్టినట్టు" సూసుకుంట వుంటరాయె. దొరుకుతె బరుకుదామని సూత్తరాయె. ఇంగేంది అట్ల పట్టుకున్నరు. గీరిపోర్ట్ అక్కాబోల్లల్లకు ఏనంగ ఎక్కింది? సెప్పండ్రి. అని సర్కార్‌ను జక్కాయించి అడిగిండ్రు. ఛోస్ గిలాసల్ల నోరులెట్టి అడిగిండ్రు. ఎవా మీరంత లొల్లిలొల్లిసేసి, సభనంత లగం పట్టితండ్రు, మిమ్ముల్నందర్నీ సభలనుంచి ఎల్లనూడుతన్నం అని సర్కారు ఎతిరేకపార్టోల్లకు సభకు రాకుంట సేసిండ్రు. అట్లనడి, గట్లనడి మల్ల రాజీవగాందే పత్తాయిండుకోని, ఒక్కటికే రెండుసార్లు గుగాయించుకొని రిపోర్ట్ మీకందర్కి సూపిత్తగని గడబెడ్ చెయ్యకుండ్రి అని అన్నడు. గారిపోర్ట్ గుడుక సూపెట్టిండు. గంజ్జి దావనయ్య మీద నూటొక్క అనుమానాలు వున్నయ్. గీకతగింట్లుండంగనే ఇంకో 'ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్' కద కూడ ఓటివుంది. గాదాంట్ల టక్కరాయెన ఏదంటె, అదికాదు అవద్దం అని దావనయ్య మంచోడు అని అన్నడు. స

పోలీసు స్టేషన్ కావాలి

చింతలపూడి, ఏప్రిల్ 15 (నవార్త): మండలంకేంద్రమైన కామవరపుకోటలో పోలీసుస్టేషన్ లేదు. ఈ మండలానికి సంబంధించిన పోలీసు స్టేషన్ తడికలపూడి గ్రామంలో ఉంది. పూర్వపు గ్రామ పరిస్థితుల దృష్ట్యా అక్కడ స్టేషన్ ఏర్పరిచారు. పోలీసు రేంజికూడా తడికెలపూడిలో ఉండటంతో ఆ స్టేషన్ అక్కడ ఉండవలసిన ప్రాముఖ్యం ఉంది.

కాని మండల కేంద్రమైన కామవరపుకోటలో స్టేషన్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత అధికంగా ఉంది. ఈ గ్రామంలో 16 రైసు మిల్లులున్నాయి. మండలానికి చెందిన అన్ని గ్రామాలకు అనుకూలమైన కూడలి. వారం వారం సంత జరుగుతుంది. మూడు దియేటర్లున్నాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మూడు బ్యాంకులు కామవరపుకోటలో ఉన్నాయి. ఇక్కడ హైస్కూలు, జూనియర్ కళాశాల ఉంది. వ్యాపారస్తులు ఎక్కువగా ఉన్న గ్రామం. చుట్టు ప్రక్కల గ్రామస్తులు నిత్యావసర వస్తువులకు ఈ గ్రామం రావాలి. జంగారెడ్డిగూడెం, ద్వారకా తిరుమల, ఏలూరు, చింతలపూడి నాల్గు రూట్లకు కామవరపుకోట జంక్షన్. అందువలన ఇక్కడ పోలీసు స్టేషను అవసరత అత్యధికంగా వుంది.

కొద్దిరోజులక్రితం ఈ గ్రామంలో ఒక మిల్లు యజమాని ఇంటిలో దోపిడీ జరిగి నాల్గు లక్షల రూపాయలు కోల్పోవటంజరిగింది. ఆ సందర్భంగా సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ కుమార్‌ని పోలీసుస్టేషన్ గురించి ప్రశ్నించగా, స్థానికులు స్థలం ఉదారంగా ఇస్తే, స్టేషన్ ఏర్పాటు చేయడానికి పై అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

జార్జియా కమ్యూనిస్టు నాయకునిరాజీనామా

మాస్కో, ఏప్రిల్ 15 జార్జియా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ సతియాష్ విలి తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

తిబిలిసీలో జాతీయ ప్రదర్శనను అణచివేసినందుకు ఆయన్ను విమర్శించడం జరిగింది. దరిమిలా ఆయన రాజీనామా చేశారు.

ఆయన స్థానే శ్రీ గంబారిడ్జె నియమితులయ్యారు.

భాషా దురభిమానం తగదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 15 : ప్రతి భాషా గొప్పదే, తెలుగు గాలి, తెలుగు పంట అనుకోడం బలహీనతకు నిదర్శనం ఏలానా జాతి పనిరాదు అనుకోవడం స్వార్థం అవుతుందే కాని, మానవత్వాన్ని మాచించదు అని సరస్వతి పుత్ర పద్మశ్రీ డా. పుట్టపర్తి నారాయణాచార్యులు పేర్కొన్నారు,

విజయవాడ తూర్పు రోటరీ క్లబ్‌వారు శుక్రవారం శ్రీరామనవమి నాడు ఆయనను సత్కరించారు.

తనకు జరిగిన సత్కారానికి సమాధానమిస్తూ జైన సాహిత్య గొప్పదనాన్ని వివరించి, బహుశా అది మతకలహాల్లో అంతరించి వుండాలి అని ఆయన అన్నారు.

ద్రావిడ భాషల్లో అది కవులు జైనులు అని ఆయన పేర్కొన్నారు.

మనం రాళ్ళు విసిరితే అవతలివారు పూలు విసురుతారని తేలా అనుకొంటాం, రాళ్ళే విసురుతారు అని ఆయన అన్నారు.

ఏ భాషా తక్కువదికాదు దాని రుచి చూడాలి, చూడకపోవటం స్వార్థం ! మాయలో చిక్కుకున్నవారు, బురదలో చిక్కుకున్న పసువువలె కాళ్ళు కొట్టుకుంటారు అని ఆయన ఉదహరించారు.

రాయలవారు యిచ్చిన నాలుగు గ్రామాలు పోయాయి, పొలాలు పోయాయి, తిరుమల తాతాచార్యులవారి వంశం వాళ్ళం కనుక ఆ"అహంకారం" మాత్రం మిగిలింది అని తన సహజధోరణిలో ప్రసంగం ప్రారంభించిన డా. పుట్టపర్తివారు, తమ సతిమణి పోవటంతో సాహిత్య జీవనం దాదాపు ముగిసినట్లయిందన్న బాధతో మగించారు. విషయ పరిజ్ఞానంపై దృష్టి ప్రధానంకావాలని అనాగరికమైన చిత్తవృత్తి తగదని ఆయన అన్నారు. శ్రీ ఎస్. వి. విష్ణువర్ధనరావు అధ్యక్షత వహించారు. డా. పిన్నమనేని వెంకటేశ్వరరావు డా. పుట్టపర్తి వారిని సత్కరించారు.

శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావు (సిద్ధార్థ) ప్రసంగిస్తూ అవర దూర్దృష్టిగా డా. పుట్టపర్తిని అభివర్ణించారు. సమకాలిన సాంఘిక జీవనాన్ని వివరించడం 'వాద్యం'లో కన్పిస్తుందని, పరిణామవాది అని, భావావేశం ప్రవృత్తిగా గల డా. పుట్టపర్తి మొదలుపెట్టిన అంశం అంతు తేల్చేవరకు విశ్రమించరని ప్రశంసించారు. నవీనాంధ్ర సాహిత్య విమర్శరాయుల సీమవారి సొత్తు, శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, తరువాతి స్థానం డా. పుట్టపర్తివారిదే అని అనుభూతి ప్రధానమైన విమర్శలో దిట్ట అని శ్రీ నాగళ్ళ అన్నారు.

డా. చివుకుల సుందరరామశర్మ ప్రసంగిస్తూ, ఆత్మవిశ్వాసం, పట్టుదల కలిగినవారు కనుకనే డా. పుట్టపర్తి ఇంతటివారు కాగలిగారని అన్నారు. శ్రీ ఎం. ఎస్. శాస్త్రి వందనసమర్పణ చేశారు.

అనపర్తి అగ్నిమాపక కేంద్రం భవన నిర్మాణం జరిగేనా?

అనపర్తి, ఏప్రిల్ 15 (నవవార్త): అనపర్తి శాసనసభ్యులు శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి విశేషకృషి సల్పి ఇక్కడ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసారు. తమ చిరకాల వాంఛితం నెరవేరిందని యీ ప్రాంతపు ప్రజలు ఎంతగా సంతోషించారు.

అయితే అగ్నిమాపకదళ కేంద్రం ఏర్పడినప్పటి నుండి యిక్కడ సిబ్బందికీ, అగ్నిమాపక దళ వాహనమునకు అన్నీకష్టాలే ఏర్పడ్డాయి. కొన్నాళ్ళు జిల్లా ప్రజాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో సిబ్బంది తలదాచుకుంటూ, అందులో గల ఒక చిన్నగదిని తమ కార్యాలయంగా ఉపయోగించుకునేవారు తర్వాత అక్కడ నుండి ఖాళీచేసి స్థానిక పంచాయితీ పార్కుగా పిలువబడే రామాలయం దగ్గర తమ వాహనమును ఉంచి ఆ ప్రక్కనేగల లోకల్ లైబ్రరీని తమ కార్యాలయంగా ఉపయోగించుకుంటూ వాహనముతోబాటు సిబ్బంది కూడా ఎండకు ఎండుతూ, వానకు నానుతున్నారు.

గత సంవత్సరము స్థానిక పంచాయితీ బోర్డువారు అగ్నిమాపక దళం వారు కార్యాలయం ఏర్పాటు చేసుకోవటాన్కి మార్కెట్టు వెనుక గల స్థలం యిచ్చారు. నాటి హోంశాఖామాత్యులు శ్రీ కోడెల శివప్రసాద్ ఈ భవన నిర్మాణమునకు శంఖుస్థాపన కూడా చేసారు.

రోడ్డు భవనాలశాఖ ఈ భవన నిర్మాణము నిమిత్తం టెండర్లు పిలిచారు. మొదట ఒక కంట్రాక్టరు ఈ భవన నిర్మాణమునకు అంగీకరించి చివరిదశలో తాను నిర్మించలేనని వెనక్కుతగ్గారు. తర్వాత రెండవసారి కూడా రోడ్డు భవనాల శాఖవారు తిరిగి ఈ భవన నిర్మాణమునకు టెండర్లు పిలువగా మొదటిసారి కంట్రాక్టు ఒప్పందం కుదుర్చుకుని వెనక్కితగ్గిన కంట్రాక్టరే ముందుకు వచ్చి రెండవసారి కూడా కంట్రాక్టు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం జరిగి నెలలు గడిచినా పని మొదలుకాలేదు. డిపార్టుమెంటు నిధులు మురిగిపోయే ప్రమాదం ఉందని ప్రజలు అంటున్నారు. అసలు ఈ భవన నిర్మాణం జరుగుతుందా? అన్న అనుమానం కూడా ఈ ప్రాంతపు ప్రజలలో రేకెత్తింది.

తణుకులో డిఫెన్స్ మోడల్ స్కూల్

ఏలూరు, ఏప్రిల్ 15 :విద్యార్థులలో క్రమశిక్షణ లోపించి విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్న ఈ రోజులలో తణుకులో స్థాపించిన డిఫెన్సు మోడల్ రెసిడెన్షియల్ స్కూలు (మాజీ సైనికుని సంస్థ) విద్యార్థులకు ఒక ఆశాకిరణం కాగలదని రెసిడెన్షియల్ స్కూల్ పరిపాలనాధికారి శ్రీ వి. ప్రభాకరరావు అన్నారు.

చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో యుద్ధాలు చేసిన నేటి మాజీ సైనికుడు శ్రీ ఈదర ప్రభాకరరావు ఈ పాఠశాల నిర్వాహకులు. ఎయిర్‌ఫోర్స్ గోల్డెన్ జూబ్లీ ఇనిస్టిట్యూట్‌లో 7 ఏళ్లు ఉపాధ్యాయినిగా పనిచేసిన శ్రీమతి ఈదర జ్ఞాన ప్రసూనాంబ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు.

ఈ స్కూల్‌లో నర్సరీ నుండి 6వ తరగతి వరకు పూర్తిగా ఇంగ్లీషు మీడియంలో, ఆధునిక బోధనా పద్ధతులలో విద్యార్థులకు శిక్షణ యివ్వబడును. 5,6 తరగతులలో విద్యార్థులకు కోరుకొండ సైనికస్కూలు ఎంట్రెన్స్ నిమిత్తం ప్రత్యేక శిక్షణ యివ్వబడును. హాస్టల్ సౌకర్యంకూడా వున్నాయని ఆయన చెప్పారు.

కొంతవరకు నిరుద్యోగ సమస్య పరిష్కరించుటకుగాను, ఈ ప్రాంతములోని యువకులకు సైనిక దళాలలో ప్రవేశించుటకు ప్రోత్సహించుటకు గాను 16 సం. నుంచి 20 సం.ల మధ్య వయస్సుగల యువకులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించుటకుగాను ఈ పాఠశాలకు అనుబంధ సంస్థ ఏర్పాటు చేయుట ప్రత్యేకమైన విశేషమని ఆయన పేర్కొన్నారు.

పోలీస్, అగ్నిమాపకదళం, సైనిక, మాజీ సైనిక, ప్రభుత్వ నాగ్గన తరగతి ఉద్యోగుల మరియు ఆర్థికముగా వెనుకబడిన వారి పిల్లలకు 50 శాతం ఫీజు మినహాయింపు వుందని శ్రీ ప్రభాకరరావు వివరించారు.(వి)

అస్యూరెన్స్‌కమిటీ ఛైర్మన్‌గా ఇందుకూరి

కొత్తపేట, ఏప్రిల్ 15 :(నవవార్త): రాష్ట్ర ప్రభుత్వం (అస్యూరెన్స్ కమిటీ) ఛైర్మన్‌గా స్థానిక శాసన సభ్యుడు డా. ఇందుకూరి సత్యనారాయణరాజును నియమించింది.

తాను గాక మరో 10 మంది శాసన సభ్యులు ఈ కమిటీలో సభ్యులుగా వుంటారని డా. రాజు చెప్పారు.

రాష్ట్రంలోని వివిధ విషయాలమీద ప్రభుత్వం ఎప్పటి కప్పుడు అసెంబ్లీలో ఇచ్చిన హామీలు (వాగ్దానాలు) సమీక్షించుటకు తద్వారా హామీలు అమలు జరిగేందుకు కృషి జరిపేందుకు ఈ కమిటీ ఏర్పాటయినట్లు ఆయన చెప్పారు.

మూడేళ్ళలో తెలుగు గంగ పూర్తి

మద్రాసు, ఏప్రిల్ 15 :1976 లో మొదలుపెట్టిన తెలుగు గంగ పథకం రెండు, మూడు ఏళ్ళల్లో పూర్తికాగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు ఇక్కడ అన్నారు. అప్పటి ఏ.ఐ.ఎ. డి.ఎం.కె. ఈ పథకాన్ని చేపట్టింది.

అంబేద్కర్ జయంతి సందర్భంగా టాంక్ బండ్ పై గల విగ్రహానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు శుక్రవారం పూలహారం వేసి నివాళులు అర్పించినప్పటి దృశ్యం. ఈ చిత్రంలో నగర మేయర్ శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ అల్లాడి రాజకుమార్, శ్రీ అరేటి శోభనయ్య ప్రభృతులు ఇక్కడ చూడవచ్చు.

రహస్యాలన్నీ చెప్తా: పామెల్లా

లండన్, ఏప్రిల్ 15 : బ్రిటిష్ పార్లమెంటులోని కొందరు సభ్యులతో అక్రమ సంబంధాలు ఉన్నాయని చెప్పబడుతున్న భారత మాజీ అందాల రాణి పామెల్లా బోర్డస్ బ్రిటన్ చేరుకుంది. భద్రతా అధికారులకు, పత్రికల పాఠకులకు తన కథను వివరించడానికి ఆమె సంసిద్ధతను వ్యక్తపరిచింది.

"నాకు తెలిసింది చెప్పడానికి నేనిప్పుడు సిద్ధంగా ఉన్నాను. ఇప్పటికే చాన్నాళ్ళు మౌనం వహించానని నిస్తోంది" అని 27 ఏళ్ళ పామెల్లా ఒక పత్రికకు చెప్పారు.

తనను పట్టుకునేందుకు జరిగిన తీక్షణమైన గాలింపులు తర్వాత తానే స్వయంగా అధికారుల ముందుకు వచ్చేందుకు ఇప్పుడు సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు. బ్రిటిష్ లేదా అంతర్జాతీయ భద్రతకు సంబంధించిన ఏ ప్రశ్నకైనా తాను సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు.

రామ జన్మభూమిపై ప్రధానికి ప్రతిపక్షాల లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 రామ జన్మభూమి - బాబ్రి మసీదు సమస్యను పరిష్కరించడానికి అలహాబాద్‌లో హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయవలసిందిగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా ప్రతిపక్షాలు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి ఒక ఉత్తరంలో విజ్ఞప్తి చేశాయి.

సమస్యా పరిష్కారానికి జాతీయ సమైక్యతా మండలి ప్రతిపక్షాల సహకారాన్ని తీసుకోవాలంటూ ప్రధానికి రాసిన ఉత్తరం పత్రికలకు నేడు విడుదల చేశారు.

రామజన్మభూమి విముక్తి సమితి ఇటీవల చేపట్టిన క్రొత్త క్రొత్త కార్యక్రమాల వల్ల ముస్లిం సంప్రదాయవాదులు పోరాట పంథాను అనుసరిస్తున్నారు. దీనితో దేశంలో ప్రత్యేకంగా ఉత్తర భారతంలో మతకలహాలకు ఆస్కారం ఏర్పడిందని వారు పేర్కొన్నారు.

అశోక్ కుమార్‌కు పాల్కె అవార్డు

బొంబాయి ఏప్రిల్ 15 : 1988 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన పాల్కె అవార్డును ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ అశోక్ కుమార్‌కు ఇవ్వాలని నిర్ణయించారు. చలనచిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు ఈ అవార్డును ఇస్తున్నట్లు సమాచార, ప్రసారాలశాఖ మంత్రి హెచ్.కె.ఎల్. భగత్ నేడు ప్రకటించారు.

తిరుమలలో యాత్రీకుల రద్దీ

తిరుపతి, ఏప్రిల్ 15 : తమిళ సంవత్సరాది సందర్భంగా దేశం నలుమూలలనుండి, ప్రత్యేకించి తమిళనాడు నుంచి వేలాదిమంది భక్తులు తిరుమలేశుడు శ్రీ వెంకటేశ్వరస్వామిని నేడు దర్శించారు.

శ్రీరామనవమితో సంవత్సరాది కలసిరావడంతో దీనికొక ప్రత్యేకత సిద్ధించింది. అందువల్ల విష్ణుమూర్తి అవతారమయిన బాలాజీకి ప్రత్యేక పూజలు జరిపారు.

22 న నిరసన దినం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : ఠక్కర్ కమీషన్, ప్రత్యేక దర్యాప్తు బృందం పూర్తివివేదికలను పార్లమెంటు ముందు ఉంచడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఈ నెల 22న దేశవ్యాప్తంగా నిరసన దినాన్ని పాటించాలని ప్రతిపక్షపార్టీలు నిర్ణయించాయి.

ఆ రోజున రాష్ట్రాల రాజధానులలో, జిల్లాలలో, ప్రధాన కేంద్రాలలో ప్రదర్శనలు, ఊరేగింపులు జరుగుతాయని జనతాదళ్ అధినేత శ్రీ వి.పి. సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్చన ఆనందం

మద్రాసు, ఏప్రిల్ 15 : ఉత్తమనటిగా జాతీయ అవార్డు రెండవసారి కూడా తనకే లభించినట్లు వార్తవిని నటి అర్చన ఆశ్చర్యం చెందారు.

తనకు జాతీయ అవార్డు లభించిందనే వార్త వినగానే ఉల్లాసవడ్డానని ఆమే విలేఖరులకు తెలిపారు. గత ఏడాది 'ఏడు' అనే తమిళ చిత్రంలో, ఈ ఏడాది 'దాసి' చిత్రంలో ఉత్తమ నటిగా ఆమెకు జాతీయ అవార్డులు లభించాయి.

కొత్తపల్లి సహకారసంస్థలో నిధుల దుర్వినియోగం

తణుకు, ఏప్రిల్ 14 (నవవార్త): కొత్తపల్లి వ్యవసాయ సహకార సంస్థ నిధులు దుర్వినియోగమవుతున్నాయని శ్రీ కె. ఉదయభాస్కరరావు, శ్రీ కామిశెట్టి కృష్ణారావు, శ్రీ అడబాల అప్పారావు మరి కొందరు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చి, నాలుగు నెలల క్రితం కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు.

విచారణానంతరం ఈ విషయంపై కోర్టు వెంకట సూర్యప్రకాశరావు, వెలిడి రాములు, ఆర్. వీరభద్రరావు, పిట్ట వెంకటేశ్వరరావులను అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరు పరచాలని ఉత్తర్వు చేసిందని పెరవలి మండల కాంగ్రెసు యువజన సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. అప్పారావు తెలిపారు.

ఈ నలుగురు బినామీ రుణాలు తీసుకున్నారని ఆయన తెలిపారు. అసలు యజమానులు వారిపై క్రిమినల్ కేసు పెట్టారు. కోర్టు వారం రోజుల క్రితం వారికి వారంట్లు జారీ చేసింది. అయితే రాజకీయ నాయకుల వత్తిడి వల్ల పోలీసులు వారిని అరెస్టు చేయడం లేదని శ్రీ అప్పారావు ఆరోపించారు.

నిడదవోలులో రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం

నిడదవోలు, ఏప్రిల్ 15 : నిడదవోలులో రైల్వే ఓవర్‌బ్రిడ్జి పని ప్రారంభమై చురుకుగా సాగుతోంది. నూతులు దింపే కార్యక్రమం నడుస్తోంది. యిరువైపులా చెరొకటి, పట్టాలు రెంటికి మధ్యన్‌కటి మొత్తం 3 స్థంభాలు భూమిలో 30 అడుగుల లోతుదింపి, భూమట్టంపై 22 అ ఎత్తు వుంచుతారు. పైన స్లాబు వేస్తారు. అంతలో రైల్వేవారి పని అయిపోతుంది. పుష్టాయింపుగా దీనికి రు.60 లక్షలు కాగలదని అంచనా.

మిగిలిన పని అప్రోచిరోడ్డు రాష్ట్రప్రభుత్వం చెయ్యాలి. దానికి రు.130 లక్షలు వ్యయం కాగలదని అంచనా.

రైల్వే భాగం పని ఆగస్టు నెలాఖరులోగా పూర్తవుతుందని తెలుస్తోంది. తర్వాత రాష్ట్రప్రభుత్వం తన భాగం పనిప్రారంభిస్తే వచ్చే సంవత్సరాదికి ప్రారంభోత్సవానికి సిద్ధమౌతుందని భావిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్ మృతి

అమలాపురం, ఏప్రిల్ 15 :(నవవార్త) : రాష్ట్ర వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సంక్షేమ సంఘం కోనసీమ శాఖ అధ్యక్షుడు శ్రీ వి.వి.ఎస్. సాయిబాబా పెరవలి సమీపాన జరిగిన ఒక లారీ ప్రమాదంలో మృతి చెందారు. ఆయన అమలాపురం పంచాయితీ రాజ్ శాఖలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు.

శ్రీ సాయి బాబు అకాల మృతికి తూర్పుగోదావరి జిల్లా వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సంఘం ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది.

మూడవ టెస్టులో అజరుద్దీన్ లేరు

పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్, ఏప్రిల్ 14 : భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య రేపు ప్రారంభమయ్యే మూడవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో అజరుద్దీన్ ఆడరు, ఇందుకు కారణం ఆయనకు గజ్జలో గాయమవటమే, బ్యాటింగ్, బౌలింగ్ విషయంలో భారత్ జట్టులో మార్పులు జరగవచ్చని తెలుస్తోంది. అరుణ్‌లాల్ తన స్థానాన్ని కోల్పోయే ప్రమాదము వుంది. అలాగే నరేంద్ర హీర్వానీ తన స్థానాన్ని నిలుపుకుంటారా అన్నది కూడా ప్రశ్నార్థకమే.

హీర్వానీని తొలగిస్తే ఆయన స్థానే వెంకటరమణ రావచ్చు. వెస్టిండీస్ జట్టులో కొత్త ఆటగాడు బ్రియన్‌లారా వస్తారు.

INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH

KRISHI ANUSANDHAN BHAVAN : PUSA, NEW DELHI-12.

The Council is organising Summer Instts. for inservice teachers, research and extension workers in Agriculture Sciences with post-graduate degree and having experience in relevant fields of the Institutions noted below on dates indicated to be operated by the officer named as Director. The cost of boarding and lodging and travel for selected participants will be met by the Council. One or two candidates having requisite qualifications and experience may be sponsored by Colleges/Research Instts./Universities Deptts. Applications should contain information regarding title of the Summer Instts. qualification, experience of participants nominated and if selected whether the sponsored candidate will be relieved to participate by the Head of the Instt etc

Sl. No.	Topic of the Summer Instt.	Director	Venue	Date
1	Micrometeorological measurements in Agriculture	Prof. M C Varshneya Prof In-charge (Director of Short Course)	CASAM, College of Agriculture Campus, Pune	15.1.90 to 25.1.90
2.	Agricultural Remote Sensing in Monitoring Crop Growth and Productivity	Dr D K Das Head, (Director of Summer Institute)	Division of Agricultural Physics, IARI New Delhi 12.	11.5.89 to 30.5.89
3.	Management of Herbicide residues in field crops and quantitative analytical methods	Dr S. Sankaran, Director, (Director of Summer Institute)	Deptt. of Agronomy, Centre for Soil & Crop Management Studies, Tamil Nadu Agril. University, Coimbatore.	3.5.89 to 22.5.89
4	Rheology of Food Products	Prof. B P N Singh Dean, (Director of Short Course)	Deptt. of Post Harvest Process & Food Engineering College of Technology, G.B. Pant University of Agriculture & Technology, Pantnagar.	15.6.89 to 24.6.89
5	Indigenous instrumentation for agro-elimatological investigations	Dr T K Sivadas, Scientist S-3 (Director of Short Course)	Central Institute of Fisheries, Technology, Cochin-29.	6.6.89 to 14.6.89
6	Production and Utilisation of tropical tuber crops	Dr G.G Nayar Director, (Director of Summer Institute)	Central Tuber Crops Research Instt. Sreekariyam, Trivandrum-695017.	23.5.89 to 6.6.89
7	Recent Advances in tropical viticulture	Dr Rajendra Singh (Director of Summer Institute)	Indian Institute of Horticultural Research, Hessarraghata Bangalore-560089.	22.3.89 to 9.6.89
8	Production technology for floricultural crops	Dr Brijendra Singh (Director of Short Course)	Division of Floriculture & Landscaping, IARI, N. Delhi.	12.6.89 to 21.6 89
9	Applications of Biotechnology in Agriculture and Forestry	Dr J B Chowdhury Prof of Genetics, (Director of Short Course)	Deptt. of Genetics, Haryana Agril. University, Hissar.	18.9.89 to 27.8.89
10	Recent Advances in Seed Testing and Quality Control	Dr M M Verma, Head, (Director of Summer Institute)	Central Seed Testing Laboratory, IARI, New Delhi	3.5.89 to 22.5.89
11.	Management of Plant Diseases by Non-chemical methods	Dr R Jeyarajan Prof & Head (Director of Short Course)	Deptt. of Plant Pathology Centre for Plant Protection Studies, Tamilnadu Agril. University, Coimbatore-641003	15.6.89 to 24.6.89
12	Namatode Pest of Pulses and Oilseed crops and their management	Dr B S Yadav, Prof & Head (Director of Short Course)	Deptt. of Nematology, Rajasthan College of Agriculture, Udaipur.	20.6.89 to 29.6.89
13.	National Plant Products in the Integrated Pest Management	Dr K C Devaraj Urs Prof (Director of Summer Institute)	Deptt. of Entomology, Agril. College, UAS, GKVK, Bangalore-560065.	26.6.89 to 15.7.89
AGRICULTURAL EXTENSION				
14	Training Methodology for Human Resource Development in Agricultural	Dr P N Jha, Dean (Director of Summer Institute)	Deptt. of Extension Education Faculty of Agriculture, RAU, Pusa, Samastipur (Bihar).	10.5.89 to 29.5.89
15.	Planning Rural development concepts, methodology and analysis	Dr A Kandaswamy, Director (Director of Summer Institute)	Centre for Agril. and Rural Development Studies, Tamil Nadu Agril. University, Coimbatore-641003.	25.5.89 to 13.6.89
HOME SCIENCE				
16	Maternal and Child Nutrition	Dr (Mrs) Meera Rao Assoc Professor (Director of Short Course)	College of Rural Home Science, UAS, Dharwad.	8.5.89 to 18.5.89
17	Instructional Technology inad	29 5 89 to 5 6 89		
ANIMAL SCIENCES				
18	Arthropods borne diseases of domestic animals & birds and their control	Dr B N Sahai Prof & Head (Director of Summer Institute)	Deptt. of Veterinary Parasitology, College of Vety. Science & Animal Husbandary, Birsa Agril. University, Ranchi 834007.	22.5.89 to 10.6.89
19	Biotechnology of embryotransfer in buffaloes	Dr G C Jain, Head (Director of Summer Institute)	Central Instt. for Research on Buffaloes (CIRB) Sirsa Road, Hissar.	10.5.89 to 29.5.89
20	Advances in fungal diseases and mycotoxicosis in livestock and poultry	Dr S B Tripathy Prof & Head (Director of Summer Institute)	Deptt. Veterinary Medicine Faculty of Vety. Science & Animal Husbandary, Orissa University of Agril. & Tech., Bhubaneswar-751003.	19.6.89 to 28.6.89
21	Animal Food Technology in livestock production and feed industry	Dr C S Rahtee, Prof & Head (Director of Summer Institute)	Deptt. of Animal Feed Technology College of Animal Science, Haryana Agril. University, Hissar-125004.	5.6.89 to 24.6.89
22	Impact of cell medicated immunologic responses in immuno pro phylaxis in animals and birds	Prof B B Mallick Jt Director (Director of Summer Institute)	Indian Vety. Research Institute, Izatnagar-243122 (U P.)	14.6.89 to 30.6.89
23	Recent Advances in Hatchery Management	Dr G V Rao, Head (Director of Summer Institute)	Central Avian Research Institute, Izatnagar-243122 (U.P.)	1.6.89 to 20.6.89
FISHERIES				
24	Recent Advances on the study of fish eggs and larvas	Dr P S B R James, Director, (Director of Summer Institute)	Mandapam Regional Centre of Central Marine Fisheries Research Institute, Mandapam Camp. Cochin-682031	3.5.89 to 22.5.89
25	Fish Disease Diagnosis and Health Management in Freshwater Aquaculture Systems	Dr S D Tripathi, Director, (Director of Summer Institute)	Central Instt. of Freshwater Aquaculture, Kausalyagang, P.O. Via Bhubaneswar-751002 (Orissa)	22.5.89 to 10.6.89

davp 89/4

ఆదర్శవ్యవసాయక్షేత్రం

తిరుపతి, ఏప్రిల్ 15 (నవవార్త) : ఇక్కడకు సమీపంలోని నారావారిపల్లెలో తిరుమల తిరుపతి దేవస్థానంవారు నిర్మించే కల్యాణ మండపానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ పి. సుబ్బయ్య శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర కర్షక పరిషత్ నిర్మించదలచిన ఆదర్శ వ్యవసాయ క్షేత్ర భవన సముదాయానికి కర్షక పరిషత్ వర్సన్ ఇన్ చార్జి శ్రీ డి.వెంకట్రావు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కర్షక పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు అధ్యక్షత వహించారు. జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి.పి. శ్రీనాథరెడ్డి, ఆటవీ శాఖ మాజీ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, టి.టి.డి కార్యనిర్వహణాధికారి శ్రీ సి.హెచ్. వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోడానికి, ఉత్పత్తి, మార్కెటింగు సౌకర్యాలు పెంపొందించుకొని ఆర్థికంగా లాభం పొందడానికి వీలుగా భారతదేశంలో మొట్ట మొదటిసారి ప్రయోగాత్మకంగా ఆంధ్రప్రదేశ్‌లో కర్షక పరిషత్‌ను ఏర్పాటు చేశారని శ్రీ డి.వెంకట్రావు తెలిపారు. ఈ ప్రయోగం విజయంపైనే రాష్ట్ర రైతాంగ సంక్షేమం ఆధారపడి వుంటుందని ఆయన తెలిపారు.

35 సంవత్సరాలుగా ప్లానింగ్ కమిషన్ ప్రణాళికలు గ్రామాభివృద్ధి విషయంలో విఫలమయ్యాయని, అందుకే కర్షక పరిషత్ ఏర్పాటు చేశామని, మండల స్థాయిలో కూడా కర్షక పరిషత్ కార్యాలయాలను స్థాపించామని శ్రీ వెంకట్రావు పేర్కొన్నారు.

చిత్తూరు జిల్లాలో రైతాంగానికి పాడి పరిశ్రమ సంస్థ, చక్కెర కర్మాగారాలు బాగా తోడ్పడు తున్నాయని, జిల్లాలో పడమట మెట్ట ప్రాంతాల అభివృద్ధి కొరకు పట్టుపరిశ్రమను ప్రారంభించారని డాక్టర్ సుబ్బయ్య తెలిపారు.

పీలేరులో నిర్మిస్తున్న వేరుశనగ నూనె సముదాయం పూర్తయితే జిల్లాలో మూడవ వంతు ప్రజలు లబ్ధిపొందుతారని ఆయన తెలిపారు. జిల్లాలో నీటిపారుదల కోసం 60 మధ్య తరహా నీటిపారుదల పథకాలను సిద్ధంచేశామని, 20 పథకాలను త్వరలో ప్రారంభిస్తామని శ్రీ సుబ్బయ్య తెలిపారు.

40 సంవత్సరాలుగా రైతుల కోసం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం లేకపోయిందని శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అవసరాలను గుర్తించకపోవడమే అందుకు ప్రధాన కారణమని ఆయన తెలిపారు.

రాష్ట్రప్రభుత్వం రైతుల కోసం విద్యుచ్ఛక్తికి సబ్సిడీకిగాను రు. 250 కోట్లు ఖర్చు చేస్తున్నదని, వడ్డీ రాయితీ కింద రు. 100 కోట్లు మాఫీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

తెలుగు గ్రామీణ క్రాంతి పథం కింద కూడా ఎన్నో పథకాలను చేపట్టారని, ఎన్ని చేసినా రైతులు కోలుకోలేకపోయారని, అందుకే కర్షక పరిషత్‌ను నెలకొల్పారని ఆయన తెలిపారు.

చంద్రగిరి మండలప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పెద్దబ్బి, భీమవరం ఆదర్శ వ్యవసాయ క్షేత్రం అధ్యక్షుడు శ్రీ ముని రత్నం నాయుడు తదితరులు ప్రసంగించారు. శ్రీరామ చంద్ర నాయుడు వందన సమర్పణ చేశారు.

చిత్తూరు జిల్లాలో సహాయ కమీషనర్

చిత్తూరు జిల్లాలో కరువు పరిస్థితి, మంచినీటి ఎద్దడిని పరిశీలించేందుకు రాష్ట్ర కరువు నివారణ సహాయ కమీషనర్ శ్రీ సుశీల్ కుమార్ మంగళవారం తిరుపతికి వచ్చారు. కలెక్టరుతోను, రెవెన్యూ అధికార్లతోను ఆయన చర్చలు జరిపారు. పరిస్థితులను స్వయంగా పర్యవేక్షించారు.

'విశ్వామిత్ర' పుణ్యమా అని ఫైళ్లకు చెదలు

నెల్లూరు, ఏప్రిల్ 15(నవవార్త): విశ్వామిత్ర చిత్ర నిర్మాణంపై దానికి అక్రమంగా స్టేట్‌బ్యాంకు నుండి రు. 25 లక్షల ఋణం మంజూరు చేయించుకోడాన్ని మాజీ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి తన స్వగృహంలో గురువారం పత్రికా విలేకర్ల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

తొలుత అభ్యుదయ ట్రస్టు పేరుతో చిత్ర నిర్మాణం గావిస్తామని చెప్పిన శ్రీ రామారావు తరువాత ఎన్.టి.ఆర్. ట్రస్టు పేరుతో తన ముఖ్యమంత్రి హోదాతో బ్యాంకు నుండి పొందడం కేవలం వ్యక్తిగత లాభాపేక్షేనని ఆయన ఆరోపించారు.

తానే చిత్ర రచయిత, దర్శకుడు, ముఖ్యనటుడుగా నిర్మాణం గావిస్తున్న ఈ చిత్రంవల్ల ప్రజా సమస్యలకు సంబంధించిన 6 వేల పైళ్ళు ముఖ్యమంత్రి కరుణకు నోచుకోక చెదలు పడుతున్నాయని శ్రీ శ్రీనయ్య విమర్శించారు.

అయితే తాను గతంలో రెవిన్యూమంత్రిగా వున్నప్పుడు పదేపదే బహిరంగ సభల్లో అన్నగారు అభిమానుల కోసమైనా తిరిగి సినిమాల్లో నటించాలని, ఆంధ్ర ప్రజానీకాన్ని రంజింపజెయ్యాలని ఆయన మెప్పుకోసం బహిరంగంగా విజ్ఞప్తి చేసిన శ్రీ శ్రీనివాసులురెడ్డి ఇప్పుడు గొంతు మార్చుకొని ముఖ్యమంత్రి నటనను, ఆయన చిత్ర నిర్మాణాన్ని గావించడాన్ని విమర్శించడం విడ్డూరంగా వుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

స్పీకర్ లాలూచి

మొట్టమొదట తెలుగుదేశం పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అంతం అవుతుందని ఆక్రోశిస్తూ, సుమారు 70 మంది శాసనసభ్యుల్ని రెచ్చగొట్టి ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు వ్యతిరేకంగా వారిని వుద్యమానికి సమాయత్తపరచిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ టి. నారాయణరావు చివరికి వారినందరినీ బలి పశువుల్ని చేశారని, తన పదవి భద్రతకోసం డిప్యూటీ చీఫ్ మినిస్టర్ లేక ఇరిగేషన్ శాఖ మంత్రి పదవికోసం ముఖ్యమంత్రితో లాలూచి పడ్డారని ఆయన ఆరోపించారు.

ముఖ్యమంత్రి బంధువైన శ్రీ రమేష్‌కు చెందిన విజయా ఎలక్ట్రానిక్స్‌కు ప్రభుత్వ ధనం ఇరవై కోట్ల రూపాయల వ్యయంతో పద్దెనిమిదివేల ఐదువందల సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేయించారని ఆ సంస్థ అందులో ఏడు వందల ట్రాన్స్‌ఫార్మర్లను మాత్రమే వినియోగించుకుంటూ, మిగతా వాటిని దండగ్గా మూలపడేశారని ఆయన ఆరోపించారు. అట్లే ఆంధ్రా బ్రేవరేజస్ సంస్థ వినియోగార్థం కొనుగోలు చేసిన పన్నెండు కోట్ల రూపాయల విలువైన సీసాలు, క్రేట్లు వినియోగించకుండా మూలపడేశారని, కేవలం కమీషన్ కోసమే ఈ కొనుగోలు జరిగిందని ఆయన ఆ సమావేశంలో వెల్లడించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించిన రు. 50 కోట్లను ట్రెజరీలో జమచేయించడం ద్వారా హిందూ మతాన్ని హత్యచేసి శ్రీ రామారావు ఆ మతానికి తీవ్రద్రోహం చేసారని ఆయన అన్నారు.

బుద్ధ విగ్రహం కోసం పదికోట్లు వెచ్చించిన ముఖ్యమంత్రి మిగిలిన మతాలకు నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

తమిళనాడు ప్రభుత్వం నిధులు మంజూరు చెయ్యకపోతే తెలుగుగంగ కాల్వను రాష్ట్ర సరిహద్దువరకే త్రవ్వి ఆపేస్తామని తెలుగుగంగ ప్రత్యేక అధికారి శ్రీ రామకృష్ణయ్య ప్రకటన చెయ్యడం విడ్డూరంగా వుందని ఆయన విమర్శించారు.

ఇప్పుడు తెలుగుగంగ పథకం అంచనాలో తడిసిమోపెడై వెయ్యికోట్లకు చేరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సోమశిల రిజర్వాయర్‌లో 78 టి.యం.సి.ల నీటిని నిల్వవుండాలని, ఇందుకోసం రు. 27 కోట్ల భూసేకరణకై వ్యయపరచవలసి వుంటుందని ఆయన అన్నారు. ఈ విషయమై జిల్లా మంత్రిగాని, శాసనసభ్యులు గాని పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన తెలిపారు.

తిరుపతిలోని తన అల్లుడికి చెందిన విష్ణుప్రియ హోటల్‌ను శ్రీ బలరామిరెడ్డికి దాఖలు చెయ్యడంలో ముఖ్యమంత్రి కుటుంబీకుల స్వార్థం అపారంగా వుందని, ఈ మార్చి నెలాఖరుకు స్టేట్‌బ్యాంకు వారికి 48 లక్షల 82 వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఇరవై అయిదుపైసలు బాకీ చెల్లించాల్సి వుందని ఆయన అన్నారు.

అలాగే తెలుగుదేశం పార్టీ నుండి వైదొలిగిన మాజీలందరూ మూడో పార్టీ ఏర్పాటుకు సమాయత్తం కాకుండా కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి తెలుగుదేశం పార్టీ ఓటమికి కృషి చెయ్యవలసిందిగా మాజీలకు ఆయన సూచన ఇచ్చారు.

తెలుగుగంగ పనులు ఆగవు

నెల్లూరు, ఏప్రిల్ 15 (నవవార్త): తెలుగుగంగ ప్రాజెక్ట్ పనులను ఎట్టి పరిస్థితులలోనూ ఆపేది లేదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పాదలకురులో జరిగిన బహిరంగసభలోఆయన ప్రసంగించారు. ఈ ప్రాజెక్టు పై రాజకీయ నాయకులు చేసే ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని ఆయన విమర్శించారు.వీటిని నమ్మవద్దని మంత్రి ప్రజలను కోరారు. సభలో పాల్గొన్న రెవెన్యూ మంత్రి శ్రీ డి. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రజల్లో పేదరికం తొలగించడానికి, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. సభకు జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీ వై. శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ మంత్రి శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు, జెడ్.పి. చైర్మన్ శ్రీ డి. నరసింహారెడ్డిలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో కరువు ప్రాంతాల పరిశీలన

తిరుపతి, ఏప్రిల్ 15 (నవవార్త) : చిత్తూరు జిల్లాలోని కొన్ని కరువు ప్రాంతాలను సందర్శించి వచ్చిన రాష్ట్ర రిలీఫ్ కమీషనర్ శ్రీ సుశీల్ కుమార్‌కు జిల్లా కలెక్టరు శ్రీ సి. విశ్వనాథం వినతి పత్రాన్ని సమర్పిస్తూ తక్షణకర్తవ్యంగా మంచినీటి సరఫరాకు, పశుగ్రాసంకు రు. 4.8 కోట్లు కావాలసివున్నదని తెలిపారు.

ప్రాంతాల వివరాలను కమీషనర్‌కు కలెక్టరు వివరించారు.

తరగతుల బహిష్కరణ

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ.) విద్యార్థులు తమ డిమాండ్ల సాధనకై తరగతులను బహిష్కరించి రాస్తారోకో నిర్వహించారు.

పద్మావతి మహిళా మండలి సమావేశం

తిరుమల, ఏప్రిల్ 15 (నవవార్త) : తిరుమల తిరుపతి దేవస్థానం పద్మావతి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎ. కమలమ్మ ఆధ్వర్యంలో మహిళా మండలి సమావేశం జరిగింది. సుమారు అయిదు వందల మంది మహిళలు హాజరయ్యారు.

తిరుమలలో ప్రతివెలా తమ సమావేశాలు జరుపుకోడానికి, విశ్రాంతి తీసుకోడానికి వీలుగా ఒక భవనం ఏర్పాటు చేయాలని తిరుమల ఉపకార్య నిర్వహణాధికారి శ్రీ ఎన్. రమేష్ కుమార్‌ను సమావేశం కోరింది. భవనంలో చదువుకోడానికి వీలుగా అవకాశాలు కల్పించాలని వారు కోరారు.

మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనాలని సమావేశం నిర్ణయించింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : నేటి తెల్లవారుఝామున పశ్చిమ ఢిల్లీలోని షకుర్‌పుర వద్ద ఒక వ్యాను, ఆటో రిక్షాను ఢీకొని ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి ఆరుగురు గాయపడ్డారు.

జనరేటర్స్

రత్నం ఎంటర్‌ప్రైజెస్

నిరుద్యోగయువతీ,యువకులకు

నెలకు 750 రూ.ల వరకు సంపాదించటానికి అవకాశం!

మీకు ఎదుటి వారిని ఒప్పించ గల చొరవ, ఫలితాలు రాబట్టగల దీక్ష, పట్టుదలగా ఇచ్చిన పనిని సమర్థవంతంగా నెరవేర్చగలిగే ఆత్మవిశ్వాసం, విరివిగా ప్రయాణించుటలో ఆసక్తి, పని చేయుటలో చురుకుదనం, ఉత్సాహం వుంటే, "ఆంధ్రపత్రిక" ప్రచురణలకు "ప్రమోటర్"గా పని చేయుటకు మీరు అర్హులే!

కనీస విద్యార్హతగా ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన వారు, పూర్తి వివరములతో ఈ దిగువ అడ్రసుకు17-4-89వతేదీన, సాయంత్రం 5 గంటలకు స్వయంగా హాజరు కాగలరు.

ఏవిటి న్యూస్ పేపర్ మార్కెటింగ్ ప్రై. లిమిటెడ్
14-9-16, తిరుమలాపురం,
హనుమాన్ పేట, విజయవాడ-520 008

కార్వేటినగర ఆలయం టి.టి.డి.కి స్వాధీనం

తిరుపతి, ఏప్రిల్ 15 (నవవార్త) : ఇచ్చటికి 35 కి.మీ. దూరంలోని కార్వేటి నగరం వేణు గోపాల స్వామి దేవాలయ తాలూకు, ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీ వేణు గోపాల రావు తిరుమల-తిరుపతి దేవస్థానం కార్య నిర్వహణాధికారి శ్రీ సి.హెచ్. వెంకటపతి రాజుకు అందచేశారు. ఇప్పటినుంచి టి.టి.డి.వారిఆధ్వర్యంలోకార్యక్రమాలు జరుగుతాయి.ఈఆలయాన్ని టి.టి.డి. స్వాధీనం చేసుకొంది. ఈ కార్యక్రమం అనేక వేదపండితుల వేద మంత్రాలతోను, మేళతాళాలతో కోలాహలంగా జరిగింది.

అతిప్రాచీనమైన వేణుగోపాలస్వామి దేవాలయం విజయనగర రాజుల పరిపాలనలో అతి వైభంగా వెలుగొందింది. అని దేవాలయాల మంత్రి శ్రీకోళ్ళ అప్పలనాయుడు పేర్కొన్నారు. దేవాలయ భద్రత, పరిరక్షణ, ఆలయపునరుద్ధరణకుస్థానికులు తోడ్పడాలని ఆయన అభ్యర్థించారు.

చిత్తూరు జిల్లాను ఆదర్శ జిల్లాగ తీర్చిదిద్దాలని ఇందుకు టి.టి.డి. అన్ని విధాలసహాయసహకారానందచేయాలని, మంత్రి శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు తెలిపారు.

ఎన్నోఏండ్లు కృషిఫలితమే ఈ నాటికి టి.టి.డి. ఈ ఆలయాన్ని స్వాధీనం చేసుకోగలిగిందని, టి.టి.డి. పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ యస్. చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రస్థాయిలో 78 కళ్యాణమండపాలు మంజూరు కాగా, చిత్తూరు జిల్లాలో 14 ఏర్పాటవుతున్నాయని బాబు తెలిపారు. నగరి శాసనసభ్యుడు ఉపన్యసించారు. జెడ్.పి చైర్మన్ శ్రీ శ్రీనాథ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. సుబ్బయ్యకూడా పాల్గొన్నారు. తొలుత టి.టి.డి.ఆర్. ఓ. డా॥ రావుల సూర్యనారాయణ మూర్తి స్వాగతం పలికారు.

సహకార స్టోర్స్ స్వర్ణోత్సవాలు

తిరుమల-తిరుపతి దేవస్థానం సహకారస్టోర్సు స్వర్ణోత్సవాలు టి.టి.డి. సంగీత, నృత్య కళాశాలల్లో అతివైభవంగా జరిగాయి. సహకారశాఖ మంత్రి బి. సూర్యా రావు సభకు అధ్యక్షత వహించారు రాష్ట్రంలో ప్రస్తుతం 5వేల సింగల్ విండో సొసైటీలు 1100 సహకార స్టోర్సులు వున్నాయని మంత్రి తెలిపారు. టి.టి.డి. సహకార స్టోర్సు దినదినాభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచురించిన సావనీరును మంత్రి ఆవిష్కరించారు.

దేవాదాయశాఖ మంత్రి శ్రీ కోళ్ళ అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కొంత ఆలస్యంగా విచ్చేసిన ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. సుబ్బయ్య, ఉపన్యసిస్తూ సిబ్బంది సహకారంతో ఈ సంస్థ అత్యంతవున్నతి శ్రేణికి అందుకొందని తెలిపారు.

స్టోర్సు కార్యదర్శి కె.ఎస్. స్వామి సందేశాలు చదివి వినిపించారు. స్టోర్సు అధ్యక్షునిగా 14 ఏండ్లుగా వున్న టి.టి.డి.ఇ.ఓ. శ్రీ సి.హెచ్. వెంకటపతి రాజును, సీనియర్ వుద్యోగులను మంత్రి దుశ్శాలువులోను, మెమోంటోలతోనూ సన్మానించారు.

స్వర్ణోత్సవాల కమిటి చైర్మన్, టి.టి.డి. ట్రస్టు బోర్డు సభ్యుడగు శ్రీ ఎల్.వి. రామయ్య స్టోర్సు ప్రగతి నివేదికను చదివారు.

పురపాలకసంఘకార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాకిచెర్ల మునిరత్నం, ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

అన్ ఎయిడెడ్ కళాశాలల సిబ్బంది గోడు

పర్చూరు, ఏప్రిల్ 15 (నవవార్త) : ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాలలో తమ సమస్య పరిష్కారం అవుతుందని ఆశించిన ప్రకాశం జిల్లా అన్ ఎయిడెడ్ కళాశాల సిబ్బంది నిరాశకు లోనయ్యారని అన్‌ఎయిడెడ్ కళాశాల కార్యాచరణ కమిటీ కార్యదర్శి, స్థానిక అంజి రెడ్డి కళాశాల స్టాఫ్ సెక్రటరీ, శ్రీ ఇ. లక్ష్మి ప్రసాద్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వం కాని, శాసనసభ్యులు కాని, చివరికి ప్రతిపక్షాలు కాని అన్‌ఎయిడెడ్ విద్యా సంస్థల సిబ్బంది ఇబ్బందుల గురించి చర్చించకపోవటం దురదృష్టకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

148 జూనియర్ కళాశాలల్లో 53 డిగ్రీ కళాశాలల్లో పనిచేసే వేలాది మంది ఉద్యోగులు నామ మాత్ర జీతాలతో జీవితాలను అతిదుర్భరంగా గడుపుతున్నారని, ప్రభుత్వ ఎయిడ్ కోసం ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు.

ఐదేళ్లు పూర్తి చేసిన సంస్థలకు గ్రాంటు ఇవ్వగలమన్న ప్రభుత్వ వాగ్దానం ఏమైనట్లని వారు ప్రశ్నించారు.

విద్యా సంస్థల యజమానులు మరికొన్ని షరతులు పూర్తి చేయాలనే మిషతో జాప్యం చేయటం వేలాది మంది జీవితాలతో చెలగాటమాడటమేనని వారు అన్నారు.

ప్రభుత్వ వాగ్దానం మేరకు అన్ ఎయిడెడ్ కళాశాలలకు తక్షణం గ్రాంటును విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అక్రమంగా సిమెంట్ కొన్న ఉద్యోగి పట్టివేత

తిరుమల, ఏప్రిల్ 15 (నవవార్త)ః మొదటి హాట్ రోడ్డు పని కోసమని సిమెంట్ బస్తాలు ఇస్తే టి.టి.డి కంట్రాక్టర్ వాటిని టి.టి.డి ఉద్యోగికి అక్రమంగా అమ్మివేసిన ఉదంతం తెలిసింది. టి.టి.డి కంట్రాక్టర్ వెంగలాయ చెట్టికి పని నిమిత్తం 1400 సిమెంట్ బస్తాలను ఇచ్చారు. అయితే ఆయన వాటిని దేవస్థానం వర్క్ ఇన్‌స్పెక్టర్‌ఎం.కె.సోమయ్యకుఅమ్మేశారు ఈ విషయం టి.టి.డి కార్య నిర్వహణాధికారి దృష్టికి రాగా, ఆయన విచారణ జరపడంతో, అసలు విషయం బయటపడింది. అక్రమంగా కొన్న సిమెంట్‌తో సోమయ్య బైరాగి పట్టెడలో ఇల్లు నిర్మిస్తున్నాడు. దేవస్థానం అధికారులు ఇంటికి సీలువేసి సోమయ్య మీద కేసు పెట్టారు. ఈ విషయమై ఇ.ఓని ప్రశ్నించగా, సోమయ్యను సర్వీసు నుండ తొలగిస్తామని చెప్పారు.

వృద్ధుడి ఆత్మహత్యా యత్నం

తిరుమలలోని కల్యాణ కట్టముందు ఆర్. కిషన్ రాజు అనే అరవయ్యేళ్ళ వృద్ధుడు ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. ఆసమ్మారక స్థితిలో ఉన్న ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. తన చావుకు ఎవరూ కారణం కాదని, రోజు రోజుకూ దృష్టి తగ్గి పోతున్నందుకు చచ్చిపోవాలను కొంటున్నానని, తన ఫోటోను ఇంగ్లీషు పేపరులో వేయాలని కోరుతూ రాసిన ఒక చీటీని ఆయన జేబులో కనుగొన్నారు.

పంచాయితీ నిధులు హరిస్తున్న ప్రభుత్వం

రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం గ్రామాభ్యుదయానికి తోడ్పడే పంచాయితీ నిధులను హరించి వాటి అభివృద్ధికి తోడ్పడాల్సిందిపోయి కుంటుపడేట్లు చేస్తున్నదని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సత్య నారాయణ ఒక ప్రకటనలో విమర్శించారు.

వృత్తి పన్ను ద్వారా పంచాయితీకి లభించే ఆదాయాన్ని ప్రభుత్వ పరం చేయాలని వినోద పన్నురూపేణా పంచాయితీకి వచ్చే ఆదాయంలో కొంత భాగంలపై ఆంక్షలు విధించాలని ప్రభుత్వంనిర్ణయించినట్లు ఆయన తెలిపారు. దీన్ని వెంటనే నిలిపివేయాలని ఆయన కోరారు.

ఇటీవల పోలీసుల చేతచిక్కి ఇల్లెందు పోలీసుస్టేషన్‌లో చెల్లి చేసుకున్న నక్సలైట్ జంట

శీనయ్యకు స్వాగతం | పలకని కాంగ్రెస్

నెల్లూరు, ఏప్రిల్ 15 (నవవార్త): ఢిల్లీలో కేంద్ర నాయకుల సంప్రదింపులతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని తొలిసారిగా గురువారంనాడు తన స్వంత జిల్లా నెల్లూరు విచ్చేసిన సందర్భంగా స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ వారు లేకపోవడం గమనార్హం.

కేవలం నాలుగు వందల మందికి అటుఇటుగావున్న కార్యకర్తలు మాత్రమే ఆయన స్వాగత సన్నాహానికి సిద్ధపడ్డారు. ఇందులో అత్యధికులు ఆయన పోటీచేసి గెలిచిన కోవూరు నియోజకవర్గ వాసులే. ఇందులో కోవూరు మండలాధ్యక్షుడు శ్రీ పిచ్చుక రమణయ్య తదతరులు వున్నారు.

హాస్టల్ విద్యార్థుల క్రీడోత్సవాలు

వెంకటగిరి, ఏప్రిల్ 15 (నవవార్త) : ఆత్మకూరు, అనుమ సముద్రం పేట, అనంత సాగరం మండలాల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు విద్యార్థినీ విద్యార్థుల క్రీడోత్సవాలు సోమవారంనాడు ప్రారంభమయ్యాయి.

ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లారెడ్డి కృష్ణారెడ్డి జ్యోతి వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు.

విద్యార్థులు భుక్తికోసమే వసతి గృహాల్లో చేరారనే దురభిప్రాయాన్ని తొలగించడానికి విద్యాబోధనతోపాటు క్రీడలలో కూడా శిక్షణ ఇవ్వాలని, ఆయన వార్డెనులను కోరారు.

ఆత్మకూరు శాసన సభ్యులు డాక్టర్ బి. సుందరరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

అనంతసాగరం, అనుమ సముద్రం పేట మండలాధ్యక్షుడు శ్రీ వి. వెంకట్రాజు, ఆత్మకూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చలమయ్య పాల్గొన్నారు.

భరద్వాజ మృతికి సంతాపం

తత్వవేత్త, ప్రముఖ రచయిత ఆచార్య భరద్వాజ మృతికి వెంకటగిరి షిర్డీ సాయిబాబా కమిటీ వారు సంతాపం వ్యక్తం చేశారు.

44 బావులు మంజూరు

వెల్లకూరు మండలంలో 'జీవనధార పథకం' కింద 44 బావులు మంజూరయ్యాయని మండల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

లారీలు ఢీ కొని క్లీనరు మృతి

వెంకటగిరి, ఏప్రిల్ 15 (నవవార్త) : జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీ కొనగా లారీ క్లీనర్ శ్రీ ప్రకాష్ (25) అక్కడికక్కడే మరణించినట్లు తెలిసింది.

తడ మండలంలోని బొడలంగాల పాడు గ్రామం వద్ద ఖమ్మం నుండి మద్రాసుకు వెళ్తున్న ఒక లారీ మద్రాసు నుండి గూడూరు వెళ్తున్న లారీని ఢీ కొనగా ఒక లారీ వంతెన గోడను గుద్ది వంతెనపైనుంచి 8 అడుగులు లోతున్న కాలువలో పడిపోయింది. లారీ డ్రైవర్ గాయాలతో తప్పించుకోగలిగాడు కాని క్లీనర్ మరణించాడు.

తడ ఎస్.ఐ. శ్రీ ఎమ్. రజనీకాంత రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

దంపూరు హత్యకేసులో 7గురు అరెస్టు

విడవలూరు మండలంలోని దంపూరు గ్రామంలో ఈనెల 2వ తేదీన జరిగిన శ్రీపర్వతుర్లు చిన్నయ్య హత్య కేసుకు సంబంధించి పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు.

ఆతుకూరి వెంకటేశ్వర్లు, పి. కుప్పయ్య,ఎ. రమణయ్య, ఎ.వెంకయ్య, ఎ. వేమయ్య, ఎస్. మోహన రావు అరెస్టయిన వారిలో వున్నారు.

ఇంకా 16 మంది నిందితులను అరెస్టు చేయాల్సివుందని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

దంపూరు గ్రామ సర్పంచ్ శ్రీ ఎ. వెంకట రమణా రెడ్డి కేసులో ప్రధమ నిందితుడు కావడంతో జిల్లా కలెక్టరు ఆయనను మూడు నెలలపాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు.

దక్షిణమధ్యరైల్వే
నోటిఫికేషన్

నల్గొండ మీదుగా సికిందరాబాద్ మరియు గుంటూరుల మధ్య ఒక ఫాస్ట్ పాసింజర్ రైలు.

నడికుడి స్టేషన్ వద్ద బ్రాడ్‌గేజ్ నుండి మీటర్‌గేజ్‌కు మారు విధంగా లీలీనగర్, నల్గొండ మరియు నడికుడి మీదుగా సికిందరాబాద్ మరియు గుంటూరులమధ్య ఒక ఫాస్ట్ పాసింజరు రైలు 1989 ఏప్రిల్ 19వ తేదీ బుధవారం నుండి ప్రవేశపెట్టి, యీ క్రింది వేళల ప్రకారం నడుపబడును.

351ఫాస్ట్‌పాసింజర్		స్టేషన్లు	352ఫాస్ట్‌పాసింజర్	
08.30	పోక	సికిందరాబాద్	రాక	17.25
09.12	పోక	లీలీనగర్	పోక	16.30
10.25	పోక	నల్గొండ	పోక	14.54
12.30	రాక	నడికుడి	పోక	13.05
254పాసింజర్			253పాసింజర్	
12.45	పోక	నడికుడి	రాక	12.25
15.20	రాక	గుంటూరు	పోక	09.45

పైన చెప్పిన రైళ్లు ప్రవేశపెట్టుటకై ప్రస్తుతం నడుస్తున్న 351/352 సికిందరాబాద్- మిర్యాలగూడా పాసింజరు రైళ్లను నడికుడి వరకు నడుపబడును. ఈ రైళ్లు సికిందరాబాద్ మరియు మిర్యాలగూడాల మధ్య అన్ని స్టేషన్లలోనూ, మిర్యాలగూడా మరియు నడికుడిల మధ్య విష్ణుపురం వద్దమాత్రమే నిలుచును. నం.లు 253/ 254 పాసింజర్లు గుంటూరు-నడికుడి సెక్షన్‌లో బండారుపల్లి, వెదకూరపాడు, సత్తెనపల్లి మరియు పిడుగు రాళ్ల స్టేషన్ల వద్ద నిలుచును. పై సర్వీసు ప్రవేశపెట్టినందుకు సర్వసన్నాహాలు విజయవాడ డివిజన్‌లోని కొత్త క్రింది రైళ్లకు 19-4-89 నుండి మార్చబడును.

నం. 265 గుంటూరు-మాచెర్ల పాసింజరు గుంటూరు నుండి 08.30 గంటలకు బదులు 08.10 గంటలకు బయలుదేరి మాచెర్లకు 13.55 గంటలకు బదులు 13.20 గంటలకు చేరును.

నం. 266 మాచెర్ల- గుంటూరు పాసింజరు రైలు మాచెర్ల నుండి 11.05 గంటలకు బదులు 11.45 గంటలకు బయలుదేరి, గుంటూరుకు 16.15 గంటలకు బదులు 17.00 గంటలకు చేరును.

నం. 264 మాచెర్ల- గుంటూరు పాసింజరు రైలు 04.05 గంటలకుబదులు 03.25 గంటలకు బయలుదేరి, గుంటూరుకు 09.20 గంటలకు బదులు 9.00 గంటలకు చేరును.

నం. 263 రైలు గుంటూరు నుండి 03.15 గంటలకు బదులు 03.40- గంటలకు బయలుదేర

గుంటూరులో బాల్ బాడ్మింటన్ పోటీలు

(విశ్వేశ్వరరావు)

గుంటూరు, ఏప్రిల్ 15 : స్థానిక ఎన్.జి.జి.ఓ. హోమ్‌లో రాష్ట్ర స్థాయి ఫైనల్స్ బాల్ బాడ్మింటన్ పోటీలు 14న ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు 16 వరకు జరుగుతాయని ఈ పోటీల కార్య నిర్వాహక అధ్యక్షుడు శ్రీ జె. జక్రయ్య తెలిపారు. 14 ఉదయం 9 గంటలకు పోటీల ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా క్రేన్ వక్కపాడి అదినేత శ్రీ గ్రంధి సుబ్బారావు, సభాధ్యక్షులుగా రోడ్లు భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీ వి. హెచ్. సత్యనారాయణ పాల్గొన్నారు. అమరావతి బాల్ బాడ్మింటన్ సంఘ అధ్యక్షులు డాక్టర్ జి. సీతారామయ్య శ్రీ పి. కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా ఎన్.జి.జి.ఓ. అధ్యక్షులు శ్రీ జె. జక్రయ్య, పట్టణ అధ్యక్షులు శ్రీ వి. సీతారామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు. నిర్వాహక సంఘ కార్యదర్శి శ్రీ డి.ఎల్.వి. ప్రసాద్, వ్యవస్థాపకులు శ్రీ శంకరరావు తదితరులు పర్యవేక్షించారు.

సభలో డాక్టర్ సీతారామయ్య, శ్రీ పి. కోటేశ్వరరావు శ్రీ సీతారామశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు. జాతీయ పతాకాన్ని శ్రీ పి. కోటేశ్వరరావు, ఎన్.జి.జి.ఓ. సంఘ పతాకాన్ని శ్రీ వి. సీతారామశాస్త్రి ఆవిష్కరించారు. పోటీల నిర్వాహక కమిటీ అధ్యక్షులు శ్రీ జక్రయ్య, ఈ పోటీలలో 64 టీములు పాల్గొంటున్నాయన్నారు.

ఈ పోటీల ఏర్పాట్లను డా. చంద్రశేఖర్, గుంటూరు హిందూ కాలేజి ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఎమ్. నాగేశ్వరరావు, శ్రీ డి. ఎల్.వి. ప్రసాద్, మోహన్ ప్రభృతులు పర్యవేక్షిస్తున్నారు.

మొదటగా అమరావతి, నర్సాపురం జట్లుకు ఎగ్జిబిషన్ మ్యాచ్‌ని ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో నర్సాపురం జట్టు విజయం సాధించింది.

మొదటి రోజు పోటీలలో అమరావతి జట్టు, భవానీపురం విజయవాడ జట్టుపై 29-6, 29-4, స్కోరుతో, యూత్ అసోసియేషన్ తాడికొండ జట్టు, నాగయ్య ఫ్రెండ్స్ నర్సాపురం జట్టుపై 26-29, 29-27, 29-21 స్కోరుతో గెలుపొందాయి.

మధ్యాహ్నం జరిగిన మరొక మ్యాచ్‌లో నాగయ్య ఫ్రెండ్స్ నర్సాపూర్ జట్టు, వి.టి.ఎస్. కొండవల్లి జట్టుపై 29-9, 29-14 స్కోరుతో, టి.ఎన్.సి. తెనాలి జట్టు యూత్ అసోసియేషన్ తాడికొండ జట్టుపై 29-26, 28-29, 29-6 స్కోరుతో గెలిచాయి.

భవంతిలో బాంబు ప్రేలుడు

శ్రీనగర్, ఏప్రిల్ 15 : గత రాత్రి ఇక్కడ అమర్‌సింగ్ కాలేజీ సమీపంలోని ఎన్. సి. సి. ప్రధాన కార్యాలయంవున్న భవంతిలో పెద్ద బాంబు ప్రేలుడు సంభవించి భవంతికి తీవ్ర నష్టం సంభవించింది.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణ

తిరుపతి, ఏప్రిల్ 15 (నవవార్త) : రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ గత మార్చి 31 వరకు 533 పారిశ్రామిక యూనిట్లకు రు.2077 కోట్లు పెట్టుబడులకు వెచ్చించిందని 3.5 లక్షల మందికి వుద్యోగాలు లభించాయని ఎ.పి.ఇ.డి.సి. చైర్మన్ శ్రీ కరణం రామచంద్రరావు (శాసనసభ్యుడు) తెలిపారు.

స్థానిక మయూరి హోటలులో జరిగిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల శిక్షణాశిబిరం ప్రారంభసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి మూడు ప్రాంతాలలో వ్యాపించిందని, ప్రత్యేకంగా రాయలసీమ లోని 4 జిల్లాలను, విశాఖపట్నం, అనంతపూర్, కర్నూలు, కడప జిల్లాల్లో 78 యూనిట్లకు రు.255 కోట్లు వెచ్చించామని 17,926 మందికి వుద్యోగాలు లభించాయని ఆయన తెలిపారు.

4 జిల్లాల పారిశ్రామిక వేత్తలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎ.పి.ఇ.డి.సి. ఉపాధ్యక్షుడు యం.డి. తా. వై. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు.

సెమీఫైనల్స్‌లో సల్గోకర్

కోయంబత్తూరు, ఏప్రిల్ 15 : ఇక్కడ జరుగుతున్న 13వ ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో గోవాకు చెందిన సల్గోకర్ జట్టు సెమీఫైనల్స్‌లో ప్రవేశించింది. శుక్రవారంనాడు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో సల్గోకర్ జట్టు 1-0 స్కోరుతో శక్తివంతమైన ఎమ్.ఆర్.ఎఫ్. జట్టును ఓడించింది. ఆట ప్రారంభమైన ఎనిమిదవ నిమిషంలో సల్గోకర్ జట్టులోని బ్రూనోకొంటినో గోల్ సాధించి తన జట్టుకు ఆధిక్యత సాధించిపెట్టాడు. ఆట ద్వితీయార్ధంలో ఇరుజట్లు ప్రతిభావంతంగా ఆడినప్పటికీ గోల్ సాధించలేకపోవడంతో సల్గోకర్ జట్టు 1-0 స్కోరుతో గెలుపొందింది. ఈ మ్యాచ్ ఆద్యంతమూ రసవత్తరంగా సాగింది.

చివరి పది నిమిషాల ఆటలో ఎమ్.ఆర్.ఎఫ్. జట్టు స్కోరును సమం చేసేందుకు విశ్వప్రయత్నం చేయటంతో ఉత్కంఠత చోటుచేసుకొంది. అయితే సల్గరక్ డిఫెండర్లు ఎమ్.ఆర్.ఎఫ్. జట్టు ప్రయత్నాలను త్రిప్పికొట్టారు.

కలకత్తాకు చెందిన మోహన్-బగాన్, గోవాకు చెందిన డెంపో స్పోర్ట్స్‌క్లబ్ జట్లమధ్య శుక్రవారం జరిగిన మరొక క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది. నిర్ణీత సమయంలో ఇరుజట్లు గోల్ సాధించలేకపోయాయి.

ఫైనల్స్‌లో పశ్చిమ రైల్వే

విశాఖపట్నం, ఏప్రిల్ 15 : స్థానిక పోలీస్ స్టేడియంలో జరుగుతున్న ఆరవ ఫెడరేషన్ కప్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పురుషుల విభాగంలో పశ్చిమ రైల్వే జట్టు ఫైనల్స్‌కు చేరుకొంది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్స్‌లో పశ్చిమ రైల్వే జట్టు 90-57 స్కోరుతో హైదరాబాద్‌కు చెందిన డి.బి.ఎ. జట్టును ఓడించింది. పశ్చిమ రైల్వే జట్టు ఫైనల్స్‌లో పశ్చిమ కమాండ్ జట్టుతో తలపడుతుంది. పశ్చిమ కమాండ్ జట్టు సెమీస్‌లో 73-69 స్కోరుతో కేరళ పోలీస్ జట్టును ఓడించింది.

పశ్చిమ రైల్వే జట్టులోని రామ్‌కుమార్ 31 పాయింట్లు సాధించి తన జట్టు విజయానికి దోహదం చేశాడు.

హుయావో బాంగ్ అస్తమయం

లండన్, ఏప్రిల్ 15: చైనా కమ్యూనిస్టు పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ హుయావో బాంగ్ శనివారంనాడు తీవ్రమైన గుండెపోటుతో మరణించినట్లు ది న్యూచైనా న్యూస్ ఏజెన్సీని ఉటంకిస్తూ బి.బి.సి. పేర్కొన్నది. శ్రీ హుయావో బాంగ్ వయస్సు 73 సంవత్సరాలు.

28నుండిభీమవరంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

భీమవరం, ఏప్రిల్ 15 (నవవార్త): భీమవరం ప్రెండ్ అసోసియేషన్ వాలీబాల్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి 30 వరకు స్థానిక డి.ఎన్.ఆర్. కాలేజీ గ్రౌండ్స్‌లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతాయని జిల్లా వాలీబాల్ కార్యదర్శి శ్రీ జి. నారాయణరాజు తెలియజేశారు.

అఫ్కా బహుమతి

నెల్లూరు, ఏప్రిల్ 15 (నవవార్త): రాష్ట్రస్థాయిలో నెల్లూరు జిల్లా అఫ్కా వారు నిర్వహించిన కవితల పోటీలో గుంటూరుకు చెందిన శ్రీ అడిగోపుల వెంకటరత్నం 'ప్రాసిన' అద్దెకు ఇవ్వబడును' కవిత తృతీయ బహుమతి పొందిందని అఫ్కా కార్యదర్శి శ్రీ పి.వి. సతీష్‌కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

మండపం (చిత్రకూటం)లో ఆదివారంనాడు జరిగే అఫ్కా ప్రథమ వార్షికోత్సవ సభలో ఈ బహుమతిని అందజేస్తారని ఆయన తెలిపారు.

'ఉద్యోగరత్న' 'టైగర్ ఆఫ్ ఎ.ఐ.ఎమ్' 'వంశీ' అవార్డుల గ్రహీత 'శ్రీ రమేష్ గెల్లి' వైశ్యాబ్యాంక్ చైర్మన్ గారికి సుస్వాగతం.

'శ్రీ రమేష్ గెల్లి' గారు 1983 లో వైశ్యాబ్యాంకు చైర్మన్‌గాను, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గాను పదవీ బాధ్యతలను స్వీకరించి బ్యాంక్‌లో వినూత్నపద్ధతులను ప్రవేశ పెట్టారు. బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సహకార సద్భావాలతో డిపాజిట్ల పెంపుదల, శాఖోపశాఖల విస్తరణ, క్రమ శిక్షణా యుత కార్యనిర్వహణను సాధించి 1985 నాటికే ప్రైవేట్ రంగ బ్యాంకులలో వైశ్యాబ్యాంకును ప్రథమ స్థానాన్ని చేరునట్లు చేశారు. నాటి నుండి నేటి వరకు అదే స్థానాన్ని నిలబెట్టాంరంటే అది 'శ్రీ రమేష్ గెల్లి' గారి సామర్థ్యమునకు నిదర్శనము. బ్యాకింగ్ రంగములో 'శ్రీ రమేష్ గెల్లి' గారు సాధించిన విజయాలు అమలు పరచిన వినూత్న ప్రయోగాలు ఆయనకు ఎనలేని పేరును తెచ్చిపెట్టి, "ఉద్యోగరత్న", "ది టైగర్ ఆఫ్ ఎ.ఐ.యమ్." "వంశీ", అవార్డులను సంపాందించి పెట్టాయి. ముఖ్యంగా బలహీన వర్గాల వారికి, చిన్న చిన్న వర్తకులకు సేవలందించటంలో "వైశ్యా బ్యాంక్" ముందడుగు వేస్తున్నది.

ఇన్ని విజయాలకు మూలకారకుడైన 'శ్రీ రమేష్ గెల్లి' గారు నరసరావుపేట విచ్చేయు శుభ సందర్భమున

పట్టణ ప్రజల స్వాగతం - సుస్వాగతం

సన్మానితులు: శ్రీ రమేష్ గెల్లి గారు

నేడే అభినందన సభ

శ్రీ రమేష్ గెల్లి గారికి

(చైర్మన్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్)

ఉదయం గ. 10.30 ని॥ లకు నరసరావుపేట,

శ్రీ పట్టాభిరామ స్వామి వారి దేవాలయంలో

ముఖ్య అతిథి :డా. కోడెల శివ ప్రసాదరావు M.L.A.

(మాజీ రాష్ట్ర హోమ్ శాఖామాత్యులు)

జ్యోతి ప్రజ్వలన : శ్రీ కోసూరి రంగారావు

మునిసిపల్ చైర్మన్, నరసరావు పేట

సభాధ్యక్షులు: శ్రీ వనమా సుబ్బారావు

అధ్యక్షులు, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ కమిటి, నరసరావుపేట,

ప్రారంభోపన్యాసకులు:

శ్రీ మేళ్ళ చెర్వు వీరాంజనేయులు

(ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి)

ఇట్లు

ఆతిధ్య సంఘము

నరసరావుపేట

ముఖ్య అతిథి: డా॥ కోడెల శివప్రసాదరావు M.L.A.

(మాజీరాష్ట్ర హోం శాఖా మాత్యులు)

వ్యాఖ్యాత శ్రీ M.R.K. మూర్తి నరసరావు పేట

ఛాంబర్ ఆఫ్ కామర్సు &ఇండస్ట్రీ,
నరసరావుపేట
అధ్యక్షులు: శ్రీ కులవాయి రాజేంద్ర ప్రసాద్
ప్రధాన కార్యదర్శి : శ్రీ అత్తులూరి వెంకటేశ్వర్లు

శ్రీ తిరుమల ఫర్టిలైజర్సు
ప్రొప్రయిటర్సు : కోడూరి సుబ్బారావు సన్స్
దొడ్ల వెంకట క్రిష్ణారావు & కంపెని,
నరసారావుపేట ఫోన్ : 75

ధనలక్ష్మి రైస్ & బాయిల్డ్ రైస్ మిల్
ఫోన్ : 394
రెడ్డి ఉమామహేశ్వరరావు
పెనుగొండ వెంకటేశ్వరరావు&కంపెనీ
నరసరావుపేట.

మద్ది రామబ్రహ్మానందరావు & సన్సు
ఫోన్ : 621
నరసరావుపేట

మార్కండేశ్వర ఫర్టిలైజర్సు&
ఇన్‌సెక్టిసైడ్సు ఫోన్ : 318
మే । పా॥ కొత్తమాసు సుబ్బారావు నరసరావుపేట

సప్తగిరి ఎంటర్ ప్రైజెస్ ఫోన్ : 311
మే॥పా॥ ఎస్.వి. రామకోటేశ్వరరావు
నరసరావుపేట

సుబ్రహ్మణ్యేశ్వర ఫర్టిలైజర్సు
ఫోన్ : 262
మే । పా॥ తవ్వా సుబ్బారావు నరసరావుపేట

మహేశ్వరి మెడికల్ కార్పొరేషన్
ఫోన్ : 306
మే॥ పా॥వై సూర్య ప్రకాశరావు, నరసరావుపేట

వెంకటేశ్వర మెడికల్ కార్పొరేషన్
ఫోన్ : 176
నరసరావుపేట

బాలక్రిష్ణా రైస్ మిల్ ఫోన్ : 195
కంట్రాక్టర్సు : నరిబూరు బసవ సుబ్రహ్మణ్యం
బొలిశెట్టి ప్రభాకర రావు &కంపెని, నరసరావుపేట

శ్రీ లక్ష్మీ గణపతి రైస్ ఫ్లోర్ మిల్
ఫోన్ : 443
మే । పా॥ ఊటుకూరి వెంకట సత్యనారాయణ,
నరసరావుపేట

శ్రీ రేఖా రైస్&ఫ్లోర్ మిల్
ఫోన్ : 688
కంట్రాక్టర్సు: శారదా రైస్ వర్కింగ్ కంపెని
మే । పా॥ పాదర్తి గరటయ్య, లింగంగుంట్ల

ది వైశ్యా బ్యాంకు లిమిటెడ్
నరసరావుపేట మేనేజర్ & స్టాఫ్

రాజ్యలక్ష్మి డాల్ మిల్
ఫోన్ : 365
ప్రొ॥ రామిశెట్టి జగన్నాధరావు, నరసరావుపేట

దుర్గా డాల్&ఆయిల్ మిల్
ఫోన్ : 796
చిలకల కోటేశ్వర రావు ,నరసరావుపేట

విజయ ఆయిల్ ప్రొడ్యూసర్స్
ఫోన్ : 13
మే । పా॥ వేముల రామకోటయ్య, నరసరావుపేట

వెంకటరమణ కాటన్&ఆయిల్ మిల్
ఫోన్ : 42
మే । పా॥ వెలుగూరి రామలింగయ్య, నరసరావుపేట

గాయిత్రి మెడికల్ ఏజన్సీస్
ఫోన్ : 440
మే॥ పా॥ కొలిశెట్టి బాబు రావు, నరసరావుపేట

ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్,
కొండకావూరు, మేనేజర్ & స్టాఫ్

మారుతి ఎంటర్ ప్రైజెస్
ఫోన్ : 843
మే॥ పా॥ K. రాఘవ రావు, నరసరావుపేట

Safe Pharmaceuticals(P) LTD
Phone: 588
Mg. Dir: Dr. Y Venkata Rao,నరసరావుపేట

విజయదుర్గ కన్‌స్ట్రక్షన్స్
ఫోన్ : 727
పార్టనర్ : దివ్వెల జగన్నాధరావు, నరసరావుపేట

కొల్లా రామమూర్తి
ఫోన్ : 316
పెయింట్సు&హార్డ్‌వేర్ మర్చంట్సు, నరసరావుపేట

ఊటుకూరి వెంకటనారాయణ
ఫోన్ : 110
హోల్‌సేల్ ఫ్యాన్సీ డీలర్సు, నరసరావుపేట

బత్తుల వెంకటరత్నం
ఫోన్ : 227
ఎడిటర్ : ఆంధ్ర వెలుగు

K.సూర్యనారాయణ రెడ్డి
ఫోన్ : 27
అడ్వకేట్, నరసరావుపేట

నాగసరపు రామారావు
ఫోన్ : 109
ధర్మకర్త : శ్రీ పట్టాభిరామ స్వామి వారి దేవస్థానము,
నరసరావుపేట

బొలిశెట్టి రామ్మోహన రావు
కార్యదర్శి : పొట్టి శ్రీరాములు సేవా సమితి,
నరసరావుపేట

K.V.R. సుబ్రహ్మణ్యం
శ్రీనివాస స్టీల్ షోరూం, నరసరావుపేట

శ్రీ లక్ష్మీ ప్రింటర్సు
ఫోన్ : 970
ప్రొ॥ P. రామకృష్ణ నరసరావుపేట

ది క్లాత్ మర్చంట్సు అసోసియేషన్
నరసరావుపేట
అధ్యక్షులు : శ్రీ వనమా సుబ్బారావు
కార్యదర్శి : శ్రీ అత్తులూరి వెంకటేశ్వర్లు

ది జనరల్ మర్చంట్సుఅసోసియేషన్స్,
నరసరావుపేట
అధ్యక్షులు : పెనుగొండ వెంకటేశ్వర రావు
కార్యదర్శి : ఊటుకూరి వెంకట కృష్ణారావు

ది ఫర్టిలైజర్ మర్చంట్సు అసోసియేషన్
నరసరావుపేట
అధ్యక్షులు : గ్రంధి వెంకటేశ్వర్లు
కార్యదర్శి : చీతిరాల వెంకటేశ్వర్లు

ది స్టీల్ & బ్రాస్ మర్చంట్సు
అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : కూచిమంచి వెంకట రాఘవ రావు
కార్యదర్శి : N.L.H.V.రత్నారావు

ది రెడీమేడ్ డీలర్సు అసోసియేషన్
నరసరావుపేట
అధ్యక్షులు : కొత్త శంకర రావు
కార్యదర్శి : దివ్వెల నాగేశ్వర రావు

ఎలక్ట్రికల్స్ & ఎలక్ట్రానిక్స్ డీలర్సు
అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : షేక్ హుస్సేన్
కార్యదర్శి : K.లోకనాధరావు

ది ఐరన్ & హార్డువేర్ మర్చంట్సు
అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : మద్దాల సుబ్బారావు
కార్యదర్శి : మద్దాల కృష్ణారావు

ది నరసరావుపేటవెండి-బంగారు నగల
వర్తక సంఘం, నరసరావుపేట
అధ్యక్షులు : కపిలవాయి విజయ కుమార్
కార్యదర్శి : వెలుగోటి పిచ్చి రెడ్డి

ది హోటల్ ఓనర్సు అసోసియేషన్,
నరసరావుపేట
అధ్యక్షులు : ఐలూరి వేణు గోపాల్
కార్యదర్శి : నూతంగి నారాయణ

ది పట్టణ ఆర్యవైశ్య సంఘం
నరసరావుపేట
అధ్యక్షులు : ఊటుకూరి వెంకట సత్యనారాయణ
కార్యదర్శి : బూర్లగడ్డ నాగభూషణం

జ్యోతి డాల్ మిల్ ఫోన్ : 362
మండవ పూర్ణచంద్రరావు కంపెని, నరసరావుపేట

వైన్ మర్చంట్సు అసోసియేషన్,
నరసరావుపేట

I టౌన్ కిరాణా మర్చంట్సు
అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : మాజేటి సాంబశివ రావు
కార్యదర్శి : పెండేల పుండరీకాక్షుడు

నవభారత యువజన సంఘం,
నరసరావుపేట
అధ్యక్షులు : M.V.N సుబ్రహ్మణ్యం
కార్యదర్శి : రెడ్డి హరనాధ బాబు

మండల ఆర్యవైశ్య సంఘం,
నరసరావుపేట
అధ్యక్షులు : అనుమోలు నారాయణ రావు,అడ్వకేట్
కార్యదర్శి : P.V.నారాయణ

II టౌన్ కిరాణా మర్చంట్సు
అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : చిలకల కోటేశ్వర రావు
కార్యదర్శి : కోట నారాయణ

రాఘవ మెడికల్ కార్పొరేషన్
ఫోన్ : 59 నరసరావుపేట

పొట్టి శ్రీరాములు సేవాసమితి
నరసరావుపేట
అధ్యక్షులు : M.V. ఆంజనేయులు
కార్యదర్శి : బొలిశెట్టి రామ్మోహన రావు

ది నరసరావుపేట తాలూకా కెమిస్టు &
డ్రగ్గిస్టు అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : Y.Ch. కోటేశ్వర రావు
కార్యదర్శి : M.C.భాషా

దినరసరావుపేట తాలూకా రైస్ మిల్లర్సు
అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : పాల్వాది ఆదినారాయణ

ది నరసరావుపేట తాలూకా ఆయిల్
మిల్లర్సు అసోసియేషన్, నరసరావుపేట
అధ్యక్షులు : మిరియాల నరహరిరావు
కార్యదర్శి : పొట్టి వీరాంజనేయులు

ది నరసరావుపేట తాలూకా
డాల్ మిల్లర్సు అసోసియేషన్,
నరసరావుపేట
అధ్యక్షులు : అలవాల వెంకటేశ్వర్లు
కార్యదర్శి : చిలకల కోటేశ్వర రావు

ది పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం
నరసరావుపేట
అధ్యక్షులు : K.V. సుబ్బారావు
కార్యదర్శి : చీతిరాల గురుపెద్దన్న

వాసవి ఫిలిం కల్చరల్ అసోసియేషన్
నరసరావుపేట
అధ్యక్షులు : కొలిశెట్టి బాబు రావు
కార్యదర్శి : K.V.R. సుబ్రహ్మణ్యం

మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ కమిటి, నరసరావుపేట
అధ్యక్షులు : శ్రీ వనమా సుబ్బారావు కార్యదర్శి : శ్రీ అత్తులూరి వెంకటేశ్వర్లు M.Sc.,
కోశాధికారి : గుంటూరు రామబ్రహ్మం